





ధర్మము

విచారణ

నీతి ప్రభోధిక







సదాశివ సమారంభాం


గురు దక్షిణామూర్తి


గురు వేదవ్యాస మహర్షి


గురు శుక మహర్షి



గురు నారద మహర్షి


గురు వాల్మీకి మహర్షి


గురు శ్రీకృష్ణ


శంకరాచార్య మధ్యమాం


గురు దత్తాత్రేయ


గురు బాబాజీ


గురు గౌతమ బుద్ధ


గురు ఆదిశంకరాచార్య



గురు రామానుజాచార్యులు


గురు జ్ఞానేశ్వర్


గురు రవిదాస్


గురు కబీర్ దాస్


గురు చైతన్య మహా ప్రభువు



గురు నానక్


గురు రాఘవేంద్ర స్వామి


గురు వీరబ్రహ్మేంద్ర స్వామి


యోగి వేమన

అస్మదాచార్య పర్యంతాం


గురు త్రైలింగ స్వామి


గురు లాహిరి మహాశయ



గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి


గురు వివేకానంద


గురు సాయి బాబా


గురు అరబిందో


గురు రమణ మహర్షి


గురు యోగానంద


గురు భక్తివేదాంత ప్రభుపాద


గురు మళయాళస్వామి


గురు విద్యాప్రకాశానందగిరి


గురు చంద్రశేఖర పరమాచార్య

వందే గురుపరంపరాం..




నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com

సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement

సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంద వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020120001033

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాథ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in

Digital Library of India: Inc

www.new.dli.ernet.in

Digital Library of India

Hosted by: Indian Institute of Science, Bangalore in co-operation with
CMU, IIIT-H, NSF, ERNET and MCIT for the Govt. of India and 21 major participating centres.

Home | Vision | Mission | Goals | Benefits | Content Selection | Current Status | People | Funding | Copyright Policy | FAQ | RFP

Books Journals Newspapers
Palm-Leaves (Manuscripts)

Title: Ramayanam
Author:
Year: to
Subject: Any Subject
Language: Telugu
Scanning Centre: Any Centre
Clear | Search

Presentations and Report
Statistics Report
Status Report
Feedback | Suggestions | Problems | Missing links or Books

Click here for PDF collection
DLI MIRROR at IUCAA Data Center PUNE

DLI

For the first time in history, the Digital Library of India is digitizing all the significant works of Mankind.

Click Here to know More about DLI New!

Books	Journals	Newspapers	Manuscripts
Rashtrapati Bhavan CMU-Books Sanskrit TTD,Tirupathi Kerala Sahitya Akademi	INSA	Times of India Indian Express The Hindu Deccan Herald Eenadu Vaartha	Tamil Heritage Foundation AnnaUniversity NEW!

Title Beginning with.

A B C D E F G H I J K L M N O P Q R S T U V W X Y Z

Author's Last Name

A B C D E F G H I J K L M N O P Q R S T U V W X Y Z

Year

1850-1900 | 1901-1910 | 1911-1920 | 1921-1930 | 1931-1940 | 1941-1950 | 1951-

Subject

Astrophysics | Biology | Chemistry | Education | Law | Mathematics | Mythology | Religion | For more subjects...

Language

Sanskrit | English | Bengali | Hindi | Kannada | Marathi | Tamil | Telugu | Urdu

అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!


ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

నీతిప్రబోధిక

గ్రంథకర్త:

పగడాల కృష్ణమూర్తినాయఁడు



సరస్వతీగ్రంథమండలి
రాజమహేంద్రవరము

విషయసూచిక

శ్రీరామచంద్రాయనమః

పండితాభిప్రాయములు.



శ్రీమదాంధ్ర విద్యావాచస్పతి, సాహిత్యసరస్వతి విద్యావినోద, కవిభూషణ, శతావధాని శ్రీదోమా వేంకటస్వామిగుప్తగారు.

క్రిష్టియన్ కాలేజీ,
జి. టి. మద్రాసు
24—1—32

మ, రా. రా. శ్రీ పగడాల కృష్ణమూర్తినాయఁడుగారికి—

మిత్రము దోమా వెంకటస్వామి గుప్తవ్రాయులేఖ.

మీరు పరిశీలనాభిప్రాయార్థము పంపియుండిన "నీతిప్రబోధకం" గాంచితిని. దానిని వ్రాసిన మీ నైపుణిని గూర్చి యెప్పుడు మ. రా. రా. శ్రీ పూ. శ్రీరాములు రెడ్డిగారివంటి నిష్పక్షపాతహృదయుఁడు మెచ్చెనో యితరులయొక్క యభిప్రాయంబు లనేకంబులు తాము సంపాదించినట్లే. మిత్రరత్నమా! మీ పొత్తమును మొదటఁ దెఱచినప్పటిలో నా కడకు నప్పుడప్పు డభిప్రాయార్థము వచ్చువానివంటిదే యిదియునని నాల్గుపుటలు తిరుగవైచి యాచారప్రకారముగా నేనో యొక యభిప్రాయము వ్రాయవలసి యుండునని తలంచితిని. కాని కొంతచదివిన తరువాత—ఆకతలు నేనొకఁడనే చదువుటగాక పాఠశాలలో నొక క్లాసులోఁ జదివి బాలసులను సంతోషపెట్టఁగలిగితిని. ఇంటిలో బాలసులనును ఆఁడువారికిని సంతోషకరముగాఁ జదివితిని. ఈపుస్తకము జగముపయోగకరం బనుట కెట్టి సందేహంబు నుండదు. త్వరలో ముద్రితంబై యిలలో వ్యాపింపనోందును గాక—

శా. ఆమూలాగ్రము గాంచుదాఁక మదికన్యాక్రాంతి రానీక యుం
తే మోదంబును గల్గజేయుఁ గరమున్నీతి ప్రబోధాభిధం

బామీపాత్రము పెద్దవారలకే; యిట్లైయొప్పు. బాలాళికిన్
సామంజస్యముగాదె యిద్దెసలయున్ సంసాధ్యమై యంచునన్.

ఉ. పేరులఁజాలఁ దాల్చియును, బెద్దలమంచును నిక్కువారలన్
వారకతప్పులెన్నుచును. బాలకపాళికి నింబురోమణి
శ్రీరుచిగొల్పుచుం గరముఁజెన్నలరారెడి నీదుపాత్రమెం
తేరహిఁ గృష్ణమూర్తి! యిటులే రచియింపుమిఁకం గృతుల్ తగన్

మిత్రము

(Sd) దోమా వెంకటస్వామిగుప్త

ఒక్కపరి మహోన్నతదశ ననుభవించి రాజాధిరాజమకుటాంగద రత్నరాజి నీరాజనంబుఁ గొని భాషాతత్త్వవేత్తలగు విద్వత్కవుల నిరంతర సేవాంజలుల సంతోషస్వాంతయై వివిధవర్ణ సుమసందోహ హారాలంకృతయై యాశ్రితజనచింతామణియై వెలుఁగొందు భాషామతల్లి కాలగతిఁ గొంతభిన్నత వహించి యిప్పుడిప్పుడే హాసోదంచిత ముఖారవిందయై భాసిల్లెడిని.

పూర్వకవి చంద్రము లనేకులు గీర్వాణగ్రంథము లనేకముల నాంధ్రభాషలోని కనువదించియు స్వకపోలకల్పిత గ్రంథములఁ గొన్నిటిని రచించియు, భాషాసతి యనుగ్రహమునకుఁ బాత్రులైరి. అందు, నయశాస్త్రపారగులగు భర్తృహరియు, విష్ణుశర్మయు, నాదిగాఁగల మహామహులట్టి యనువాదమునకుఁ గడంగక సమగ్రంబగు శబ్దశాస్త్రమును సాంఖ్య, తర్క, వేదాంతశాస్త్రములఁ జక్కని పరిజ్ఞానముగల్గి మన్వాదిస్మృతుల నవలోకించి బాలుర సన్మార్గప్రవర్తనమునకే గాక పండితుల హృదయాహ్లాదనమునకును స్థానములగు నట్లింపగు శైలిఁ బంచతంత్రసుభాషితములను నీతిదాయక గ్రంథముల రచించిరి. ఇంకను నట్టిగ్రంథములు వెలువడుట బాలురపురోభివృద్ధికిఁ గారణములై యుండు.

ఇటీవల మత్స్నేహ్యులును నాంధ్రభాషాభిలాషులును నీతివర్తనులును నగు శ్రీయుతులు, స. కృష్ణమూర్తినాయఁడుగారిచే రచింపఁబడిన నీతిప్రబోధిక అను, పాఠములఁ జూడఁగల్గితిని. ఇది బాలుర సత్ప్రవర్తనమునకును ప్రపంచ జ్ఞానమునకును నాలవాలములగు విషయవిశేషములఁగల్గి తత్తద్విషయ నిరూపణకై పరిమితములును, సందర్భోచితములును నగు వాక్యజాలములకనువగు సొంపులుగుల్కు కథలంగల్గి మధురశైలి నొప్పారెడి యొక గ్రంథము. గద్య పద్యములగు సామెత లలంకారములుఁ బొందుపఱుపఁబడి యున్నవి. వీరింగ్లీషభ్యసించినవారయ్యు నింతటి యాంధ్రభాషాభిమానము గల్గి సులభశైలిగ నిట్టి నూతనవిధానమున బాలురజ్ఞానాభివృద్ధికై నీతిప్రబోధమగు నీ గ్రంథమును మధురశైలిని రచించి, సేతుబంధన క్రియానిర్వాహకులైన సీతాపతికిఁ దోడ్పడిన యుడుతవలె సారస్వతభాండారమునకుఁ దమవంతు కానుకఁగాఁ బ్రయత్నించు నుత్సాహమెంతయు శ్లాఘాపాత్రము.

సదసద్వివేకమునకు శైశవము చాలముఖ్యమైనది. బాలురు ప్రథమమున నిట్టి పాఠములఁ జదివిన పరోపకారాది గుణసంపన్నులును నీతివర్తనులును నగుటయే గాక భాషయందభిరుచిగల్గి యింకను నుత్తమ గ్రంథములఁ జదువ నపేక్షగలవారగుదురు.

ఆ. వె. చిన్ననాటివిద్య చిరకాలముండును
రమ్యముగను శిలాక్షరక్రమము నగ
పెద్దపెరిగి నమరఁబెంచారి నంటను
నీటిలోనవ్రాఁత నిలుచునెట్లు.

జగత్కల్యాణసంధాయకుఁడగు చంద్రశేఖరుఁడు గ్రంథకర్తకు కీర్తి యుత్సాహమును నాయురారోగ్యైశ్వర్యములఁ బ్రసాదించుగాక.

ఇట్లు విధేయుఁడు

(Sd) టి. నాగేశ్వరయ్య
తెలుగు పండితులు
బోర్డు హైస్కూలు

చిత్తూరు
7—1—32

భాష బహుముఖముల వికసిల్లుచున్నది. దినాయుష్కములు వారవయస్కములు, పక్షప్రాణపరిమితములు, మాసజీవితనియతములు, వత్సరవయోవృద్ధములు నగు పద్యగద్యములు లెక్కకుమిక్కిలి సృష్టియగుచున్నవి. తత్సృష్టికర్తలను ప్రాంతికంబై నామకరణమునఁ గడుంగడుఁ గష్టము గలుగుచున్నది. వార్తాపత్రికల యందచ్చుపడి వెలువడిన పద్యగద్యముల కాదినముతో నాయువంతరించుచున్నది. ఒకపరి చదివినవారలమఱొకసారి చదువువారు లేరు. అవికూడ నిప్పుడు విశేషించి భాషాభివృద్ధికై వ్రాయఁబడుచుండుటలేదు.

వాచకములు నుపవాచకములు నసంఖ్యాకములైనవి. వానివృద్ధి వ్యాపారవృద్ధికిఁ దోడుపడినది. అభిమానములవలన, సిఫారసులవలన, పత్రికతెరువులవలనఁ, గుండెమార్పులవలన నవి కర్చగుచున్నవి. వీనివలన నెంత మాత్రము భాషాభివృద్ధి యగుచున్నదో విజ్ఞుల కెఱుకయగుచునే యున్నది.

వాచకములలోఁ బెక్కులొకయచ్చునఁ దీసిన మచ్చులే. ముత్తము మీఁద విషయమొక్కటియే యగుచుఁ బదభేదములుఁ బొరటముల ముందు వెనుకల మార్పులచే నేర్పడుచున్నవి. నాలుగువాచకపుస్తకముల దగ్గఱ నుంచుకొన్నచో నాలుగుదినములలో నొక క్రొత్తపేరుగల వాచకసంపుటములు వెలువరింపవచ్చును.

ఉపవాచకముల (Non-details) సంగతి యింకఁ జెప్పనక్కఱయే యుండదు. భారతకథలు, భాగవతకథలు, రామాయణకథలు, పంచతంత్రహితోపదేశకథలు తక్కఁ బ్రపంచకమున నింకఁ గథలే లేవేమో యను సంశయమీ యుపవాచక సమితింగాంచిన వారికిఁ దోఁపక మానదు. వీనిలోఁ దొంబది తొమ్మిదిపాళ్లు వత్సరవయోవృద్ధములే. అయినను ఈ తాలూకాలో నొకయేఁడా తాలూకాలో నొకయేడు, ఒక జిల్లాలో నొకవత్సరము మఱియొక మండలమున నొక హాయనముగాఁ దద్రచయితలా గ్రంథపుత్రికల కాయుర్దాయము నొసఁగుచున్నారు. వెలతక్కువ ఓలి యెక్కువ యగునవి యొకవిధమున గ్రహదోషములనుండి గట్టెక్కి కొంతయాయువుఁ బడయుచున్నవి. భాషామతల్లికీ పులిపిరి గోఁత యెప్పు డంతరించునో తెలియనైతి.

పాడినదే పాడరా పాచిపండ్ల దాసరీయను రీతిని గాక గ్రంథము భావకావ్యాలంకారముగ నుండవలయు. సత్యము పలుకుము అను శీర్షికను జూచిన మాత్రముననే హరిశ్చంద్రుని కథయో బలిచక్రవర్తిచరిత్రమో యని బాలకులూహించి మొదటివాక్యము మాత్రము చదివి పుస్తకము మడిచి బల్లపై నుంచ దగినట్టుండరాదు. పాండిత్యప్రకటనకై తాము చదివిన సంస్కృతనాటకములలోని శ్లోకములను బైబిలు తెనుగుచేసి బాలురను నుపాధ్యాయులకు గూడ "నిదియేమి భాష! ఇదియేమి వాక్యపద్ధతి! ఇట్టి డొంక టెక్కునసండితుం" యను భావము పొడమనీయరాదు. సందర్భశుద్ధియు దరగతికి దగిన శైలియు నుండవలయు. నేనొకపరి యాఱవతరగతి బాలురకు బాలికలకు - కామోద్రేకము - అనుపదమునకు నర్థమును చెప్పజాలక మిడుకరించితిని. విద్యార్థుల శక్తిని యోగ్యతను గమనింపనిచో నిట్టి చిక్కులు కలుగును. భాషయు బాలుర కోమలహృదయముల నంటి వీడకుండునట్టి మార్దవములగు పదజాలముల గలిగి కఠినసమాసముల దూరమై యుండవలయు. "తల్లి హింసించుటకు శిక్షించెను అక్క సరోజ యేడ్చుచుండెను. ఆతడు శాపగ్రస్తుడైనను నలుగడయ్యెను" అని యొక కావ్యకర్తలు వ్రాసిరి. దీనిం జదువగా "ఖాదరుసాహేబు పొగబాటున ముక్కలలో గలిసిపోయెను" యను సాక్షివాక్యము జ్ఞప్తికి వచ్చినది. గ్రంథలక్షణములను గూర్చి చెప్పదగినవన్ని నా గ్రంథమే కాగలదు. కాన విస్తృతాంశము నింతటితో విరమించుచున్నాను. ఈ విషయమును గూర్చి "విద్యామానవిద్యావిధాన" మను శీర్షికతో భారతీయను మాసపత్రికయందు విస్తరించిన నా వ్యాసమును జూడదగును.

నా మిత్రులగు స. కృష్ణమూర్తినాయుడుగారు నీతిప్రబోధకయను పదికతల సంపుటమును వ్రాసిరి. వారికి నా యుద్దేశములన్నియు విదితములే కావున గొంతవఱకు వానిని మనసున నుంచుకొని వ్రాయగలిగిరి.

ఒక్కొక్క కథకు మొదట సూక్ష్మముగా గుణవిమర్శనము చేసియున్నాను. ఆ భాగములు సాక్షివ్యాసముల శైలిని బోలుచున్నవి; కాని యంత ప్రౌఢభావసంయుక్తములు కావు. ఒకవిషయమును బాలురకు బోధం

పదలకొన్న దానిని నాలుగువిధముల వాక్యములతో వ్యాసయుక్తేత్రమున నాటింపసమర్థములై యున్నవి. అంత్యానియమములకై యొండు రెండు చోట్ల మాఱుమాఱుపదములు వాడఁబడినను శైలి బాలకుల కొల్లాసకర మైనది. ఎల్లప్పుడుగలడే యెల్లప్పుజాతర యనునట్లు కథలు క్రొత్తక్రొత్తవి. కథ సంపూర్తి యగుటయెప్ప దానిపోకడ కొంత మిగిలియున్నటనని కాని యెఱుంగరాదు. ప్రతికథయు మొదలుగాని నొక నీతిపద్యము సంఘటింపబడినది. కథలు కొన్ని యద్భుతములు. ఒండు రెండుమాత్రము పశులను సంబంధించినవి. ఇట్టి యుభయభావములు మనుజస్వభావము ననుసరించి బాలకుల మనస్సుల కాకర్షకముగ, మనోజ్ఞకసంకలనము గలిగించి సన్మార్గమునకుఁ బ్రేరేపింపజాలి యున్నవి. మొదటికథలో శుక్లాంబరధరం విష్ణుం. టెంకాయ తీసికొనిరా. శశివర్ణం చతుర్భుజం. తాంబూలము దక్షిణపెట్టు ప్రసన్నవదనం ధ్యాయేత్. సడిబియ్యము తీసికొనిరా సర్వవిఘ్నోపశాంతయే. చెంబుతో నీళ్ళుంకను తేతేసేమి! యను పౌరోహిత్యుని ధోరణిని మనవారిదైవారాధనను చేయుటను చక్కఁగా ఖండింపబడినది. నీ కితేవిన్నూల సత్రచేటుకబా! సుమతీ సుగోత్రులయంత్రా పూజ యింటఁ బవిత్రతరమైనది. ఏనయితె యింమమహర్షులనఁ జగువుబిండిత విధవపలయునని మాత్రమే తెలఁదెగాశలము. అంతకంటె ముఖ్యలగు మాతృపురాణముల వ్యావయములు సుదతీసుశ్యలవలన మాఱ్పు నొందించి యుండిన వెలయిము సమంజసమై యుండెడిది. రంగనకథ యందనంతమ్ము యుగాంతుస్వాభావికోక్తులతో విశదంపబడినది. శాంతయ్య శాంతిస్వభావము త్రమొత్తము మైనది. దురాశాఫలమిట్టిదని కథ తుదిని హాస్యరీతిని వక్కాణించుచున్నది.

మూడవకథలో బాలునియొక్కయు పితరులయొక్కయుఁ జేడుగుణ గుణములు స్వాభావికోక్తులఁ బరిష్కరింపఁబడి యుండుటను జగిరియే యానందింపదగు. ఒక యైంద్రజాలికుఁడు చేసినగి పంస్తుత్తునిన కొత్త యుంగరమిచ్చి దానిచే నలిని మధుగణముల వాక్ప్రయోగించుట రమణీయకవరముగ నున్నది. కాకుమారుడు పొందినయూపములు సత్యబోధనాసమర్థములై యొప్పుచున్నవి. నాలవకథయందు దైవమాయయను శీర్షికతోఁ

ప్రాపంచికసౌఖ్యములు చిత్రముగ వర్ణింపబడినవి.

ఐదవకథలో స్త్రీ లెంతటి స్నేహము గలవారైనను చిత్రవిచిత్ర నవలాగుగ కతా స్నేహముల నైపుణ్యని తెలుపుచున్నది. ఇందలి విశ్వాసమును కనుక్కో కథ జాలిని ప్రకటించును.

ఆఱవకథలో సర్వసాధారణము లైన యసత్యములు నిరసింపబడి ఖండింపబడినవి. అసత్యదోషమున సర్వనాశనుడైన రాసుమారుడు సత్యవతి యను కన్యచే నుద్ధరింపబడుట యిందలికథ. ఏడవకథ యందు జూదా యనగా మనుటకనేకోదాహరణములచే నిరూపింపబడి "నిరాశాపరుడు సుఖముండ్రను" తీరుమానము చేయబడినది. బాహుసుబాహు దీర్ఘబాహుల భావపరిణామములచే నిర్దిష్టమైనది.

ఎనిమిదవకథ పరోపకారపద్ధతిని తెలుపుచు లోభులపద్ధతి విమర్శింపబడినది. సుశర్మ యేను జింకలరాజు నుపకారబుద్ధి ప్రశంసాపాత్రము. ఈ కథకుఁ బరోపకారమను శీర్షికకంటె రాజధర్మమను శీర్షిక తగియున్నది: (కొన్ని కారణములచే మార్చబడలేదు. గ్రంథకర్త)

ఆత్మస్తుతి వలన తబ్బిబ్బగువారి రీతులు తొమ్మిదవకథలో విశదముగాఁ దెలియనగు. ఇందలి పరాంకుశుని కథనుబట్టి యోచింపగా దీనికాత్మస్తుతి కూడదనుటకంటె ముఖస్తుతికూడదను శీర్షిక యొప్పువనగు. (మార్పబడినది. గ్రంథకర్త)

పదవకథయందు తనకుఁ దెలియదు. ఒకరుచెప్పిన వినఁడు—అనువాని మూర్ఖుని దురవస్థయు, ఓపిక పోయి విమర్శించి చేయువాని ప్రయోజకత్వమును జయపాలవిజయపాలుర కథలవలన స్పష్టముగు చున్నది.

ఈ పదికథలును బదివిధములగు శీర్షికలతోఁ బలువిషయములఁ జర్చించుటయే గాక పదిపట్టణములఁ బదిపర్వతములఁ బదినదుల వివరించి బాలకులకు భూగోళశాస్త్రమందును దేశచరిత్రమందును గొంత పరిచయము గలిగించుచున్నది. భాష యన్నివిధముల నిర్దుష్టమని నేఁజెప్ప సాహసింపను:

కాని, భావములు, నీతులు, కథలు వ్రాయుటకొక నూతనప్రబోధ మొనరించు చున్నవని నొక్కి చెప్పవచ్చును. బాలసాహిత్యాభివృద్ధికై దీనివలన నుపయోగము గలదని నా నమ్మిక. ఈ దినపత్రికాధిపతులొకింతకైన సహాయసహకారసంపన్నులైరేని గ్రంథకర్త పడినపాటు సఫలంబు కాగలదు.

చిత్తూరు
ప్రజోత్పత్తి పుష్యశుద్ధ
సప్తమి
1[illegible]—1—1932

ఇట్లు
విద్వద్విధేయుడు
పూతలపట్టు శ్రీరాములురెడ్డి.

మూడు మాటలు



గ్రంథరచనయందు నా కిది ప్రథమప్రయత్నము గుట నిందు దోషము లుండక పోవని నా మనస్సునకుఁ దట్టినను, నేను ద్రొక్కియుండు నూతన మార్గమున కైనను సన్మాన్యాంధ్రలోకము ప్రోత్సహింపక పోదని నమ్ముచున్నాఁడను.

ఈ చిన్నిపొత్తమును వ్రాయుటయందు నా యుద్దేశ మొకటే. బాలు రుపతరించుట కుత్సాహకరమగు మాటలుండవేని వారికిఁ జదువు మిగులఁ గుతూహలముగ నుండదు గావున ప్రతికథను ముందుగను నా కథయందలి నీతిని జదువ వినసోత్సాహపూరితముగ నుండులాగున రచించితిని. ప్రతికథయందును మనదేశపు భూగోళవిషయములను, చరిత్రాత్మకమగు విషయముల సంగ్రహముఁ జొప్పించితిని. ఇందువలన బాలురకు నీతియు, కథయు గాక దేశవిషయము గుఱించి కూడఁ దెలిసికొనుటకు వీలయ్యెడి. ఒక్కొక్క కథయు వ్రాసిన తర్వాత నిటువంటి విధానము బాలుర కెంతవఱకనుకూలమో తెలిసికొనుటకై మా హైస్కూలులోని బాలురకు బోధించితి. వారు వినుటయందును మరలఁ జదువుటయందును గనఁబఱచిన యుబలాటమే నన్ను కథల బయలుపఱచుటకుఁ బ్రోత్సహించినది.

ఈ పుస్తకమును వ్రాయుటయందు నాకుఁ దోడ్పడిన బహుగ్రంథకర్తలును పండితులును నగు మ. రా. రా. శ్రీ పూతలపట్టు శ్రీరాములురెడ్డి గారికిని మ. రా. రా. శ్రీ తూళ్ళ నాగేశ్వరయ్యపండితులు గారికిని వందనము లర్పించుటకు మఱచిన నా విజ్ఞప్తి సంపూర్ణము కాఁజాలదు.

మఱియొకమాట ఈ గ్రంథముద్రణ విషయమున నాకు సాయ మొనర్పఁబూని నన్నెంతేనిఁ బ్రోత్సహించి కార్యనిర్వాహణమునకు గడంగిన శ్రీ శ్రీ శ్రీ అద్దేపల్లి లక్ష్మణస్వామినాయఁడుగారికి హృదయపూర్వకవందన సహస్రములఁ జేయుచు నట్టి యాగర్భ శ్రీమంతు లస్మదాదుల ప్రార్థనల నాకర్ణించి వలసిన సాహాయ్య మొనర్చు నందులకుఁ గుణానిధియుఁ గౌసల్యాగర్భ శుక్తిముక్తామణియునగు రఘురాముఁడు వారికిని వారికుటుంబమునకును నష్టైశ్వర్యసంపదల నిచ్చి రక్షించుగాక.

చిత్తూరు
బోర్డుహైస్కూలు



ఇట్లు
పగడాల కృష్ణమూర్తినాయఁడు
రచయిత



ఈ చిన్నిపుస్తకమును బీదలకష్టనష్టములఁ దనవిగ భావించి వారికిఁ

దోడ్పడుటకై రేయియనక పగలనక కష్టపడి సాహాయ్యము

చేయుచు, శ్రీమంతులయ్యుఁ బేదలలో నొకఁడుగఁ

గలసిమెలసి తిరుగునట్టి సహజసౌజన్య హృద

యులును ఉదారగుణులునునగు మ. రా.

రా. శ్రీ పాలకల రామచంద్రా

రెడ్డిగారి యాదరణ

పాత్రము

గావించి

తిని.



నీతిప్రబోధిక

భక్తి

క. కందుకముపోలె సుజనుఁడు
  గ్రిందంబడి మగుడ మీఁది కెగ్గయు సుమీ
  మందుఁడు మృత్పిండముగతిఁ
  గ్రిందంబడి యడఁగియుండుఁ గృపణత్వమునన్.

శ్రీయుతులకు ధనమెట్లు మెఱుగు దెచ్చుచున్నదో అట్లే భక్తి భక్తులకు శుభము చేకూర్చుచున్నది కాని జనులందరు నీ భక్తిమహాత్మ్యము దెలిసికొనుటలేదు. ముఱికికుంటలోని మండూకమునకు నదియే ముల్లోకమన్నట్లు మూఢమనుజునకుఁ బ్రపంచమనియు, దైవమున్నాఁడనియుఁ, దెలియుట సున్న. భక్తి లేకున్న ముక్తి రానేరదని ప్రాజ్ఞులనుచుండ, భక్తిబువ్వలకు లోపమని యజ్ఞులందురు. ఇందేది నిక్కవమో గ్రహింపవలయును. భక్తి లేకున్న మానవుఁడు కడతేఱ నేరఁడు. ఆవగింజంత ప్రీతి దైవమందు, తన్ను సృష్టించి సౌఖ్యము లొసగుచుండెడి యా సర్వేశ్వరుని యందు, లేకుండెడి హృదయము నీచగుణములకు పుట్టినిల్లని యెఱుఁగవలయు. రాజులు తా మనుభవించుటకు రాజ్యమెట్లు స్థాపించిరో అట్లే మహాత్ములు కొందఱు సర్వజన మంగళము కొఱకు భక్తిసామ్రాజ్యము నెలకొలిపిరి. రాజ్య

ములు సంపాదించుట యెంత కష్టముగ నగపడునో భక్తి సామ్రాజ్యము స్థాపించుట యంతసులభముగ నున్నట్లగపడును.

భక్తియన తన హృదయమున భగవంతు నారాధించుచు నా జగజ్జనకునికి మంచి బిడ్డఁడని యనిపించుకొనుటకు ప్రయత్నించుటయే! అట్లు హృదయమును భగవదర్పితము గావించిన వారిసంఖ్య మిగులఁ గొలఁది. ప్రాణములు సహితము గోలుపోవుటకు వెనుదీయక ఆడంబర జీవితమున కాసించు వారు పెక్కండ్రు కాని సులభసాధ్యమగు నహింసాజీవితమును గోరువా రరుదు.

పూర్వము నుండియు మన దేశము భక్తి భిక్ష మితర దేశముల కిచ్చుచుండినది. భక్తికొఱకు బిడ్డలను సమర్పించిన వారు, శేషశాయి సేవకొఱకై శరీరమును లెక్కపెట్టక కష్టములు పడిన వారు, తనువు లశాశ్వతములని తమ సర్వస్వము బీదసాదుల కర్పించినవారు, ప్రాణముల నొకరి పాపముల క్షమించుటకొఱ కిడినవారు పుట్టిన యీ దేశమున దైవభక్తి, క్రమముగా సన్నగిల్లుచున్నది. బూడిద బూసికొనినవాఁడు భాగవతోత్తముఁడు. పంగనామముల వెంగళప్ప పరమపావనమూర్తి. రుద్రాక్షల భద్రయ్య ముక్కంటికి మొదటిశిష్యుఁడు. జడలు పెంచినవాఁడు జహ్నుమహామహుఁడు. బకధ్యాన మొనరించినవాఁడు బ్రహ్మయ్యగారు—అయిపోయినది—భక్తి ప్రాముఖ్యము తప్పిపోయినది. భక్తివేషము లోనికి నాటకము లోని బూటకపునటన లోనికి దిగిపోయినది.

ఉదయ మాఱుగంటలు మొదలు రాత్రి నిదురపోవువఱకు సంసార వ్యవహారమే గాని దేవదేవుని చింతించుట లేకపోయె. తన్నుఁ బుట్టించి పెంచి, సర్వసుఖముల నిచ్చి కాపాడుచున్న యా కృపాళు, నా లోకైకనాథు నొక్కనిముసమైన స్మరింపఁ బనిలేదా? నారాయణుని విగ్రహముముందుఁ గూర్చుండి కర్పూరహారతు లిచ్చునప్పుడు గంట గణగణ వాయించుచు, ఓం, కృష్ణాయనమః, ఏమే, బిడ్డ యేడ్చుచున్నాఁడు కాసంత పాలీయరాదా? ఓం, మాధవాయనమః, ఏమే! నీబుద్ధి బుగ్గి గాను. వీథిలో నరచు భిక్షుకుని పొమ్మని చెప్పలేవా? ఓం, కేశవాయనమః, తిరుగబోయి మాడిపోవును సుమా కొంచె మెక్కువ యుల్లిగడ్డలు పడనిమ్ము. అను నిత్యాది సంసార జపమంత్రములు బఠింపఁగలరు కాని నిశ్చలభక్తితో నొక్క నిమిషమైన దైవమును తలఁపఁజాలకున్నారు.

ఇటులే కొందఱు భక్తి లబ్ధముగాని వాక్యములఁ బలుకల వలె తమకు వచ్చిన మాటలనెల్ల నుడుగుదురు. ఆమాటల సారాంశము నెంత తర్కించినను నునకు దొరకునది యుల్లి పొట్టంతయైన నుండదు. తుదకు వారికి కాదు వారిని బుట్టించిన వారికిఁ గూడ, తెలియదు. అట్టివారు కూడ పరమ భాగవతులనియే చెప్పఁబడుచున్నారు.

రాజ్యములు నశింపవచ్చు, కలిమి లోపింపవచ్చు, సౌందర్య ము చెడవచ్చుఁ గాని భక్తి మాత్రము నశించునది గాదు. ఇందుల కొక నిదర్శనము గలదు.

ఇప్పుడు పంజా బనబడు దేశము పూర్వము పాంచాలమని పిలువఁబడుచుండెడిది. అచ్చట జీలము, చీనాబు, రావి, బియస్, సట్లెజ్ అను నయిదు నదులు ప్రవహించుటచే పాంచి ఆబ్ అని పేర రాను రాను పంజాబు అని మాఱినది. ఈ దేశమున, గురునానకు ననంతరము సిక్కులని యొక తెగవా రేర్పడిరి. వారందఱు నా గురునానకు మతావలంబులు. సిక్కులు మునుముందు దైవభక్తి యుతులుగను, సాధుస్వభావము గలిగినవారుగను నుండిరి కాని మహమ్మదీయులు తమ మతము వ్యాపింపఁజేయుటకు వారిని బంధించుటకు ప్రయత్నించినపుడు వారు తమ సాధుస్వభావమును విడిచి స్వసంరక్షణార్థమై యుద్ధవీరులు గావలసివచ్చెను. పాపము వారప్పుడప్పుడు హిందూదేశముపై దండెత్తి వచ్చు నితరదేశస్థులవలన నెక్కువబాధ పడవలసి వచ్చుచుండెను. ఆపదలనిప వారనుదిన జీవిత కార్యక్రమములలో నొక్కటిగ భావించు చుండిరి. అందువలన నా దేశస్థులకు గష్టములనిన నొక లెక్కలోనిది కాదు. వారికిఁ గష్టములు రానురాను, వారి మనస్సు దృఢమగు చుండెడిది.

పంజాబు దేశమున మారీభవనము నొక్క పల్లెటూరు గలదు. ఆ గ్రామములోని వృద్ధులు, లోభులు, యౌవనులు, క్రూరులు. స్త్రీలన్ననో కాకికి మెతుకు విదల్చువారు కారు. ఇఁక బాలురమాట చెప్పవలయునా! వారిని సంరక్షించు పెద్దలే యట్లున్నప్పుడు వారెట్లుండిరో మీరే యోచింపుఁడు.

దయ యనున దెట్టిదో వారి హృదయమున నెంత వెదకినను గనుపట్టదు. విభూతి పూయని వృద్ధులు పంగనామములు పెట్టని పురుషులు, రుద్రాక్షలు ధరింపని పెద్దలు కపటనటనలు చూపని కన్నియలు, ఉశిక్కిమాటలు పల్కని యువతులు, బూతులఁదిట్టని బాలురు, ఆ పురమున గానరారు. ఎవరేనొక భాగ్యవంతుడా పల్లియఁ జొచ్చిన, వానిని గీర్తించి, తాము భక్తులుగ నటించి, ఔరా! యింతటి సన్మార్గు లున్నారా యనిపించి వానిధనమెల్ల లాగి వాఁడు బికారియైనంతనే వానికి నొక్క పూటయిన గుక్కెడు గంజి బోయక తఱిమివేయుటే వారిపని. భిక్షుకుల కాయూరన్ననో మిక్కిలి భయము. త్రోవ తప్పి యెవ్వఁడేనొక యోగి యా యూరఁ జేరునా! యంతటితో వానిపని సరి. బాలురు నవ్వుటలో, బూతులు దిట్టుటలో, పోపొమ్మని [illegible] వెక్కిరించుటలో, వారిపని. నిర్దయతోని యా పుర వాసులెల్లరు తమ జీవితములు గడుపుచుండిరి. అన్నియు పై వేషములు, పై మాటలు, పై నటనలు గాని నిశ్చయముగ దైవ మన్న నేమి, అతని నెట్లు భజించవలయును? భగవాదుల నెట్లు [illegible] వలయును అనుటయే లేదు. హరి, యను మాటయే గాని నమః యను మాట వినరాదు.

ఆ పురమున కొక క్రోసు దూరమున నొక గృహము గలదు. అందు సాధుశ్రేష్ఠుడను నొక సాధుపుంగవుఁడు వసించుచుండెను. అతనికి సుశీల యను భార్య గలదు. ఆమెయు భర్త కను సన్నల మెలఁగి యాతనికి సంతోస మొడఁగూర్చుచుండెను.

భిక్షుకులపాలిటికి మారీపురమను మారీభవన గ్రామము నుండి తెలుపఁబడిన ప్రతిభిక్షుకుఁడును వారింటికివచ్చి యాతిథ్యము బొందుచుండిరి. సుధర్ముఁడు సర్వేశ్వరునియందు భక్తి, పాపభీతిగలవాఁడు. తనకున్న దానితో సంతృప్తిఁజెంది జీవయాత్ర నొకవిధముగఁ గడపుచుండెను. ఒక యావు, ఒక చిన్న అరఁటితోఁటవానికిఁ గలయాస్తి. తోఁటలోని కాయలు నాకులనమ్మి యతఁడు జీవించుచుండె. కట్టుకొనుటకుఁ గూడ వస్త్రములు కఱవుగ నుండెను. ఎన్నికష్టములు పడుచుండినను భగవంతునియెడ భక్తి, బీదలయెడ దయమాత్రము విడిచినవాఁడుకాఁడు. పాపమొక్కొక్క పరి యున్న యాహారము భిక్షుకులకిడి గిన్నెఁడు నీటితో శయనించు స్థితి యాదంపతులకుఁ దప్పినదికాదు. సుమతి మిగుల దయాశీల యగుటచేఁ దానొక ప్రాణికిఁ గడుపునిండ నన్నము పెట్టలేని స్థితి గలిగినందులకు పరితపించుచుండెడిది.

ఇట్లుండ నొకనాఁడిద్దఱు తిరిపెగాండ్రు మిగుల నాయాసముతో మారీభవనమునంకఁ బోవుచుండిరి. వారిలో నొకఁడు కడువృద్ధుఁడనుటకు నాతని ముఖములోని ముడుతలే సాక్షిగనుండెను. మఱియొకఁడు ముప్పదేండ్లకుఁ దగ్గనివాఁడు. వారు ధరించిన యుడుపులన్నియు బొక్కు చీలికలై యుండెను. ముఖములెన్నియో దినములనుండి యాహారము లేక కృశించినట్లుండెను. వారిరువురా పురముఁజొచ్చి పట్టెఁడన్నము కొఱకు పల్లెయంతయుఁ దిరిగిరిగాని పిడికెఁడన్నము

గూడ దొరకలేదు. ముసలివారా బిచ్చగాండ్రపైఁ జిడిముడి పడిరి. స్త్రీలు "మీకు వండిపెట్టుట కన్న వేఱుపనిలేదా" అని సాగఁదీసి చెప్పిరి, ఈ దిమ్మరులకు నింకేమియుఁ బని లేదా యని కొందఱు కూఁతలు పెట్టిరి. బాలురు ఊలుఊవ్వ మొదలిడిరి. కుక్కలు లాళ్లు లాళ్లు మని మొఱుగఁజొచ్చెను. ఆ పురమున నుండుటకు భిక్షుకులకు దుస్సహమయ్యెను. వారా ఱాలదెబ్బలకు, కుక్కల యార్భాటములకుఁ, దప్పించుకొని యూరిబైటఁ బడుసరికి మరల మాతృగర్భమునఁ బుట్టినట్లయ్యె.

అప్పటికి సాయంకాల మాఱుగంటలగుచుఁ జలిచే వణఁకుచు దూరమున నున్న సుధర్ముని యింటికి మెల్లగాఁ బోయిరి. అప్పటి కప్పుడే సుమతియు నామె భర్తయు భోజనమునకుఁ గూర్చొనుచుండిరి. ఆ సమయమున తలుపు నెవ్వరో దట్టిన చప్పుడు వినిపించుటచే సుమతి కవాటమును దెఱచి యిరువురు క్షుధాతురులు చలికి వణఁకుచు నిలువఁబడి యుండుటఁజూచి; "అయ్యలారా! లోనికి దయచేయుఁడు. ఎందుండి దయచేసి తిరి. తాము మారీభవన గ్రామమునకుఁ బోలేదుగదా!" అనియె. అందులకా వృద్ధు, తల్లి! మే మచ్చటినుండియే వచ్చు చుంటిమి; ఆ యూ రెంత నిర్భాగ్యపుఁ గొంప! ఒక్కరైన నొక మెతుకు పెట్టలేదు. కడకొక చిప్పెఁడు గంజినైన నను బోయ వారికి చేతులాడలేదు. అబ్బా! ఎంతకఠినులు! మీ రైనను మా కేదేని తినుటకుఁ గొంచము పెట్టినసరి లేకున్న, మా ప్రాణము లాఁకలి బాధకు నిలువవని చెప్పెను. ఆమె వారిని

లోనికిఁ గొనిపోయి యా పూఁటకుఁ దాము తినుటకుఁ బెట్టు
కొని యుండుదానిలోఁ గొంచెము వారికిఁబెట్టి, యున్న పాల
లో సగమిచ్చెను.

వారా పదార్థము లన్నియు సుధర్ముఁడు పూజించు
చుండు విధానములు నడుమ నడుమ నడిగి తెలిసికొనుచుఁ
దినుచుండిరి. వారికి వడ్డించిన యాహారవస్తువులయి పోయిన
తర్వాత మరలఁ గొంతవడ్డింపు మని చెప్పిరి. సుమతియుఁ దనకు
మిగుల్చుకొనిన యాహారమునంతయుఁ బెట్టి చెంబులోనున్న
పాలనంతయు నొసఁగెను. భిక్షుకులును దానిని మెసవి యిం
కను గొంచెమాహారమును పాలను పెట్టుమని ప్రార్థించిరి. సుధ
ర్ముఁడింక నేమైన మిగిలియున్న దానితో వారి యాఁకలి దీర్చు
మను నర్థమిచ్చునటుల భార్యవంకఁ జూచెను. సుమతి,
"అయ్యలారా! మా దౌర్భాగ్యమును క్షమింపుఁడు. ఉన్నది
తమకు దాఁచక పెట్టితిమి. మీ యాఁకలినైనను పూర్తిగఁ
దీర్చలేనందులకై చింతించుచుంటిమని మిగుల దైన్యముతో
ననెను. అందులకు వారిలో నొకఁడు, "ఏమమ్మా! ఎంతసంగ
నాచివి! పెట్టుకొని లేదనుచున్నావే! అతిథులకన్న నీ కడు
పంత గొప్పదా!" అని గద్దించెను. అందులకా సాధ్వీమతల్లి!
అయ్యా! నే నిప్పుడే ఉన్నదంతయు మీకుఁబెట్టితిని. మీకు
వంచనచేయుదునా? అనుటయు నా ముదుసలి "పోయి చూడ
వమ్మా కొంచెమైన నుండకపోద"ని బదులిడెను. సుధర్మపత్ని!
ఆ వృద్ధునిఁజూచి "నే నెంత జెప్పినను తమకు విశదము కా

నయ్యె. ఇంటివాఁడు గొడ్డుగేదెయన, పైవాఁడు పాఁడిగేదె యన్నట్లు పదార్థములున్న సంగతి నాకుఁ దెలియక మీా కెట్లు దెలియును" అనుచు గృహములోనున్న పాత్రలఁజూచి మహా శ్చర్యపడి నాథా! యని కేకవై చెను. సుధర్ముఁడేమి యాపద సంభవించెనో యని భార్యనుఁజూడఁ బరుగిడెను. సుమతి భర్త కచ్చటనున్న పాత్రలన్నిటిని జూపి "వట్టిపాత్రలలో మొదల నెప్పుడుయున్న పదార్థములును, పాలునున్నవి. ఇయ్యాదికలమా! భగవన్మాయ మా! మన ఇంటికివచ్చియుండు నతిథులు నాథా రణమానవులుగారు. వారు దేవతలై యుండనోవుదు"రని మహానందముగ నా పాత్రల నెత్తుకొని వారియొద్దకుఁ జని వారి పాదములపైఁ బ్రాలి సాష్టాంగదండ ప్రణామంబు లాచరించి, తాము తెలియకచేసిన తప్పుల మన్నింపుఁడని వేఁడిరి.

ఆ భిక్షువులును మందస్మితవదనారవిందులై తము కల నిజాకృతినిఁగాంచి యిట్లనిరి. "ఓ! సాధుసంపతులారా! మీా భక్తిం బరీక్షింప నిచ్చటికి వచ్చితిమి. మేము మీా యాదా ర్యాదిగుణములకుఁ బ్రసన్నులమైతిమి. మేము వరుణవాయువు దేవులము. మీారింక నాహారమునకై కష్టపడనక్కఱలేదు. మీా ధర్మము మిమ్ము రక్షించును. ఆ పాత్రలయందు మీా కాహార మెప్పుడును తఱుగకయుండగలదు. మీారు కొంతకాల మీాలోకమున నివసించి పిదపరి దేవునిఁ జేరెదరుగాక" అని దీవించి! "మహాదీప సమము రేపు వెయమును నాలుగంటల లోపుగ బలమయమగుఁగాక! కఠినాత్ములు వారికిదగు శిక్ష

ననుభవింపవలయు" నని చెప్పి అంతర్ధానమందిరి.

వాయువరుణదేవుల యాశీర్వాదమునకు సుమతీసుధర్ములు మిక్కిలి సంతోసపడిరి, ఆరాత్రికి వారికి బోరుమను గొప్పశబ్దము వినబడెను. ఉదయ మాలుగంటలకు ఆ దంపతులు నూరీ



ఆ దంపతులు మారీక్షకనుకుంటికిఁ జూచి నప్పుడు
నొక పెద్ద తటాక మేర్పడి యుండెను.

భవనమువంకఁ జూడ నచ్చట నొక పెద్ద తటాక మేర్పడి యుండెను. గ్రామవాసుల దుర్మరణమునకు వారు మిగులఁ జింతించిరి.



అసూయ

మ॥ తమకార్యంబుఁ బరిత్యజించియు, బరా ♦ ర్థ ప్రాపకుల్ సజ్జనుల్
స్వమకార్యంబు ఘటించుచున్. బరహితా ♦ ర్థ వ్యాపృతుల్ మధ్యముల్
తమకై యన్యహితార్థఘాతుక జనుల్ ♦ దైత్యుల్ వృథాన్యార్థ భం
గముగావించెడు వారలెవ్వరో యెఱుం ♦ గన్ శక్యమే యేరికిన్॥

"గుఱ్ఱము గుగ్గిళ్ళు దినుచుండ గాడిదకుఁ గడుపుబ్బె" నన్నట్లు లోకమున నెచ్చటఁ జూచిన నోర్వలేనితనము నిండి యున్నది. నూటికిఁ గోటికొక్కఁడు దప్ప నసూయపడని వారిని మనము చూడఁజాలము. ఓర్వలేని తనమనునది ప్రతి మనుజుని బిశాచివలెఁబట్టి పీడించుచున్నది. ఈ పిశాచము మంత్ర తంత్రములచే వేప బెత్తములచే—హోం, హిప్నాటిస్మను ఘోషచేఁ బారిపోవునదిగాదు. మానవుఁడు తాను తెంపొం దుటే ప్రధానముగ నెప్పుడు తలఁచుట లేదో యప్పుడే యాతని హృదయమునుండి యీ యసూయా గ్రహము వెడలిపోవును. భగవంతుని సృష్టియందు ప్రాణులు పరస్పరము సాహాయ్య పడవలయుననుట యతని యిచ్ఛ యను రహస్యమెఱిఁగిన మనస్సు యోర్వలేని తనమునకు బ్రహ్మాస్త్ర మగుచున్నది. అసూయ పెక్కు మనుజులఁగాదు గదా యనేక కుటుంబముల, గూడ నాశనము చేసినది. అసూయ యే భర్తకు భార్యపై భార్యకు భర్తపై నీసు గలిగించినది. బిడ్డకుఁ

తండ్రిపైఁ దండ్రికి బిడ్డపై బడబానలము గలిగించినది. అన్నకు దమ్మునిపై దమ్మునికి నన్నపై నసడ్డ గలిగించినది. ఇరుగు పొరుగువారికి మత్సరము మన నిచ్చినది. కావునఁ బ్రతి మానవుఁడును నీయసూయను దరికి రానీయకుండ జాగ్రత్తగ నుండవలయు.

కారణము లేనిదని కారణము గలదియని యసూయ రెండు విధములు. కారణము లేని యసూయ తనకు లాభము గలుగకున్నను మఱియొకరి యభ్యున్నత్యముఁ జూచి యోర్వదు. కారణముగలది తనకేదైనఁ గలుగు కూడుదల మఱియొకనికిఁ బోయినదని యడుగును. సహేతుకమైనను నిర్హేతుకమైనను నొకరి కలిమిపై గంటగింపు, సౌందర్యముపై సూడు, మంచిపై మచ్చరము, గుణములపై గోదగోడ, వృద్ధిపై విఱిపోటు, ఒకరి కీర్తిపై నొల్లమి, గలిగియుండుటకన్న వేరుపాపము లేదు.

పొరుగింటివాఁడు పండుగలనింటికిఁ గన్పిన నప్పుడు వానిపైఁ బ్రల్లదము లెందులకు? అతఁడేమైన నీకొంపపైనున్న పెంకులు పెఱికి వానిగృహముపైఁ గప్పుకొనెనా? ఒకరి సౌందర్యమును జూచి యోర్వలేక వానిని బాగుగనున్నాఁడనుటకు బదులుగ నెట్లుతోఁకలు వెట్టిగొల్లఁడని వెక్కిరింతువే! అతఁడు నీ సౌందర్యమేమైనను నెరవు దీసికొనెనా? ఒకని సుఖముజూచి సహేమిరా చూడఁజాలవే. అతఁడు నిన్ను సుఖమును బడయవలదని చెప్పెనా? ఎందులకీ యుబ్బసము? ఎందులకీ చూపోపమి? ఎందులకీ యాందోళనము? తండ్రి సంపాదిం

చిన మొక్కబోకిఁ బంచుకొనుటకు బొబ్బరింపులా ? లింగఁ డిచ్చిన గిద్దెఁడు లొత్తగింజలకు లాటీదెబ్బలా ? పసులకాఁపరి పాఁతపేలికకు నన్నిపల్లటీలా ? ఇట్టి యసూయయే మానవుల హృదయమున లేకుండినచో నిన్నికచ్చేరీ లెందులకు ? ఇన్ని యెఱ్ఱకుళ్లాయి లెందులకు ? ఇన్ని చెఱసాల లెందులకు ? ఇన్ని తెగనీల్లు లెందులకు ? ఇన్ని బీదసంసారము లెందులకు ? ఇన్ని పొడుగుచొక్కా (Pleaders) లెందులకు ? దుర్యోధనుని వంశముతో సహా నశింపజేసినది ఈర్ష్య. శిశుపాలుని యమపురికంపినది మత్సరము. వాలిసుగ్రీవుల సోదరభావమును భిన్నముచేసినది యీసు. ఇట్లెన్నియో గొప్ప కుటుంబములీ పిశాచముచే నాశనమయిపోయినవి. కావున మనమీ దీనిదరిఁ జేరకుండుట యుక్తము.

ఓర్వలేని తనమునుగూర్చి నెన్నియో యుపన్యాసములు వినుచున్నారము. ఎన్నియో వ్యాసములు చదువుచున్నారము. కాని వినునంతవరకైన, జదువునంతవరకైన, నట్టి యసూయ హృదయమునుండి వెడలఁగొట్టఁ జాలకున్నారము. పూర్తిగా నీ యోర్వలేని తనమును మనలోనుండి దరుమఁ గొట్టుటకు బ్రయత్నించవలయు. ఈర్ష్యఁబోగొట్టు గొనుటకు సదుపాయము లేక పోలేదు. నిష్పక్షపాత బుద్ధితో మెలఁగుచుండిన నోర్వలేని తనము మరల దరికి రానేరదు. దీనువలనఁ జాల సంకటములు సంప్రాప్తమగు ననుటకు నొక నిదర్శనము వినుఁడు.

హిందూదేశమున కుత్తరమున టిబెటను దేశము గలదు. ఆ దేశమంతయు పర్వతములచే నిండియుండును. దానికి త్రివిష్టప మని మఱియొక పేరు గలదు. అచ్చట నివసించువారు బౌద్ధమతస్థులు. వారి గురువులకు లామాలని పేరు. వారియెడ టిబెటు ప్రజలకెక్కుడు గౌరవము గలదు. రాజ్యాధికారులకుఁ గూడ వారినిన మిక్కిలి గౌరవము. ఆ రాజ్యమున, సింధు, గంగ, బ్రహ్మపుత్రానదులు మానససరోవరముచెంతఁ బుట్టుచున్నవి. టిబెటునకు ముఖ్యపట్టణము లాస్సా. ఆ పట్టణమునకుఁగాని, యచ్చటనుండి మఱే పురమునకుఁగాని పోవలయునని నడచిగాని, యాక్కను జంతువుపైనిగాని పోవలయును. దేశము దుర్గమయమగుటచే రైలుమార్గము వచ్చుట్లైనను గానరాదు.

లాస్సా పట్టణమున కుత్తరమున శెంగ్రినారను సుందరమగు సరోవరము గలదు. ఆ చెఱువుగట్టున శాంతయ్య, అనంతమ్మ యను నిద్దఱు రెండిండ్లలో నివసించుచుండిరి. శాంతయ్య వయస్సు సుమారిరువదివత్సరములు. అనంతమ్మ వయస్సు శాంతయ్యకన్న రెండుసంవత్సరములు తక్కువగ నుండెను.

శాంతయ్య పేరునకుఁ దగినట్లు శాంతమూర్తి; నిష్కల్మషహృదయుఁడు; ప్రియస్వభావుఁడు; చుఱుకుఁదనముగలవాఁడు; ఓర్పుగల మానిసి; మృదువుగ మాటలాడు స్వభావముగల వాఁడు; ఇన్ని మాటలేల? ఇన్ని విశేషణములేల? ఒకటే మాట. అతనియెడఁ దప్పులు పట్టువారు లేరన్న నతిశయోక్తి

గానేరదు.

అనంతమ్మ స్వభావమువేఱు; ఆమె రీతివేఱు; ఆమె ఫక్కి వేఱు; ఆమె నైజగుణమువేఱు; ఆమె యునికివేఱు; ఆమె కోర్కులేదు; ఓర్మికలేదు; మృదుత్వములేదు; చుఱుకుదనము లేదు; దయలేదు; దాక్షిణ్యములేదు; కాని, కోపముకోరినంత. అసూయ కావలసినంత. చూపోపమిచాలినంత. గర్వముకొలఁది లేనంత. యామెకుఁ గలదన్నఁ దప్పులేదు.

శాంతయ్య యుదయమున నాలుగంటలకే మేల్కాంచి నిద్రించు మానవులకు సూర్యునిరాక నెఱుకపఱచుటకు మేలు కొలుపులు పాడుచున్న పక్షిసముదాయంబులకుఁ గొన్ని గింజలుఁ జల్లిన తరువాతఁ దాను మక్కువగఁ బ్రేమించు కోకిల తన భుజముపై వ్రాల; దాని మేను దువ్వి దానికిఁ గావలసినంత యాహారమిడి యది యెగిరిపోయినపిదప నతని గృహ కృత్యముల నిర్వర్తించుచుండెడివాఁడు. స్వేచ్ఛగ నరణ్యములఁ దిరుగు కోయిల శాంతయ్య భుజముపై నిర్భయముగఁగూర్చుండు ననినంత, నతఁ డెట్టి సాధుస్వభావుఁడో మీరే గ్రహింపుఁడు. పక్షులుసహితము తన దయాళుత్వము గుర్తెఱుగునటుల నడచుకొనిన యాత డెంతటి ప్రేమస్వరూపుఁడో వేఱుగ వ్రాయవలయునా ?

అనంతమ్మ చాల సోమరి. ఆమె యెనిమిదిగంటలప్రొద్దె క్కినఁగాని పడకవిడువ నిష్టపడదు. అప్పటికిని నామె చిడి ముడిపడుచునే యుండును. ప్రక్కయింటి శాంతయ్యను లేని

పోని నిందలఁబెట్టి తిట్లు గ్రుమ్మరించుచుండెడిదిగాని యతడు వానినెల్ల చెవిలోనికి జొరనీయక యామెను సుగుణవంతురాలి నిగఁ జేయుమని దేవుని బ్రార్థించుచుండెడివాఁడు. అనంతమ్మ యనిన నాత్రోవనుబోవు బాటసారులకు భయము. జంతువులకు జంకు; గువ్వలకుగిలి; బాలురకు బెదరు; వృద్ధుల కులుకు; ఆఁడువారి కడలు, ఇట్లామెకు వెఱవనివారులేరు. ఆమె మంటలుపెట్టి వంటలుచేయుతరుణమునఁగూడఁ గుండపైననో పొరకపైననో, చేటమీఁదనో కోపముచేసికొనుచు వదరుచుండుటగలదు. ఆమె స్వభావమట్టిది.

ఒకనాఁడు వాడుకమేరకుఁ గోయిల యుదయముననే శాంతయ్య యింటికడ నిలిచి యతనికిఁ దన రాక దెలియఁ బఱచుటకుఁ గాఁబోలు శ్రవణానందముగఁ బాడుచుండెను. ప్రతిదినము నదియట్లు పాడుచుండుటచే ననంతమ్మకు నిద్రాభంగమగుచుండెడిది. కావున నామె నాఁటి దినమున మిగులఁ గోపముతోఁ బడకనుండిలేచి శాంతయ్యను సమీపించి “శాంతయ్యా! నీ పోరునకు నేనిల్లు విడిచిపోవునట్లున్నదే” నిత్యమును నీకెంపుకంటికూఁతలచే నా నిదుర చెడుచున్నది. ఇకమీఁదు దాని నీయింటికి రానీయక తఱుమఁగొట్టితివా సరి. లేకున్న మన యిరువురకు గలహము జరుగకమానదని చెప్పి



"శాంతయ్యా నీ పోరుచేత నే నిల్లు విడిచిపోవుచున్నాను.
సత్యముగా యీ కొంపకంటె తూఁడులపై నా నిద్ర కుదురుచున్నది"

వదరుచు నింటిలోనికిఁ బోయెను. శాంతచిత్తుఁడగు శాంతయ్య యామె మాట లంతగాఁ బాటింపఁడయ్యెను.

ఎప్పటియట్లు సాయంసమయములందుగు మాత్రమేగాక ప్రాతఃకాలము నను నగరాంతమునను శాంతయ్యగారు తన కూఁతలచే నాహ్వానించుచు నుండెను. ఒకనాఁ డసంతమ్మ యయిదు గంటలకు మునుపే లేచి తన మైకపుమందులో నానవేసిన కొన్ని గింజలను నొక వస్త్రమున జేరఁ బట్టుకొని శాంతయ్య యింటి ముంగిట నా గింజలు నచ్చట నచ్చటఁ జల్లి యొక పొదలో దాఁగి యుండెను. శాంతయ్య యప్పటికింకను నిదుర నుండి లేవలేదు. కోడి యప్పుడే గూఁటి దట్టుమీఁదనుండి యీ దట్టుమీఁదికి నెగురుచు నసంతమ్మ యున్న పొద సమీపమునకు వచ్చి యచ్చట జల్లబడియుండిన గింజలను జూచి మిగుల సంతోష మున భక్షింపఁ బ్రాణి యొకటిరెండు గింజలను మ్రింగెను. పాపము! చిగురుటాకువలె వెంటనే మైకముచే నచ్చటనే గూలఁబడెను. అప్పు డసంతమ్మ పొదలోనుండి నవ్వుచు బైటకు వచ్చి మైకమునఁ బడియున్న పక్షిని బట్టుకొని యిఁక ప్రతి దినమును నీ సంగీతముచే నాకు నిద్రాభంగము చేయవులే యని తన చేతనున్న కత్తితో నా పక్షియొక్క నాలుకను గట్టుకొనుచుఁ గత్తిరించివైచెను. ఆ కంఠపునరములు పడగా లేఁ జాలక యచ్చటనే మైకము దీఱుసంతవఱకుఁ బడియుండెను.

ఆ దినము శాంతయ్య తన ప్రియమైన కోడి పాటను కాననందున బయలుదేఱి యింటిచుట్టు వెదకుచుండెను. అతని యాతురతను జూచి యసంతమ్మ యచ్చటికి వచ్చి "శాంతయ్యగారూ! ఇకమీఁద నాకు నిద్రాభంగమును, నమకుఁ

గోకిల దర్శనమును దప్పినది. ఆ పక్షికొఱకై యేల వెదకె దవు? నేను దాని నాలుక నీ దినమునఁ గత్తిరించి వైచితిని." అని వికృతాట్టహాసము చేయుచుఁ బల్కెను.

శాంతయ్య యా మాటవిని పదే బాలకునివలె నేడ్వ మొదలుపెట్టెను. "అనంతా! ఆ నోరులేని చిన్నపక్షి నాలుకను గత్తిరించుటకు నీ చేతులెట్లాడెను. దానికి బదులు నన్నే విసమిడి చంపియుండిన నీ బాధలన్నియు నశించియుండును నే" అని వాపోయెను. మధ్యాహ్నమువఱకు కతడట్లులే దుఃఖించి, యా తలిరుదిండిని వెదకుచు నరణ్యమునుబట్టి పోయెను. అట్లు పోయిపోయి మిగుల నలతచే నొక గొప్ప వటవృక్షచ్ఛాయ విశ్రమించెను. అచటికిఁ దాను వెతుకుచుఁ బోయిన కోకిల వచ్చి మనుజ భాషణముల శాంతయ్యతో నిట్లనియె. "అయ్యా! నీదయకు నే నెంతయో సంతసించితిని. నాకాహార మిచ్చి నన్నుఁ బోషించుచుండిన నీఋణము దీర్చుటకుఁ దగిన వెరవులేదు. నావెంట దయచేసి నేనిచ్చు నాతిథ్యము గైకొనుము. నేనొక దేవతను. నాకిష్టమువచ్చినపుడీ కోకిలరూపధారినై ప్రపంచమున మానవుల హృదయము నెఱుంగుచుందును."

శాంతయ్య కోకిల పలుకుల కలరి, తుదకుఁ గోవెలను జూచితినిగదా యని మిగుల సంతసించి దానివెంటఁ బోయెను. వారిరువు రచ్చటనుండి గొంతదూరము బోయి ఒక కొండ గుహలోనికి బోయిరి. అచ్చటికిఁబోయి పదే యాపక్షి యొక సుందరాకారుఁడుగ మాఱిపోయెను. ఆ గుహయందు భోజన

సామగ్రు లన్నియుఁదే యమర్చినట్లుగలుండెను. వారిరువురును సర్వేశ్వరుని గూర్చి సంభాషించుచు విందు గుడిచిరి. తదుపరి ఆ సుందరపురుషుఁడు శాంతయ్యతో " ఓ సాధుస్వభావుఁడా! అదుగో యామూల నొక చిన్నగంపయు, పెద్దగంపయు గలవు. వానిలో నీవొక దానిని నెత్తుకొని నీ గృహమునకు బొమ్ము " అనెను.

శాంతయ్య యీ గంపలెత్తుకొనుటకని పెద్దదిగ నుండు గంప మోయుట భారము గావున చిన్నగంపనే తీసికొనవలెనని, యీ చిన్నగంప నెత్తుకొని యతనితోఁ, " పోయివచ్చెద " నని చెప్పెను. అందులకాతఁడు "సరియే సుఖముగ నిల్లు చేరుము. ఇంటికిఁ బోవునంతవరకు నీ గంపను దించవకు" మని హెచ్చరించి యతనిని సాగనంపెను.

శాంతయ్య సాయంకాలమునకు తలమీఁది గంపలో నేము న్నదో చాలసేపటివరకు చూచుచున్న మార్గమున నెత్తికెత్తెను. అంతసూర్యాస్తమయముగా నాధారమును లగపడెను. శాంతయ్య సంతోషించుచు మీదేమో కేదన. ఇక పిరాంగా నేలాట గవ్వను లేకపోయె ... గానిపుచ్చునగదా యని యనుకొనియెను.

అనంతరము సాధ్వీమణి శాంతయ్య యింటిలోనికి వచ్చి "ఏమయ్యా! ఈ దినమంతయు నెచ్చటికి బోయియుంటివి? ఏ కూలి దొరకలేదా?" అని కుతూహలముగఁ బ్రశ్నించెను. శాంతయ్య అసహాయుఁడు గావునఁ దాను బయలు

చేయుటయు, నొక చెట్టుక్రింద విశ్రమించుటయు, కోకిల కన బడుటయు, వాడాదరించుటయు, నాభరణముల గంప దెచ్చు కొనుటయు మొదలగు విషయములు వివరముగఁ జెప్పి తాను దెచ్చిన వెలగల నగలు నామెకుఁ జూపెను.

అనంతమ్మ కప్పుడు కన్నులల్లిఁ బోయెను. దేహములోని రక్త ముష్ణమెక్కెను. మనస్సు చలించెను. మూర్ఛ సొమ్మ వోయెను. తానుఁగూడ నట్టి యాభరణములు సంపాదించు నంతవఱకు విశ్రాంతి బొందునట్లుగ నగపడలేదు. ప్రక్కనుండి శాంతయ్య కట్టి భాగ్యము గాక తాళియముగ లభించినందులకు యామె లోలోన నేడ్చిన యేడ్పు లింతింతనరాదు. ఆమె యప్పుడు పెదవులతో మాత్రము శాంతయ్యతో మాట్లాడు చుండెను గాని హృదయము మాత్రము తొడవులకై తలం పులచేఁ దపించుచుండెను.

అనంతమ్మ యానాటిరాత్రి యింటిమంచముపై పరుండు కొని మెట్టలో నిదురవోయెను. ఆ నిదురలో నామె కొక కల ఆ కలలో నామె కోకిల గుహకుఁ బోయినట్లును, కోకిల మాత్ర మామె కాభరణములగంప నీయకుండుటచే నామె దొం పతికిఁ దెలియకుండ దొంగిలి దెచ్చికొని తన మంచముప్రక్కను బెట్టుకొనినట్లును, ఆ సంగతి నెట్లో దెలిసికొని కోకిల యామె యింటికి వచ్చి మంచముప్రక్కనున్న యాభరణములు నెత్తు కొనిపోవుటకు గంపను సమీపించినట్లును స్వప్నముఁ గాంచి "ఓహో నా సొమ్ము నెత్తుకొనిపోవుటకు నీ వెవరు? నిన్నుఁ

జంపెదనుండు" మని బొబ్బరించుచు మంచమునుండి చేతులం జాచెను. ఆయురవశిలో నామె మంచముమీఁదినుండి క్రిందికి దబ్బుక్కున బడెను. ఆమెకు ఆభరణములు రాకున్నను పడిన దెబ్బచే నడుమును, మోచేతులును నొప్పి బట్టెను.

ఆ నొప్పిచే రాత్రియంతయు నామె నిదురింపలేదు. ఉదయమున నామె రేటి తానా చూపునసే బోయి నాకోకిలనుకనుఁగొని నాలుకను గద్దించినదిగదాయని కోపించి తెఱిమివేయునేమో యని తన చూపును నస్త్రములచేఁ గొంత మార్పును గావించుకొని పయనమయ్యెను. ముదుసలి నడివడిగ నడిచి శాంతయ్య విశ్రమించిన వృక్షక్రింద జేరి విశ్రమించెను. కాని యామె కెచ్చటఁ గూడ శాంతిలేదు.

ఈర్ష్య యొక మహాసర్పమువంటిది. అది యొకపరి హృదయమున జేరినమొదలు, దానిని దొలగించుకొనుట శక్యముకాని పని. కొంచెము సమయము దొరికెనేని ఆ భీకరసర్పము తన విషాగ్నులచే నాశనముచేయఁబూనును. అనంతమ్మ యెడఁదఁ జొచ్చిన యీసుకూడ నట్టిదియే, దాని నామె తన కోమల మగు మనసునుండి తెఱిమివేయఁజాలకపోయెను. ఎప్పుడెప్పుడు విహంగమువచ్చునా, తన నివాసమునకు గొనిపోవునా? యెప్పుడు బహుమానము లిచ్చునా? యని తలంచుచు నిదుర బోయినట్లు నటించుచు చీమ చిటుక్కుమన్న పక్షిరాజు వచ్చెనేమో యని యటుగంటఁ జూచుచునుండెను.

కొంచెముసేపటికా కోకిల వృక్షసామీప్యమునఁ జేరి,

“అమ్మా! తా మెవ్వరో దూరప్రయాణ మొనరించి కడు బడలినట్లున్నారు. తమ కభ్యంతరము లేకున్నచో మా నివాసమున కరుదెంచి నేనిచ్చు నాతిథ్యముఁ గైకొనుఁ” డని మనుజభాషణములఁ బ్రేమ యుట్టిపడునట్లనియె. అనంతమ్మ తన పేరు కాంతమ్మయనియు తన స్వగ్రామంబగు బంగారుపురము నుండి కలంబాకుఁ బోవుచుండ దారితప్పితిననియు సవిస్తరములఁ బలికి యా కోయిల కనుబ్రామఁ బ్రయత్నించెనుగాని యా కెంపుకంటకామె నిజస్థితి దెలియకపోలేదు.

అనంతమ్మ కోకిలతోఁగూడిపోయి యొక గుహఁజొచ్చెను. అందుఁ బ్రవేశించినదే యాతెలిరూపమేఁదొరఁగి యొక సుందర పురుషుఁడైపోయెను. ఈవింతకథ నానలికే యామె శాంతియన్న వలన వినియుండుటచే నావింతమార్పున కానంతయు వింత బడలేదు. ఆమె కెప్పుడెప్పుడు బహుమానము పొందవలెనా యను నాత్రము మాత్రము మెండగుచుండెను. ఆ పురుషు డామెకు భోజనమిడి, “ఓ కాంతమ్మా! నేనిచ్చిన ఆతిథ్యమును గొంటివిగదా! అదుగో ఆ మూల రెండు గంప లున్నవి. అందొకటి పెద్దది. మఱియొక్కటి చిన్నది. నీకుఁ గావలసిన వానిలో నొకటి దీసికొనిపొమ్ము, నీవు చూడఁ గడు బీదగ గనఁబడుచున్నావు. ఆ గంపమూతను నీవిలుచేరు నంతవఱకుఁ దెఱవకు” మని చెప్పి యతఁ డదృశ్యుఁడయ్యె.

అనంతమ్మ యానందమునకు మితిలేదు. జరాభరమున శరీరము కృశించుచున్నను అవయవములు బిగిసడలుచున్నను

శరీరము వడవడ వణంకుచున్నను ఆమె యాశ కఠీనమై యుండుటచే నోరికతోఁ బెద్దగంపనే నెత్తిపై నిడుకొని, భారముచే నొక ప్రక్కకుఁ గష్టమును, పెద్దగంపయగుటచే శాంతయ్య కన్న తాను తక్కువలేని సంపదల కధీశ్వరి నగుదునని యానందము మరియొక ప్రక్కను నామె నూఁగించుచుండెను.

ఆమె కొంతదూరము నడచి యా భారపు గంప నొకచో దింపి దీసియుండ నెట్టి యమూల్యాభరణములున్నవో యూహించుచు గొంతవఱకు ప్రక్కకు తొలఁగించిన గలుగులోప మేముండునని యాగంప మూఁతను బైకెత్తగనే యందుండి యొక విధమగు పొగయు, భయంకరసర్పమును బయలువెడలెను. వెంటనే ఇద్దఱు భీకర స్వరూపులు గంపనుండి బయలువెడలి వృద్ధురాలి చుట్టును పిశాచములగ నృత్యము చేయుచు నామె నాలుకను గతుక్కొనఁ గత్తిరించి "నీ నాలుక పలుకు చాలమందికి శాంతి భంగముగ నుండెడిది" యని పకపక నగుచు గంతులిడి కనపడకుండఁ బోయిరి.

అనంతమ్మయుఁ జేయునదిలేక తన్నట్టి స్థితికిఁ దెచ్చిన యసూయను నిందించుకొనుచు నిలువేరి తన దుస్థితికి రేయింబవళ్ళు విలపించుచుండెను. దయార్ద్రహృదయుఁడగు శాంతయ్య యామెకుఁ గలిగిన పరాభవమునకు వగచి యప్పుడప్పు డామెకుఁ గావలసిన సాహాయ్యము చేయుచుండెను.

మంచి నడవడి

గీ. సద్వర్తనుండు సుపుత్రుడియని యెంచి యెల్ల జనులు
పోషకులటంచుఁ బ్రేమతోఁ జూచి సద్వ
ర్తనులయాదను దయగల్గి సాధుశీల
మనుచు నుండుట నెవఁడే సలుపఁ జేయు.

"నడవడి మంచిదైనను జనంబులు గొప్పగఁ జూతురాతనిని" అనిన కవి మాటలు తిప్పఁగాదు. నడవడి బాల్యముననే పట్టు పడవలయును. ఏ విత్తుం బాఁతిన నే చెట్టు మొలచునో యాదే ప్రకారము చిఱుతప్రాయమునఁ బట్టువడు మంచి నడవడియో, చెడు నడవడియో స్థిరముగ మానవునియందు నిలిచిపోవును. కావుననె మన పెద్దలు మొక్కై వంగనిది మ్రానై వంగునా యని వచించిరి.

తల్లిదండ్రులు బాలుని శక్తిని గుర్తెఱిఁగి యెట్లు బోధించినఁ దమ బిడ్డకు మంచి నడవడి, సుగుణము, సువిద్య యలవడునో యది తెలియవలయును. సువిద్య యను మాట యిందు వచ్చి నందువలన నావిద్యనుగూర్చి కొంచెము వ్రాయక తప్పనది గాదు.

ఒక బాలునికిఁగాని బాలికకుఁగాని మంచి నడవడి యల వడునట్లు చేయు పద్ధతికిని సువిద్య యబ్బునట్లు చేయు పద్ధతికిని జాల తారతమ్యము గలదు. బాలునికెట్టి విద్యయందు ప్రీతి గలదో కనుఁగొని యా విద్యయం

దానిని ప్రవేశపెట్టవలయు. మంచి నడవడి పట్టువడుటకు విద్య యలవడుటకు చెప్పునప్పటివలె ద్రొక్కినను జేటువాట్లల్లను గావున నట్లుగాక తాను నడనడిం బోవు బాలుని నెంతకైనను నడ్డగించి తప్పను భద్రసముులైన మంచి మార్గమునకుఁ ద్రిప్పవలయు. విద్యావిషయమున, జట్కాబండిదోల జకాయించువానిఁ జిత్ర లేఖనమున, గణితమునందు గమనముంచినవాని గనిమకత్రిరిం ఘున, మడికట్టి మమతగొనినవాని మడుగు మంత్రమున, భాషలో భావోద్రేకముగలవాని బట్టలమగ్గమున, కొయ్యపని చేయువాని గోమాతయుద్యోగమున, నెనుములుమేఁప నెచ్చ రికగలవాని "ఎం, ఏ" చదువునఁ బ్రవేశపెట్టిన ఫలితము గలదా? తాయిమనట్టినే యలందును, నలన్నైరు నీటియందును వృద్ధినచ్చునా? నడనడియందు మాత్రే మనుసరింపవలసిన పద్ధతి వేఱు, ఆతినివేఱు. భావను గాలఁ దన్నుమని బోధింపఁ జాలిన బాలుని, పెద్దలు బోధకుల మన్నింపఁబోఁడు. తాతను ఘురాయును, స్త్రీ యును తత్త్వము తెలిసికొనిన తనయుఁడు తాతాచార్యుల తిరువారాధన చేయఁబోఁడు. దమ్మిడి దొంగిలిచ్చిన తనయుఁడు పెరిగి పెద్దయయినపుడు ధర్మ మార్గ మవలంబింపఁ బోఁడు. అదిగో! బూచి, నాన్న, అని చెప్పబడిన బాలుఁడు వయస్సు వచ్చినప్పుడు యుద్ధవీరుఁడు గానేరఁడు.

అందువలన బెద్దలు బాలకులకు బోధించు పద్ధతి చక్కగ నెఱుఁగవలయు. బాలురు పెద్దలుచెప్పిన పద్ధతిప్రకారము

నడచుకొనుట నేర్చుకొన వలయును. బోధించువారు యుక్తా యుక్తము లెఱిగియు, బోధింపఁ బడువారలు దాని ననుసృతోప దేశముగ నెఱిఁగియు, నడచుకొనిన నింకఁ గావలసిన దేము న్నది? మరల మంచినడవడి కేమికొదువ? ఎచ్చటఁ బిడుగులుయుంగ ళ్ళచ్చట బీడువాఱ వలసిన దే? ఎచ్చట మన్యపాన శాలలా యెడ మూయబడ వలసినవే! ఎచ్చటఁ బందబూతులు పలుకు వోళ్లకచ్చట బీగములు వగిలించ వలసినదే! ఎచ్చట దెబ్బ లాటలచ్చట దాగుడుమూఁత లాడవలసిన దే! ఎచ్చట ఘీంకారము లచ్చట నడుగంట వలసిన దే! ఓ! అప్పుడంతయు క్రొత్తప్రపంచము! క్రొత్తమానవము! క్రొత్తకళ!— వింత మార్పులు?

బిడ్డలారా! చిఱుత ప్రాయమునుండి పెద్దలు చెప్పు గొప్ప వాక్యముల వినుటయే గాక "అయ్యా! నీ మిత్రుని గుణము చెప్పుము. నీనడవడి నేను జెప్పఁగలను" అను సామె తను మనమునం దిడుకొని మంచి సాహసము చేయవలయును. ఎందులకన స్నేహితుఁడు దుర్మార్గుఁ డగు నెడల నాతని నడ వడిలోనికి నిన్నీడ్చుకొనఁగలఁడు. కావున స్నేహవిషయమునఁ గడు జాగ్రత్తగ నుండవలయు.

భరతఖండము మంచినడవడి గలిగినవారిం గనుటలోఁ గొఱవడినది కాదు. కాని రానురాను, జనులకు నడవడి యను మాటకే యర్థము దెలియుట లేదు. తెలియకపోయినఁ బోవు గాక! ఊరకుందురా యనునదియు లేదయ్యె. నాయనా! నేను

పట్టుంభుఁడను; జ్వరము తీవ్రముగ నున్నది. వైద్యశాలకుఁ దోవఁ జూపుమనిన వైశ్యుఁడు వాఁడకుఁ దోవఁ జూపక, వాఁడు నిజమే యనుకొని పోవుచుండ, నేదో ఘనకార్యము చేసిన వానివలె కిసుక్కుమని నవ్వుచుందువే! ధర్మమో రామచంద్రా యని చేతులు సాచినవాని చేతిలో నొక పెంకుబిళ్ల బడవేసి వాఁడు పోవునని యెక్కసక్కెము లాడుచున్నావే! మోసము చేసినవాఁడు పిట్టిమొట్టి పాటలు పాడుకొని పోవుచుండ నాతని కాళ్లుబుర్రి వెంట్రుకలు పట్టి వాఁడు కదల్యాపనుచుండ నీ విహిహీ యని నవ్వుచున్నావే! నిక్కముగ నెట్టివాఁడైనను నొప్పునా? ప్రాణభీతిఁ గంగలార్చుచు నున్న నొకనిని గాపాడియ గట్టి వాని సంతసించి భళీ యనుచున్నావే! నగరమునందు మోడ్చు మోప శక్తిలేక జుయ్యిమని ముసుగులు ముసుగుచున్న ముసలి నింకను బాగుగ నెగురవలయునని మోసిలోని త్రాళ్లను బిగియించుచు లాగుచున్నావే! ఎలుకకుఁ బ్రాణసంకటము పిల్లికి చెలగాటము యనుట నీలో సార్థకమగుచున్నదే!

ఇట్టి మంచివియగు చిన్న యుపకారపు పనులఁ జేయుట కెట్టి కష్టము గలదా! కావుననే నడవడి సత్పథమునించి వేఱుత్రోవఁ ద్రొక్కుచున్నప్పుడెల్ల దానిని సరియగు మార్గమునఁ ద్రిప్పుచుండవలెను. ఇందులకొక యుదాహరణ మిచ్చెదను.

భారత దేశమునకు దక్షిణమునఁ గొంత భాగమును, మధ్య పరగణాలలో నుత్తరమునఁ గొంతభాగమును జేరన

చోటా నాగపురమను దేశ మేర్పడుచున్నది. ఈ దేశము పూర్వము నుండియు మంత్రతంత్రములకుఁ బ్రసిద్ధి నొందెనది. నత్యీఁ హిందూదేశమున మహేంద్రజాలము మంత్రములకు ప్రసిద్ధి నిన్నని మనమెట్లు పలుతువో అట్లే ఉత్తర హిందూస్థానమంతయు నా చోటా నాగపురమును భావించును. కావున నాదేశమున కుత్తర మహేంద్రజాలమన్న దోస ముండదుకదా!

ఆ సీమయందు పర్వతము లచ్చటచ్చట నుండుటచేతను, విశేష భయంకరమగు నడవు లుండుటచేతను ప్రకృతి శోభ, నయనానందకరముగ నుండును. అచ్చట నివసించు జనులు చాల నేర్పరులు. వారిలో స్త్రీలు కూడ మంత్రకత్తియలే! మంత్రవేత్తలకు ప్రధానమైనది మంత్రదండము. కాని, చోటా నా నాగపురపు మాంత్రికులకు, టంబరుమణియను నొక రాయి యంత ముఖ్యమైనది. ఆ దేశమున చాల గణనకెక్కిన పట్టణ . . .

రాంచీ నగరము చాల పురాతనమయిన పట్టణము. దానిని వత్సగుప్తుఁడను రాజు పాలించుచుండెను. అతనికి నుపగుప్తుఁ డను కొమరుడుండెను. ఒకనాఁడు రాజసభకు నొక మాంత్రికుఁడు వచ్చి తన విద్యానైపుణ్యముఁజూప, రాజును మిక్కిలి సంతసమొంది గొప్ప బహుమానము వాని కొసగెను. రాజు యొక్క యుదార స్వభావమున కైంద్రజాలికుఁడు చాలఁ దృప్తినొంది తన యుంగరమును అచ్చట గూర్చుండిన యువ గుప్తుని వ్రేలఁ దొడిఁగి రాజువంకకుఁ దిరిగి, "ఓ ప్రభూ! ఈ



“ ఉంగరమును యిచ్చుట కొంచెము దగిన యుక్తియున్నట్లు తోచలేదు ”

యంగుళీయకము చాల మహిమగలది. నీకుమారుఁడు దౌష్ట్యమొనరింప సంకల్పించు నప్పుడెల్ల నా యుంగరమాతని నడ్డి కార్యములోనికి దిగకుండునట్లు వేలియందొక విధమగు బాధ

నగలుగఁజేయును. కావున రాకుమారుఁడు తాను జేయు కార్య మిట్టిదని గ్రహింప గలుగును. నేను మరల వచ్చి తీయు సంతవరకు నియ్యది వ్రేలినుండి రానేరదు. నేనప్పుడప్పుడు వచ్చి మిమ్ముల దర్శించు చుండెదనని జెప్పి సభను విడిచి వెడలిపోయెను. రాజగు వశ్యగుప్తుఁడు తన కుమారుని కింక మీఁద సుగుణ వంతుడగునని సంతోసించెను.

కొంతకాలము గడచిన వెనుక వశ్యగుప్తుడు చనిపో యెను. ఉపగుప్తుఁడు రాజ్యమునకు వచ్చెను. అతఁడు పట్టాభి షిక్తుఁడైన క్రొత్తలో మంచి నడవడి గలిగియుండెను గాని దుష్ట సాంగత్యమువలన గుణము మాఱుచు వచ్చెను. ఒక నాఁడతఁడు వేఁటకుఁ బోయి యచ్చట మృగము లేమియు దొరకమి మిగులఁ గోపముతో నింటికివచ్చెను. అప్పుడతని చిన్నకుక్క తన యజమానుని యందు ప్రేమఁ జూపింపఁ దోఁక నాడించుచు నాతని సమీపించెను. ఉపగుప్తుఁడు దానిని విసువుతోఁ గాలదన్ని లోనికిఁ బోయెను. అతఁడప్పుడు నోరు లేని యమాయికమగు శ్వానముపైఁ జూపిన నిగ్రయు, చాల నసమంజసమని చెప్పుటకో యన వ్రేలియందు సూదితోఁ గ్రుచ్చినట్టులు బాధగలిగెను. రాజకుమారుఁడా నొప్పి వలని యర్థమును గ్రహించి తాను జేసిన కార్యమునకు మిగుల లజ్జించి యిఁక మీఁదఁ జాలన్యాయముగఁ బ్రవర్తింప వలెనని తలఁచెను గాని యది యెట్లు సాధ్యమగును? చేసినపాపము జేబున బెట్టుకొని కాశికిఁ బోయినను పాపములు నశించునా?

దుర్మార్గ స్నేహితుల నగ్గరనుంచుకొని యింక మీఁద చాల మంచి నడవడిలో నుండవలయుననిన వీలగునా ?

మరలఁ గొన్ని దినముల కొకనాఁ డుపగుప్తుడు విహారము నకు బయలుదేరెను. అతఁడట్లు కొంతదూరము పోవఁగనే యతని కన్నులకొక గొల్లకన్నియ యగపడెను. ఆమె సుగుణ వతియేగాక అందకత్తెగాఁ నుండెను. ఆమె పేరు ఇంద్రాణి. రాకుమారుఁ జూచి! కఱకుదనముగ "నీవు నన్ను వివాహ మాడెదవా లేక నిన్ను చెఱయందుఁ బెట్టింతునా" యని యడిగె! ఆమెకు రాణియగుట మిగులఁ గుతూహలమే గాని అతని నడవడి మాత్రము నచ్చలేదు. నిర్భయముగ నామె, "ప్రభుఁడవైనయ్యు నీ హృదయ మింకను గాఠిన్యము వహించి యుండుటచే నిన్ను వివాహమాడఁజాలఁ"ననియె. ఈ నిరాకరణమును రాకుమారుఁడు సహింపఁజాలఁ డయ్యె. ఆమెనొక గది యందుంచునట్లు తన భటుల కాజ్ఞ నిచ్చి ఆమెను తన భవనమునకుఁ బంపెను. ఆసమయమునఁ గొంచెము నామె వ్రేలియందు బాధ కలుగక పోలేదు. ఆబాధకామె లేఁదు సహించుచుఁ గాని యుండఁగలేను నాచిత్తవృత్తికి నాస్వా తంత్ర్యమునకు నష్టము గల్పించుచున్నదని, దానిని వ్రేలినుండి తీసివేయఁ బ్రయత్నించెను గాని వ్రేలు కత్తిరింపక యయ్యది వచ్చునట్లు తోఁచలేదు.

ఆరాత్రి యుపగుప్తుఁడు తన స్నేహితులతో విందుగుడుచు చుండఁ గొందఱు ఇంద్రాణి నీతఁడు తప్పక వివాహమాడి తీరవలె

ననియు, ఆమె సమ్మతింపకున్న బానిసగా నమ్మివేయ వలె ననియు సలహాల నిచ్చిరి. ఆతఁడు భోజనాంతర మామెను బంధించియున్న గదిలోనికిఁబోయి చూచెను. అచ్చట నామె యగపడలేదు. అప్పుడాతని యాశ్చర్యమునకును, కోపమునకును మేరయేలేదు.

ఆ సమయమున నాతని స్నేహితులిదే మంచి తరుణమని తమకు విరోధియు రాజునకు జనక తుల్యుఁడునునగు మంత్రిపై నపరాధమును ద్రిప్పఁదలచి ప్రభూ! నిన్నెప్పుడును ఇది మంచిది ఇది చెడ్డదని యాక్షేపించు ముదుసలి మంత్రియే ఆమెను తప్పించెనని కొండెములు చెప్పిరి. వారి మాటలు వినినదే తడువుగ నృపగుప్తుఁడు మితిలేని క్రోధముతో వృద్ధ మంత్రి యగు జనార్దనుని బంధించి తీసికొని వండని సేవకులతో నెప్పి, తన పడక గదిలోనికి బోయెను.

ఆతని వెనువెంట నెవరో నడచుచున్న చప్పుడు విన వచ్చెను. వెనుకకుఁ దిరిగిచూడగ నతని వ్రేలిపై నుంగరమిడిన మాంత్రికుఁ డతని యెదుట దోతెంచెను. ఆతని కన్నులు కోపమున నెఱ్ఱబాఱియుండెను. ఆతఁడు రాజు వ్రేలిలోని యుంగరము నూడఁబెరికి, "అయ్యా! మీ తండ్రికి నేను నిన్ను సుగుణవంతునిగఁ జేయుదునని మాట యిచ్చితిని. ఈ యుంగర మప్పుడప్పుడు నీ నడవడి దిద్దుకొనుమని తెలుపు చున్నను నీవు గమనించక దుర్మార్గుఁడవై చరించు చుంటివి. నీకు తగుదండన విధింపమి నీవు చక్కఁబడునట్లులేదు. నీకున్న

కోసమునకు దగినట్లు సింహపు శరీరమును, నీకుఁ గల మాంసాశన యుక్తమగునట్టుల తోడేలు ముఖమును, వృద్ధ మంత్రిని దండింప బూనిన నీ కొంచెపుతనమునకు దగినట్లు పామునాలుకయును, నీ మదాంధత్వమునకు సరియగు నట్టు లెద్దుకొమ్ములును గల వికృత స్వరూపమును బొందుదువు గాక" యని చెప్పి వెడలి పోయెను.

ఉపగుప్తుఁడు తన శరీరమును జూచుకొనగా మాంత్రికుఁడు చెప్పినట్టుల అసహ్యకరముగను, భయంకరముగను నుండెను. అంతియకాక రాచనగరునందు సహితములేక గొప్ప యరణ్యమధ్యమున తా నున్నట్లు కనుగొనెను. తన దుర్మార్గపుజేష్టలన్నిటిని తలఁచికొని మిగుల దుఃఖించెను. ఆ విచిత్రమృగస్వరూపు డట్లు విచారించుచుండఁ గొందఱు వేటకాండ్రు చూచి ఇది యొక వింత మృగము. దీనిని పట్టణమునకు గొనిపోయి యూరేగించిన కొంత డబ్బు రాఁగలదని తలఁచి గొలుసులచే నా మృగరూపమునున్న రాజకుమారుని దీసికొని పట్టణము లోనికి వచ్చిరి.

పట్టణ మెల్లెడల శృంగారింపఁబడియుండుటచే నా వేటకాండ్రు కొందఱిని "పుర మలంకరించుటకుఁ గతంబేమని" యడిగిరి ? అందులకొకఁడు వారితో "అయ్యలారా ! ఈ పురము పరిపాలించుచుండిన యుపగుప్తుఁడను రాజు మిగుల క్రూరుఁడు. అతని పరిపాలనమున జనులు చాల బాధలనుభవించిరి. ఉన్నట్లుండి యొకనాఁడారా జెవరికిం దెలియక అదృ

శ్యుఁడయ్యె. ఆతని దుష్టస్నేహితులు రాజ్యముకొరకు పెనుగు లాడుచుండ ప్రజలందఱుజేరి వారిని సఱిమివైచి వృద్ధమంత్రిని సింహాసనాసీనుని గావింపఁబోవుచున్నారు. అదియే స్వరూపమలం కరించుటకుఁ గారణ" మని చెప్పి వెడలిపోయెను.

ఆ మాటలను వినుచున్న వింతమృగము జరిగిన సంతయు విని హుమ్మని హుంకరించెను. మృగయలామృగము హుంకరించుట కర్థము గ్రహింపఁజాలక రెండుకొరడా దెబ్బలనిచ్చిరి. గర్వమునకును చెడునడవడికిని రాజగిన ఫలితము నన్వింప నెవరితరము? ఉంగరము బాధించుచున్నప్పుడే సన్మార్గమునకు దిరిగియున్నచో నింత ముప్పువాటిల్లియుండదుగదా!

వేఁటకాండ్రా దినము తమకు రాజసభయందు నిట్టి మృగమును జూపిన బహుమాన మధికముగ దొరకఁగలదని యా మృగమును రాజసభకుఁ దీసికొనిపోయిరి.

అచ్చట వృద్ధమంత్రి యగు జనార్దనుఁడు సింహాసన మధిష్ఠింపక తన పూర్వపుటాసనముపైననే గూర్చుండి ప్రజలనందఱఁగలయఁజూచి "ఓ! మహాజనులారా! మీ రందఱు నన్ను రాజ్యాభిషిక్తుఁజేయఁజూచినందులకు మిగులఁ గృతజ్ఞుఁడను. కాని మనరాజగు సుపగుప్తుఁ డింకను సురక్షితముగ నున్నాడని తెలియవచ్చెడిని. అతఁడు నేఁడుగాకున్నను శ్రేష్ఠనను మంచి నడవడిగలిగి మరలరాఁగలఁడని నమ్ముచున్నాఁడను. సర్వేశ్వరుం డతని ననుగ్రహించుఁగాక!

ఈ సింహాసనము—ఈ రాజ్యము—ఈ భవనము—ఈ ప్రజా

సమూహము—వెయ్యేల తుదకు నేనుగూడ—వారికి జేరిన వారమే. వారి పక్షమును మీయాజ్ఞ ననుసరించి యీ రాజ్య కార్యములఁ జక్కఁబెట్టుచు సకల శుభాగమనమునకై వేచి యుండెన." నని వచించెను. ఆపలుకుల కా మృగరూపధారి యగు రాకుమారుఁడు విని మంత్రియొక్క సుగుణములకుఁ జాల సంతసించి తాను రాజుగనున్నప్పు డతనికిఁ జేసిన కీడుఁదలచి మిగులఁ జింతించెను.

మృగయులా మృగమును దా మితర మృగములు పెంచు చోటనున్న నొక బోనులోఁ బెట్టఁ బెంచుచుండిరి. అట్టియెడ నొకనాఁ డొక పులి తన బోనులోనుండి విడిపించుకొని నిద్రించు చున్న తనయజమానుని పైకుఱికెను. ఆతఁడును నిద్రమేల్కాంచి ఆచాలు మొనముతో బోరాడుచుండెను. అప్పుడు బోనులో నున్న వింతమృగము, ఇప్పుడైనను పరులకు సహాయముచేసిన బాగుగనుండునుగదా! అని అనుకొనెను. అట్లనుకొనుచుండ గనే బోనుకమ్ములు తమయంతటనే యూడిపడిపోయెను. అట్లు బోనుకమ్ములూడిపడిపోవగనే, ఆ వింతమృగ మొకదూఁకున వ్యాఘ్రముపైఁబడి తన శృంగములతోఁ జీల్చి చంపెను. ఆసమయముననే "మంచి నడవడి ఫలితములేకుండఁ బోఁజాల దని యెవరో చెప్పుచున్నట్లు తన చెవులకు వినఁబడెను. తానున్నట్టుండి యొక చిన్న చక్కఁగ మాఱిపోయెను.

ఆ వింతమృగ మట్లు మారిపోవుటను జూచిన వేఁటరి యాశ్చర్యమునకు మేరయే లేదు. వింతమృగపు విపరీతపు

టాకారముపోయి వేపిరూపము వచ్చినందులకు రాజకుమారుని సంతోషమునకు మితిలేదు. మృగయుండా చిన్న కుక్కను తన గృహమునకుం దీసికొనిపోయి యది చిన్నదిగనేయున్న యెడలం జాల బాగుగనుండునను తలంపున దానికి కొంచెముగ నాహారమిచ్చుచుండెను. ఒకనాండా జాగిలము తన కిచ్చిన రొట్టెముక్కను నోటం గఱచుకొని యింటివెనుకనున్న వనములోనికిం బోయి తిందమని పోయెను.

అప్పుడు నదివఱకే యొక కుక్క యాహారము లేక మలమల మాడుచుండుటం జూచి తన కాఁకలి వేయుచున్నను సహించి తన రొట్టెముక్క నా శ్వానమున కొసంగెను. ఆ సమయమున నెచ్చటనుండియో "మంచి కార్యము నున్ననఁబడయకపోదు." అని యెవరో చెప్పుచున్నట్లు వినఁబడెను. అప్పుడా చిన్న కుక్క యున్నట్టుండి యొక పావురముగా మారెను.

ఆ రాజకుమారుఁ డగు పావురము తన మార్పునకుఁ జాల సంతోసించి ఇంద్రాణికి చాలినంత అపకారము చేసితిమిగదా, ఆమె యెచ్చటనున్నదో కనుఁగొని మన్ననవేఁడుకొనవలెనని, ఱివ్వున నెగిరిపోయెను.

ఆ పావుర మట్లు చాల దూరము కొండలనక కానలనక దాటి పోగాపోగా, నొక గుహయొద్ద నొక ఋషియు, నతనికి పరిచర్య జేయుచున్న యింద్రాణియుఁ గంటఁబడిరి. ఆ పక్షి ఇంద్రాణిని గాంచఁగలిగినందులకై మిగుల సంతసమంది యామె

భుజముపై వ్రాలి మన్నింపు మని వేడునట్లు తన ముక్కుతో పలుమారు ఆమె వస్త్రమును మెల్లనఁ బొడుచుచుండెను. ఇంద్రాణియు నింతమంచి పావురము నాకు దొరకెఁగదా యని దాని మేను తన హస్తముతో దువ్వుచు ముద్దిడుకొనెను. ఎదుటఁ గూర్చుండియున్న ముని యుపగుప్తుని వింతమృగముగ మార్చిన మంత్రివాదిగ మారిన పావురము నుపగుప్తునిగమార్చి వైచి ఆతనితో నిట్లనియె. "బిడ్డా! నీ మేలుకొఱకే నిన్నిన్ని యిడుములపాలు చేసితి! ఇంద్రాణిని చెఱనుండి తప్పించితిని. నీ కిప్పుడు మంచి నడవడి పట్టుపడినది. కావున నింద్రాణి నా యాజ్ఞచొప్పున నిన్ను వివాహమాడఁగలదు. అని దీవించి వారిరువుర జనకునిని చెంతకుఁ దీసికొనిపోయి రాజకుమారుని సుగుణములఁగూర్చి ముచ్చటించెను. వృద్ధమంత్రియు రాజకుమారుని కౌఁగిలించుకొని కుశల ప్రశ్నల నడిగి శుభలగ్నమునఁ బట్టముగట్టి యింద్రాణిని రాణిగఁ జేసెను.

దైవమాయ

తే. ఎవ్వనికి నిజ్జగంబున ♦ నెంతఫలము
దైవకృతమగు నదెపొందు ♦ దప్పకతని
గారణముగాను పెనుఁబ్రాపు ♦ ఘనునిఁజేరు
చాతకమువాతఁ బడునల్ప ♦ జలకణములు.

మాధవుని మాయ నెఱుఁగుట బహు కష్టము. మానవుఁడు తలఁచున దొకటియైన నాతఁడు తలఁచునది మఱి యొకటి. అతని యుద్దేశముల నెఱిఁగి నడుచుట మిక్కిలి మంచిది. అయిన నతనిసృష్టి రహస్యములను, ఇచ్చను నెఱుఁగుట కష్టము. నవ నవలాడు నందివర్ధన పుష్పమొక నిముషములో వాడి నశించుచుండ నరికినకొలఁది నాగజెముడెందులకుఁ బెరుఁగవలయు? మున్కుచు మూల్గుచున్న ముసలి గొట్టుమూలఁబడియుండ ముద్దులొల్కు మూడేండ్ల బాలుఁడు మడియుటకుఁ గారణమేమి? భయంకర భుజగములు భువిని బాగుపడుచుండ పంచవన్నెల రామచిలుక మృగయునిచేఁ బట్టువడు టెందులకు? ఇట్లెన్నో, తల గొట్టుకొనినను మన కర్థముగా నట్టివిగలవు.

మఱ్ఱిచెట్టున ముత్తెములట్లు చిన్నకాయలు దగిలించి గుమ్మడికిగంపెడంతకాయల నెందులకు నంటఁగట్ట వలయునని దేవు

నాక్షేపించు ధీరులున్నారుగాని, గొప్ప వృక్షమగు నామఱ్ఱికి గుమ్మడికాయలు తగిలించియుండిన చెట్టునీడను జేరు బాటసారిపైఁ బండినకాయ పడుటతో నతని తల పగులునని గ్రహించు కుశాగ్ర బుద్ధులేరి? మనకర్థమయినను సరే కాకున్నను సరే దేవుఁడు చేయునది చేయుచునే యుండును. అతనికి విరుద్ధముగ నెవరును బోఁజాలరు.

మూషిక సంహారము కొరకు కలుఁగులోనికిఁ జొచ్చి క్రూర సర్పముచే, జచ్చుచుండుటలేదా? యజమానునని పెండ్లికిఁబోయి విందు లారగింపవలెనని కోట్లలువేయు లేకివాఁడు బస్సులోనుండి బోర్లబడి యమసదనమున విందు గుడువ బోవుట? భోగ మనుభవింప బోంబాయిబోయి బొల్లి బూసరతోఁ జావనేల. అన్నియు దైవేచ్ఛప్రకారము జరుగక మానవు.

దైవ మననుకూలింపనప్పుడు దారపు బొంకముఁగూడ నొరలి పోవలసినదే! ఈవిషయము తెలిసియు మనుజులూరకుండుటలేదు. తాననుకొనిన కార్యము పూర్తిగ నెఱవేర్చవలెనని, ఒకటే యోచన, ఒకటే పరుగు, ఒకటే లంపట—కాని ప్రయత్నము పురుషలక్షణము ఫలితము పరమాత్మునిదని యనుకొనుట లేదే! సృష్టిలో మేటివస్తువగు సూర్యునే కన్నులఁదెఱచి చూడలేని మనము కోమలమగు గులాబిని వాడకుండ నొక్క నిముసముగూడఁ జేతబెట్టుకొనఁజాలని మనము-పండిన ఫలమును గొన్ని దినములైనఁ గుళ్ళకుండఁ బెట్టుకొనలేని మనము, ఎదుటి

వానినవ్వు సహేతుకమో అహేతుకమో యెఱుఁగలేని మనము, ఆభగవాను నభిప్రాయ మెట్లెఱుఁగఁగలము ?

మానవు డన్నిటిని తానే చేయుచున్నాననియుఁ జేయించుచున్నాననియు భ్రమపడుచున్నాఁడుగాని నిశ్చయముగ దైవాభీష్టమునకు విరుద్ధముగఁ జేయగలుగునా ! సృష్టించినవాఁడినే మఱచినపుడు కార్యములు తానే చేయుచున్నాననుటొక గొప్పయా ! గాలివిమానమున గాల్ దేశమునకుఁ బోవలెనని కాసంతదూరముననే తలక్రిందుగఁబడి చచ్చుటలేదా! వైద్యులరగంటలోఁ జచ్చునని సెలవిచ్చిన రోగి మరల ముప్పది సంవత్సరములు బ్రతికియుండుటలేదా! కడుపునిండుగఁ బట్టించవలెనని యానుముంజఱఁ గూర్చుండి యొక్క ముద్దతోనే గిక్కురుమనకుండఁ జచ్చినవారులేరా! కావునఁ బ్రతి మానవుఁడు దైవమునందు నమ్మకముంచి కార్యములు చేయవలెను గాని సర్వమునకుఁ దానే కర్తనని యనుకొనుట గొప్పతప్పు. ఇందుల కొక యుదాహరణము గలదు.

దక్షిణ హిందూదేశమున పురాతనగ్రామములలో గుఱ్ఱముకొండ యొకటి. ఇచ్చట నొక పెద్ద కొండయు దాని సమీపముననే కొన్ని చిన్న గుట్టలును గలవు. పెద్దదగు కొండపై నబాబు గట్టించిన కొన్ని కోటలును, కొన్ని మందిరములు నున్నవి. ఈ కొండపేరనే యచ్చటనుండు గ్రామము గుఱ్ఱముకొండ యని పిలువఁబడుచున్నది. అచ్చటి వింతకట్ట

డనులఁ జూచుటకొఱకై చాల దూరమునుండి జనులు వచ్చుచుందురు. అయ్యది నవాబుల యధీనముగాక మున్నా గ్రామమును దాని పరిసరప్రదేశములను ఉదయసింహుఁడను రాజు పాలించుచుండెను. ఆ ఱేనికి భీమసింహ, ప్రతాపసింహ, రామసింహు లని ముగ్గురు కుమారు లుండిరి.

ఒకనాఁ డుదయసింహుఁడు తన కుమారుల రావించి "బిడ్డలారా! మీరు మువ్వురును రాత్రి పరుండినప్పుడు వారివారికి వచ్చు కల లెట్టివో నాకు రేపటి యుదయమున నెఱిఁగింపుఁడు మఱువకుఁడు" అని చెప్పెను.

మఱునాఁడు రేపకడ తనయులు మువ్వురు తండ్రిని సమీపించిరి. ఉదయసింహుఁడును పుత్రవాత్సల్యమున వారి నందఱఁ గౌఁగిలించి జ్యేష్ఠకుమారుఁడగు భీమసింహునిఁ జూచి, "కుమారా! రాత్రి నీ వెట్టి కల గంటి"వనియెను. ఆతఁడు తండ్రితో! "జనకా! మీ యనంతరము మీ సింహాసనముపై నేను గూర్చుండినట్లు కలగంటి" నని క్రీగంట దండ్రినిఁ జూచుచుఁ జెప్పెను. అందులకు రాజు, "ఇందేమి యతిశయమున్నది? నీవు పెద్దవాడవగుటచే సింహాసనార్హుఁడవేగదా" అని "ప్రతాపసింహా నీవేమి స్వప్నముగంటి" వని తన రెండవ పుత్రుని ప్రశ్నించెను. ప్రతాపసింహుఁడు "బాబయ్యా! నేనీ దేశమున గొప్ప ప్రముఖుఁడనయినట్లు స్వప్నముగాంచితి" నని బదులిడెను. రాజును "నీవు రాకు

మాఱుడవగుటచే నీవప్రజలలో మేటివగుట నైజమేగదా," యనుచుఁ గనిష్ఠపుత్త్రుఁ డగు రామసింహుని దగ్గరకుఁ బిలిచి, "పట్టీ! నీ కల తెఱం గెట్టిది?" అని ప్రశ్నించెను. అతఁ డంమ లకు "నాయనా! ఉన్న దున్నట్లు చెప్పెదను కోపింపకుము. నే నందఱికన్న గొప్పవాఁడ నయినట్లును, నేను చేయి కడుగ నుద్దేశించిన వెంటనే మా అన్నలు నీరు దెచ్చుటకుఁ బరుగెత్తి నట్లును, మా జనని చేయి తుడుచుకొనుటకు పొడిబట్టఁ బట్టు కొని యుండి సఖులను జనకు లగు తాము నా హస్తముపై నీరు పోయుచున్నటులను కలగంటి" ననియెను.

ఆ మాటలు వినినంతనే రాజున కెడలేని కోపము వచ్చెను. అట్టి కల గనుటకు బాలుని లోపము కాదనియు భగవంతు నిష్టప్రకారము కలగనెననియుఁ దెలియక, "ఏమిరా! మమ్మం దఱ నీ సేవకులుగఁ జేసికొంటివా! ఔరా! నీ మదాంధత! కానిమ్ము! నిన్నందఱి కాలు చేతులకు నీళ్లిచ్చులాగునఁ జేసెద నుండు" మని యొక సేవకుని బిలిచి వీని నొక యడవి లో విడిచి రమ్మని చెప్పి, పాప మా పసిబాలుని మెడఁ బట్టి గెంటివైచెను. ఆ రాజసేవకుఁడు రామసింహునాపురికి దూర మున నున్న యొక గుట్టలో విడిచి యా వృత్తాంతమును రాజున కెఱుక పఱచెను.

రామసింహుఁ డనాథబాలకునివలె నా కొండలలోఁ దిరు గుచుఁ బోవుచుండ నచ్చట నొక గుహ యగపడెను. అతఁ

డధైర్యముఁ గొంచక యా గవిలోనికిఁ బోయెను. అచ్చట నొక పాత్రలో కొంచె మాహార ముండెను. తా నాఁకలిగొని యున్నందున నాహారము నంతయు భుజించి యందే నిద్రించెను. అప్పుడు కొంతయో సేపు నిద్రింపక మునుపే యేదో పాదముల చప్పుడు వినవచ్చుటచే దిగ్గున మేల్కాంచి చూడగా నా గుహాలోనికిఁ గొన్ని మేఁకలును, అన్నిటికన్న వెనుక నొక పెద్దమేఁకపై నొక యంధుఁడు గూర్చుండి లోనికి వచ్చెను.

ఆ గ్రుడ్డి యా మేఁకపై నుండి దిగి యచ్చట నున్న యాహారపాత్రము రిక్తమై యని తేలికగ నుండుటచే నందు భోజనము లేదని గ్రహించి, యెవరో! యాహారము నంతయుఁ దిని వైచిరి, వారిని నా కన్నులఁ బడినచో చంపక విడుతునా యని యా గవి యంతయుఁ బ్రతిధ్వనించునట్టుల బొబ్బరించెను. వాని సింహనాదము విని యప్పుడు తనది కాని వస్తువు నితరుల యనుజ్ఞ లేక భుజించిన తప్పు దెలిసెను. విశేష క్షుద్బాధచేఁ బీడితుఁడై యున్నందున నతనికి భోజనము నారగించినపుడు దెలియక పోయెను. కావున నా చిఱుతఁడా యంధుని సమీపించి “అయ్యా! నా తప్పు క్షమింపుము. నే నొక దిక్కులేని బాలుకుఁడను. విశేషముగ నాఁకలివేయుటచే తమ యుత్తరవు లేక భుజించిన నేరమును మన్నింతువుగాక” అనియెను. అందుల కా గ్రుడ్డివాఁడు “సరియే! నీవు సత్యము చెప్పినందువలన నిన్ను మన్నించితిని. నీవు నాకు వండిపెట్టుచుండు” మని చెప్పెను.

ఆదినమునుండియు రామసింహుఁడు కొండగోఁకరిగ నుండ, గ్రుడ్డియజమానుఁడు తన మేఁకల మేపుకొనుటకై పోవుచుండెను. ఇట్లు పదిసంవత్సరము లెప్పుడో ఱెక్కలు గట్టుకొని యెగిరిపోయెను. రామసింహుఁ డొకనాఁడు యజమానుని సమీపించి, అయ్యా! తాము వృద్ధులైతిరి. ఇంకను మీరు బైట బోవు టంతగా మంచిదిగాదు. తా మింట నుండుఁడు, నే నీ మేఁకలఁ గాయఁ బోయెద ననియె. అందుల కా వృద్ధుఁడు! "రామసింహా! కానిమ్ము ఱేపటినుండియుఁ బెద్దమేఁకపై నెక్కి మిగిలిన మేఁకల నడవికిఁ దోలుకొనిపొమ్ము. అయిన నొకమాట, నీవు మేఁకల మేపుటకు దక్షిణపుఁ బ్రక్కనున్న కొండకుఁ దప్ప మిగిలిన యన్ని కొండలకుఁ బొమ్ము. జాగ్రత్త, నా మాటయందు లక్ష్య ముండనిమ్ము" అనియెను.

రామసింహున కిప్పు డిరువదేండ్లు. దక్షిణపుఁ గొండలో పెరిఁగిన గడ్డి యుండియుఁ దన యజమానుఁ డచ్చటికిఁ బోవల దని నిషేధించుటకుఁ గారణ మేమో యెఱుఁగవలయునని తా నా మృగము లన్నిటి నొకనాఁడు దక్షిణపుగుట్టకే తోలుకొనిపోయెను. మేఁక లన్నియు నానందముగ మేయుచుండెను. రామసింహుఁ డొక చెట్టుక్రిందఁ గూర్చుండి ప్రకృతిసౌందర్యమునుఁ జూచుచు నానందించుచుండెను. సుమా రిట్లొక గంట యయినదో లేదో పది పండ్రెండుగురు వికారాకారు లచ్చటి



ఆ గంటలు యాయినవో లేవో నది పంద్రెండుగురు పొట్టివాండ్రు ఎక్కడినుంచియో వచ్చి యతనిచుట్టు ముట్టిరి.

నుంచియో వచ్చి యతని చుట్టు ముట్టిరి. వారిలో నొకనిచేత పట్టాకా మండెను. వారినిం జూచినంతనే రామసింహునకు నవ్వు వచ్చెను. ఎందుకనగ వారిలో నొక్కడును రెండున్నర యడుగు

కన్న పొడవు లేఁడు. వారు ధరించిన యుడుపులు గూడ మిక్కిలి నవ్వు పుట్టించునవిగ నుండెను.

వారందఱు రామసింహుని చుట్టుకొన్నవాఁడుచుఁ "కన్నుల బెత్తికి వేయుఁడు, వీని యజమానుని కన్నుల నూడఁబెఱికియు వీఁడిచ్చటికి బెదరులేక వచ్చెనుగదా!" అని యఱచుచుండిరి. అప్పుడతఁడు వారితో నిట్లనియె!" అయ్యలారా! నాకన్ను లందు మీకంత ప్రీతి గలదేని దీసికొనుఁడు. నేను వలదనుట లేదు. మీరు చేయలేని కార్యమేదియు నుండదు. మీరీచెట్టు కొమ్మనెగిరి దాటగలిగితిరేని నానయనముల మీసొత్తుగ భావింపుఁడు లేకున్న నన్ను బాధింపక విడిచిపెట్టుడనియె. అందులకు వారు సమ్మతించిరి. వారిలో పెద్దవాఁడు కొమ్మను దాటుటకు నెగిరెను గాని యాశాఖయందు వాని వస్త్రములు దగుల్కొనుటచేఁ గ్రిందికి వ్రేలాడుచు నన్ను విడిపింపుఁడు. లేకున్నఁ గ్రిందఁబడి చచ్చెదనని యేడ్వఁజొచ్చెను. మిగిలిన వారు మిగుల పొట్టివారగుటచే వానిని విడిపింపలేక రామసింహుని సహాయము గోరిరి.

అతఁడు "కన్నులు పోయిన నేన యజమానునికిఁ గన్నుల నిచ్చిన వ్రేలాడు వానిని విడిపించెద" ననియె. అందులకు వారొక మూలిక నిచ్చి దాని రసమును కన్నులలో పోసినఁ గన్నులు వచ్చుననిరి. రామసింహుఁడా మూలికను భద్రముగ దాఁచుకొని కొమ్మకుఁ దగుల్కొనిన వానిని విడిపించి మేఁకలతో గుహనుఁ జేరెను.

వృద్ధునికి రామసింహుఁడు తెచ్చిన మూలిక సహాయమునఁ గన్నులు వచ్చెనుగాని అందుల కతఁడెట్టి సంతృప్తియు నగపఱచక నాఁడు మొదలు తానే మేఁకల మేఁపుటకుఁ బోవుననియు, నచ్చట నున్న కొండమీఁది గుహలలోనికిఁ బోవచ్చునుఁ గాని తొమ్మిదవ గవిలోనికిఁ బోరాదనియుఁ జెప్పి వెడలి పోయెను.

తొమ్మిదవ గుహ నెందులకుఁ జూడవలదని వృద్ధుఁడు చెప్పెనో యది తెలిసికొనవలెనని రామసింహుఁడు సంకల్పించుకొనియెను. ఆ గుహలోనికి బోఁగా నందొక బంగారు వన్నెగల మేఁక యొక్కటియు, సువర్ణపు జీనియు నుండెను. రామసింహుఁడా మేఁకపై జీనుంచి దానిపై నెక్కి దాని తీయుటకై యుండు వృద్ధుని మేఁకలుఁ దోలుకొని గుహకు వచ్చి రామసింహుఁడు తేలుచు నుండుటఁ జూచి "ఛీ ఛీ! నా గుట్టము నంతయుఁ జెఱిచితివా! నిన్నుఁ జంపివేయుదు" నని పరుగెత్తి వచ్చుచుండెను. రామసింహుఁడు గుఱ్ఱమును బరుగెత్తించెను. వృద్ధుఁడును గన్నులు వచ్చిన దానియని యెంచక తిట్టుచుఁ గని గోలుమున నరసిని నాదేశించి యొక కఱ్ఱ నెత్తుకొని వెంబడించుచుండెను. సర్వోత్కృష్టుఁడు చాతనిఁ గృతజ్ఞుఁడనుకొనెను, వృద్ధుఁడు పరుగెత్తుచుండి యొక పెద్ద రాతిమీఁది నుండి క్రిందఁ బడి మృతుఁడయ్యెను.

రామసింహుఁడు బంగారు మేఁకను ధరించి బంగారు జీనిఁ గట్టిన మేఁకమీఁది యెక్కి పోవుచుండఁ జూపరుల

కతఁడొక దివ్యపురుషుని వలె నగపడు చుండెను.

అతఁడు తన తండ్రియగు నమరసింహుని పురము ప్రవేశించెను. రాజును నతని పుత్రులు నా నూతనపురుషుఁ డెవఁడో గొప్ప చక్రవర్తిగ నుండనోపునని యాతని నెదుర్కొని తమ నగరులోనికి దోడ్కొనిపోయిరి. తగిన యాసనముపైఁ గూర్చుండఁబెట్టిరి. కుమారుఁడు భీమసింగు సువర్ణకలశమున నీరములు దెచ్చి రామసింగు చేతులపైఁ బోయ నమరసింహు డతని చేతులఁగడిగి ప్రక్కను చేతులు తుడుచుకొనుటకు తుండుగుడ్డ పట్టుకొనియుండిన రాణిగారినుండి యావస్త్రమును దీసికొని తడిచేతులఁ దుడుచుటకు సిద్ధపడుచుండెను.

పాప మతనికిఁ బదిసంవత్సరములకు మునుపు పోయిన తన కుమారుఁ డతడని యెట్లు తెలియును? రామసింహుఁడు తండ్రి తన కేలు దుడుచుచుండఁ ఫక్కుమని నవ్వెను. అందుల కమరసింహుఁడు నివ్వెఱపడి, మహాశయా! తాము నవ్వుటకుఁ గారణంబేమని యడిగెను.

రామసింహుఁడు తా నెవ్వఁడైనదియు, తన కల యెట్లు నిజమైనదియు విశదీకరించెను. అమరసింహుడు తనపుత్రుఁడు మరల దొరకినందులకు సంతసించుచు, దైవేచ్ఛ యనుకూలింపక మానవుని ప్రయత్న మెప్పటికిని కొనసాగదని గ్రహింపఁ గలిగెను.

స్నేహము

సీ. [illegible] [illegible] [illegible] కవిచు
[illegible] [illegible] [illegible] షించు [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] నిచ్చు
[illegible] [illegible] [illegible] గుమండు.

స్నేహము పాత్రమెఱిఁగి చేయవలయును. అర్హులుగాకున్నఁ గొన్ని సమయములందు స్నేహము లభ్యమగుట కూడఁ గలదు. [illegible] [illegible] మిత్రులవలనఁ గలుగు లాభమున కన్న [illegible] లేదు. ఆదినుండియు భారతమాత శ్రేష్ఠులగు మిత్రుల [illegible] వెనుదీసినది కాదు. సుగ్రీవుఁడు తన ప్రాణములఁ దృణముగ నెంచి శ్రీరామచంద్రునికి సీతనుఁ దెచ్చియిచ్చుటయందుఁ దోడ్పడుట నెయ్యమే కారణముగదా.

నేను [illegible] సద్భావము గలిగినందులకు మిగుల గర్వించుచుంటిని. [illegible] [illegible] నా నెయ్యము గూడ [illegible] [illegible]. సహించువాఁడు నేస్తుఁడు, చాటు [illegible] [illegible], (షేక్ స్పియరు) కరచాలనము [illegible] స్నేహితుఁడు, [illegible] గిలించువాఁడు పొత్తుకాఁడు, [illegible] [illegible] [illegible], సిగరెట్టుఁగాల్చనిచ్చువాఁడు [illegible], [illegible] చేయువాఁడు మిత్రుఁడు. వ్యర్థములుపల్కు వాఁ [illegible]. సుస్నేహము సువర్ణ ఘటమువంటిది.

బంగారుకుండ దొరకుట దుర్లభము. అది యేమాటుపాటున బగిలినను దాని నతికించుకొనవచ్చును. మానవుఁడు మఱి యొకని సహవాసముఁ గోరినపుడు పగిలి సబ్బలగు మట్టికుండ వంటి స్నేహము తగదని గుర్తెఱుఁగ వలెను.

రైలుబండిస్నేహమను నొక నూతన విచిత్రస్నేహము కాలమున బయలుదేఱినది. రైలుపెట్టెలోనెక్కి కూర్చుండినదె ప్రక్కనున్నవారిని "ఏమండీ! ఎచ్చట తాము రైలెక్కుట, ఎచ్చట దిగుట, అని రెండు మూఁడుపోఁఘ్రాణవచనములువదలి, అయ్యా ఒక చిటికె పొడుము నిచ్చెదరా! ఒక సిగరెట్టు ముక్క నివ్వఁబడవేయుదురా యని యేదియో యొకటి యాతనియొద్దనుండి యూడఁబెఱికి, తమకు సెలవెంతకు? మిమ్ముల నెప్పుడో చూచినట్లున్నదే! అను నిత్యానువాక్యపరంపరల రైలుప్రయాణపు తుదివఱకు జరిపి, దిగిపోవునప్పుడు, ఏమండీ! జ్ఞాపకముండవలెను! మన స్నేహము మఱవఁదగినదికాదు, తామప్పుడప్పుడు జాబులు తప్పక వ్రాయుచుండవలెను. మాగృహమున కొకపర్యాయము తాము దయచేయవలెనని వందనము లాచరించుకొనిపోవుచున్నారు గాని మరల జాబులు వ్రాసికొనుటకు వారొకరికొకరు వారి నామధేయము లడిగియుండినఁగదా! వీరు రైలు దిగినవెంటనే వారిమాటయే జ్ఞప్తియుండదు.

ఇట్టి స్నేహముగూడ నీకాలమున గొప్పదిగ నెన్నఁబడుచున్నది. స్నేహమనునది యింతటి తేలికవస్తువుగాదు.

[illegible] నెన్ని గుణములు [illegible]దే ! [illegible] ప్రాణము [illegible]వలసియుండుననుట [illegible] బళీ యని [illegible] గాని మిత్రుండు [illegible]ప్పుడు ముగ [illegible] నుండి వాడు [illegible]సంతనే “[illegible]” అను [illegible]పు మాటలతో [illegible].

[illegible] దాన తెలసి కోరుట [illegible]. [illegible] గలియున్నట్లు [illegible] మైత్రి గలిసి [illegible]. [illegible] స్నేహము [illegible]. [illegible] నిచ్చకపు మాటలతో స్నేహము [illegible]యము వచ్చి పలువ వచ్చిన స్నేహి [illegible] చంపు [illegible] నెంచట [illegible] ! మృగములు [illegible] స్నేహమున [illegible] నిశ్వాసములు [illegible]. [illegible]నిలో నొక [illegible] గుండు [illegible] [illegible].

[illegible] హిందూదేశములోని ప్రాముఖ్యస్థలములలో నొకటి. [illegible] కొండలలో [illegible] యు[illegible]ముగాఁ [illegible] తూర్పుముఖముగ మఱికొంత ముదూర ముగ [illegible] గొంతదూరము దక్షిణముగఁ గూడఁ [illegible]లుండి [illegible]యొక చోట దక్షిణము [illegible]. ఆ ప్రదేశమున సుప్రసిద్ధమగు శాంబలు [illegible] గలదు. అందొకప్పుడు రామసింగను

కసాయి నివసించుచుండెను. అతఁడు వాడుక మేరనొక దినము మాంసవిక్రయమునకై తన యంగడినంతయు పరిశుభ్రపఱచి మాంసశకలములన్నియుఁ బైకప్పునుండి వ్రేలాడఁ దింపించి యనుపకొక్కులకుఁ దగిలించుచుండెను. ఆ సమయమున నచ్చటికొక శ్వానమరుదెంచెను.

ఆ కుక్క మిక్కిలి యందమైనదయ్యు సరియగు నాహారములేమి మిగులఁ గృశించియుండెను. అది యాకలిచేత నెక్కువ బాధఁజెంది గడగడ వడంకుచుండెను. నా కొక్క మాంసఖండమును బడవేసినా యాఁకలి మాన్పుఁడు వాయను నర్థమిచ్చుచూపుల నామాంసవిక్రయుని జూచుచుండెను. అతఁడా జాగిలముపై జాలిగొని రెండంగుళముల మాంసపు ఖండము నొకదానిని బడవేసెను. ఆ ముక్క భూమిపైఁ బడకపూర్వమే యా కుక్క కటుక్కునఁబట్టి దిగ్రమింగెను. ఆ చిత్రవైఖరి యా సూనరికిఁగొంత సంతసము గలిగించెను. కావున మరల నొక బ్రద్దను పైకెగురవైచెను. మరల నదేవిధముగ నావేపి దానిని మార్గమధ్యముననే పట్టుకొని దిగ్రమింగెను. ఇటుల నాలుగయిదుసారులు జరిగినతర్వాత నాకటిక యొక పెద్ద ముక్కను బడవైచెను. ఆపర్యాయమా మొఱుగుమొక మా మాంసమును దిగ్రమింగక నోటఁగఱచుకొని యెచ్చటకో పరుగెత్తెను.

అట్లా శ్వానము ప్రతిదినము రామసింగు సంగడికి వచ్చి కడపట వేయుచుండెడి పెద్ద ముక్కను నోటఁ గఱచుకొని

పోవుచుండెను. ఒక దినము గుంటనక్క మాంసపు ఖండము నొక్కటిని దీసికొని పోవుచున్నదో కనుంగొనవలెనను కుతూహలము మనసునకుం గలిగెను. వాడుక మేరకు విశ్వాస్ మాంసపు ముక్కను నోటం బెట్టుకొని పరుగెత్తుచుండెను. విశ్వాస్ అని రామసింగు కుక్కకిడిన ముద్దుపేరు. కుక్కను వెన్నంటి కసాయికొట్టుకుం బరుగెత్తెను. విశ్వాస్ ఆ శిథిలగృహములలోని మూలనున్న యొక పాడింటం జొరంబడెను. రామసింగు గూడ దాని వెంబడి యా గృహములోనికిం జొచ్చెను.

ఆ యింట నొక శిథిలమగు వీథియందొక మిగుల కృశాంగమై లేచుటకైనం గూడ శక్తిలేని మరియొక వేపి యుండెను. విశ్వాసా మాంసఖండమును దాని ముందటం బడవైచెను. ఆ శునకము దాని వాసన గ్రహించుచుండెనే గాని దానిని గొఱుకుటకుం బలములేమిం బ్రయత్నించలేదు. విశ్వాసా ఆ ఖండమును చిన్నచిన్న ముక్కలుగం గొఱికి తోకనాడించుచుం దానా తుండ్లను మ్రింగున ట్లభినయించుచు మరలం బడవేయుచు "ఓ! స్నేహితుఁడా యీ ముక్కలనైన దినుము. లేకున్న నేను తినివేయుదు" నని భయపెట్టుచు చెప్పుచున్నలాగునం జేష్టలొనరించుచుండెను కాని మిత్రుండగు కుక్క శక్తిలేమిం దినంజాలక పోయెను.

విశ్వాస్ యొక్క విశాలభావమునకును, ఔదార్యమునకును రెండవ జాగిలపు దుస్థితికిని రామసింగు కన్నులనీరుం

గాఁ జొచ్చెను. అతఁడు ప్రక్కయింటికిఁ బోయి యొక మృణ్మయి పాత్రయందు నీరుతెచ్చి యా యెముకలగూఁడగు కుక్కకుఁ బెట్టెను. అదియు నా నీటిని జూచినదే శోకనాదించుచు నెన్ని దినములనుండియో నీరుత్రాగని యాత్రమును జూపించుచున్నట్లు గతికి కొంచెము శక్తి వచ్చినదానివలె గన్పట్టెను. విశ్వాస్ రామసింగు తన మిత్రునికిఁ జేసిన సహాయమునకు సంతసము దెలుపుచున్నట్లాతని పాదములు నాకిసాగెను.

రామసింగు తన దుకాణములోనికి వచ్చి యచ్చట మాంస క్రయమునకు వేచియుండు వారందఱికి విశ్వాస్ యొక్క మృదు హృదయమును గూర్చియు, దానికి మిత్రుని యందుఁ గల విశ్వాసమును గూర్చియు, ముచ్చటించుచు మును పురమున నెట్టి భక్తునకు నైనను నిట్టి త్యాగబుద్ధి లేదని వక్కాణించెను.

బిడ్డలారా! రామసింగు చెప్పిన మాటలయందు దేనిని యబద్ధమున్నదా? మనుష్యులు తమకు లభించిన దానితో వెయ్యింట నొక భాగమైనను గానంతకూడ లభ్యముగాని, నిర్భాగ్యునకు, నిరాధారునకు, నిశ్శక్తునకు, నిరవలంబునకు, సహాయ్యము చేయుదురా! వారు తినుతిండి, వారనుభవించు నానందము వారిదేగదా! సర్వసౌఖ్యము లనుభవించుచుండు మానవుఁ డెప్పుడేని ముచ్చటకునైనఁ గూటికిలేని, దిక్కులేని, రోగబాధ ననుభవింపలేని వారినిగూర్చి యొక నిముసమైన

యోచించు చున్నారా ?

నాయింటియొద్ద నుండియు విశ్వాస్ యొక్క చరిత్ర మహా శాలలో ప్రసిద్ధి గాంచుచుండెను. పెక్కండ్రు గుంపులు గుంపులుగ వచ్చుచుండి హరాణమునొద్దకు మూఁగి మా గ్రామ సింహమును జూచి వెనుక దాని గుణములఁ గీర్తించు చుండిరి.

క్రొత్త సంవత్సరాలు గడచిపోయినది. ఇప్పుడు విశ్వాసముతోఁ గూడి రోగముచే బాధపడుచుండెను కుక్క. కొంచెము శక్తి వచ్చినపుడు గుమ్మముగ నొయి యంగడికి వచ్చుచుండెను. తాను మిక్కిలి ముసలి మనుష్యుఁడయినను స్వభావమున మిక్కిలి సంతోషించెను. కావున నా రెండు కుక్కలు తనగృహము నందే నివసించుటకై తగిన యేర్పాటు గావించెను. అయినను నా పాటునకు నలుస విశ్వాస్ మాత్రము పుష్టి నొందెను. కాని వాని మిత్రునకుఁ గిండపట్టలేదు.

నాయింటియొద్దను పెద్ద కానుకాసు వచ్చుటఁ బురపరిపాలన సంఘము (Municipality) మేర్పడెను. అసంఘ సభ్యులు యజమాని లేక తిరుగుచుండెడు కుక్కలనన్నిటిని బట్టి చంపుటకు నట్టెనసి యొక్క చట్టమేర్పాటు చేసిరి. నోరులేని జంతువులకైనఁ గూడ నిట్టి చట్ట మేర్పాటు చేసినందులకును భగవంతుని సృష్టిని నశింపఁ జేయుటకు మానవుడు కంకణ మీవిధముగఁ గట్టుకొని నందులకుఁ గొందఱు ప్రాజ్ఞులు చింతించిరి.

చట్టము మేరకొక దినమిద్దఱు సంఘసేవకులు కొన్ని శునకములఁ బట్టి యొకబోనువలె నుండు బండిలోవేసి త్రోసికొని పోవుచుండిరి. ఆసమయమున రామసింగు, దగ్గఱనున్న గ్రామమునకు పశువుల వ్యాపారార్థము పోయి తిరిగి గుఱ్ఱముపై వచ్చుచుండెను. అతఁడట్లు వచ్చుచుఁ గుక్కల బండి సమీపమున నిలచి "నావిశ్వాసును దాని మిత్రుఁడును నీవేగ్రహస్తులకుఁ జిక్కియుండరు గదా" యని యనుకొనుచు నాపై బెట్టె కమర్చియుండు నినుపఁ యూచలు సందునఁ దొంగి చూచెను. ఉన్నట్లుండి యాకుక్కల సమూహమునుండి కుయ్యుమని యొకవింత శబ్దము వచ్చెను. అయ్యది తన విశ్వాసునదియగు శబ్దమేయని యతఁడు నిశ్చయపఱచుకొని యాబండి త్రోయు వారిని దన కుక్కనిమ్మని అడిగెను.

కాని వారందులకు సమ్మతింపరైరి. రామసింగునకుఁ బట్టరాని కోపము వచ్చెను. తానా కుక్కను దనప్రాణము వలెఁ గంటికి ఱెప్పవలెఁ దనయాప్త మిత్రునివలెఁ గాపాడుచుండెను. కావున నతని దేహమునని కష్టము దెలియుటలేదు. ఏప్రక్క జూచినను విశ్వాసముయొక్క మురిపెంపు మోము గన్పట్టు చుండెను. రామసింగు ఆహంతకుల నిద్దఱను గ్రిందికిఁ బడద్రోసి వారితోఁ బెనఁగులాడు చుండెను. ఆవిషయము నంతయుఁ జూచుచుండిన ప్రజలందఱు విశ్వాసును ప్రేమించిన వారగుటచే నాగ్రహావేశ పరవశులై యాబండి తలుపుల నూడబెఱికి వానిలో నున్న కుక్కలన్నిటిని విడిపించిరి.

విశ్వాసమును దాని [illegible] రామసింగుతోఁ గూడ నింటికి దెచ్చి సేవించుచుండెను. కొన్ని దినములు తాళి యెట్టకే లెంతయు [illegible] బ్రతుకదని నిర్ధారింప మొదట బలహీనమగుచు జీవనము వ్రాలుచున్నదనియు నదిచూచి విశ్వాస్ వాని బాధ చూచి [illegible] గాని వార్ధక్య బెదరింపులతో భయపడుచు దానికాహార శక్తిలేని దానివలె నటించి వానికి [illegible]యు తెలిసెను. చూచితిరే! యిచ్చటఁ గూడ మాత్రము త్యాగబుద్ధి! అహా! నిజస్నేహితుండు పట్టు నటులనే దానుగు [illegible] బట్టి సరి ప్రాణములు వదలుట సహజము [illegible] గదా!

రామసింగు ప్రయాణము నారంభించి శిక్కుల మిగుల మక్కువతో సాగించుచుండెను. ఒకనాటి యుదయమున నెప్పటియట్లు యాతఁడు నిద్రనుండి లేచినచో "విశ్వాస్, విశ్వాస్" అని పిలచెను గాని విశ్వాసముగాని దాని యనుచర మృగము గాని రాలేదు. అప్పుడు శిక్కులు వెదకిరి గాని వాని జాడ గానరాదయ్యె! రామసింగు మిగుల ఖిన్నుఁడయ్యెను.

తన భాగ్యము [illegible] గానయుండు మని చెప్పి, విశ్వాస్ మరణించెనో [illegible] స్నేహితున కిచ్చుచుండిన ప్రదేశమునకుఁ బోయెను. అతఁ డూహించినటుల విశ్వాస మచ్చటనే యుండెను. ముఖమున దీనత్వముతోఁ పక్షిపాత్రపక్క మొగము ద్రిప్పి కూర్చుండి యుండెను. రామసింగు దానిని



"ఏమి విశ్వాస్! ఉన్నావా! నీ స్నేహితుండు కుశలమే గదా!"

సమీపించి "ఏమి విశ్వాస్! ఉన్నావా! నీ స్నేహితుండు కుశలమేగదా" అని దాని వీపుమీఁద దట్టుచు [illegible]లోనికి తొంగిచూచెను. రెండవ కుక్క చనిపోయి దాని శరీరము కొయ్యబారి యుండెను. విశ్వాస్ కన్నుల [illegible]నుండి నీరధార

ముగఁ బ్రవహించుచుండెను. కసాయి యచ్చట నొక చిన్న గుంటలో మృతిచెందిన కుక్క కళేబరమును బూడ్చిపెట్టి విశ్వాస్‌ను దనవెంటఁ దీసికొని వచ్చెను.

విశ్వాస్ కసాయి మునుపటివలె మాంసము నా నోటికిఁ దీసికొనిపోవుట కారంభించెను. రామసింగెంత ప్రయత్నించి నను దానిని సంతోషపెట్టి ఆహార మిడలేకపోయెను. ఎచ్చట నేని తన స్నేహితునివంటి కుక్కను విశ్వాసము జూచెనేని అచ్చటికి బరుగెత్తి యయ్యది తా ననుకొనిన మృగము కాదని తెలిసికొని విచారముతో వెనుకకు మరలుచుండెడిది. ప్రతిసమయ మునందు దాని మిత్రుండు చనిపోయిన స్థలముననే కూర్చుండి యుండెడిది. ఇరువది దినములు గడచెను. ఆఱవదిన మున యుదయమున రామసింగు తన్నుబిల్చినవలె నేమ్చు విశ్వాస్ యొక్క కళేబరమును జూచికొని వచ్చి తన యింటి వెనుకఁ బూడ్చిపెట్టెను. జను లందఱు జూచి మిక్కిలి దుఃఖించిరి. సామాన్య స్నేహితుఁడు లేక యీ నాలుగు కాళ్ల జంతు వీ ప్రపంచమునందు తన ప్రాణమును నిలుపుకొనలేకపోయెనుగదా!

సత్యము

క॥ సంధిగ్ధ భాషణంబులు
సందాన్వితము లను ద్వంద్వ ◆ సంయతార్థములన్
జెందిన మాటల నాడిన
మీదన్ప్రతిఫలంబు గలుగు ◆ నా యుగమునకే!

"సర్వ వేళలం బల్కు సత్యంబె కాని తప్పి" యని మహాత్ములు పల్కిన వాక్యమున లోప మేమున్నది? సత్యము నుడివని మానవుఁడు, సన్మార్గములలో నొకఁడుగ నెన్నఁబడఁడు. అట్టివాఁ డెన్నటికేని పరిహాసపాత్రుఁడే. కల్లలాడువాఁడు తన తగింపునకు మఱియొక్కఁడు చేరెనని సంతసించెను. యథార్థవాది బహుజనవిరోధి అనునట్లు నిజము పల్కువాఁడు ఇతరునికి, ఇది న్యాయ మని యెఱుఁగని మనుజులకుఁ జాలకసగునేమోగాని, మహాపురుషులకును దేవునికిని మిక్కిలి దగ్గఱగఁ జేరుచున్నాఁడు. ఎంతటి బుద్ధిలేని మానవుఁ డైనను దేవుని సమీపముచేర నిచ్ఛగించునే గాని చెడ్డవారికి మంచివాఁడను గాని పోనీసుగదా యని యడఁగలార్చునా? ప్రతిమనుజునికిని సత్యము పలుకనే సులయు నని యిచ్ఛ యున్నది గాని యట్లు పలుకుటవలన తాను చేసిన తప్పు విదిత మగునేమో యను భయమున నన్నిటిమో కల్ల బొల్లిమాటలచేఁ దన తప్పు నొప్పుగఁ జేయఁ బూనును గాని నిజము నిలకడమీఁద నైనఁ దెలియకపోవునా?

సహజముగా [illegible] చేయుట మానవస్వభావము. దానిని గప్పిపుచ్చి మనుష్యుడు అసత్యములు పలికి తన నేరము గొప్పదిగా జేసికొనుచున్నాడు. [illegible] పలికినంతమాత్రమున దోసమును దొలగించుకొనగలడా ? ప్రతి మనుజుడు సత్యముపలుక వలవాడని [illegible]. బాల్యమునుండి నిజమేపల్కవలెనని పెద్దలు సత్యమునే [illegible] వసుదీయకుంటిరేమని [illegible] [illegible] సహజసంభాషణముగనున్నదో యట్లే సత్యము [illegible] స్వభావసిద్ధమైపోవును. లేనిదున్నట్లు [illegible] యోచనగావలెను గాని [illegible], లేనిలేనట్లు [illegible] యోచన [illegible] !

సత్యము [illegible] విడఁబాయుటకు హరిశ్చంద్రుడు వెనుదీయలేదు [illegible], తండ్రిమాట యసత్యముగాకుండుటకుఁ [illegible] సీతాలక్ష్మణులతో నివసింపఁ [illegible] (శ్రీరామచంద్రుఁ) [illegible] వాఁడు. సత్యవాక్యపరిపాలనమునకై [illegible] పాతాళమునకుఁ ద్రొక్కఁబడిన బలి [illegible]. అట్టి సత్యసంధులు, అట్టి మహాపురుషులు [illegible] దేశమున నివసించుచు వారుచ్ఛ్వసి [illegible] పీల్చుచు వారు త్రాగిన నదులలోని నీరము [illegible] మనకు వారి సత్యసంధతలో వారి [illegible] శతాంశమైన సహస్రాంశమైన [illegible] ? లేదే ! [illegible] రాను మనము సత్యహారి

శ్చంద్రులమని, కల్లలాడుకోణంగులమని, యథార్థమెఱుగని యడిబిండలమని యనిపించుకొనుచున్నారమే! కొంచెముగూడ నసత్యమునకు జంకుటయున్నదా? కలంతలు బెట్టుటకుఁగల్ల-నవ్వులాటలకు నసత్యము-మోదమునకు బొంకు కానుకకు గల్ల-పొట్టకూటికి బొల్లు-మాటలో మతకము-చూపులో జుణుకు-మనసులోఁ దాటోటు-నడకలో నసుకు-జీవనమున జల్లి-ఇట్లు మన బ్రతుకులు దిగిపోయినవి-సత్యమునకున్నంత గౌరవము- సత్యములోనున్నంత సంతోషము- నిజములో నున్నంత నయము-మఱి దేనియందును లేదు. బొంకువారికి ప్రథమమున సంతోషమగుపడినను, తుదకు చెప్పరానిగష్టమును, దుఃఖమును ననుభవింపవలసియుండును. సత్యమువలన మొదటఁ గష్టమనిపించినను, గడపట శాశ్వతసుఖ మనుభవింపనగును. సత్యమే జయము. సత్యమే మానవునికి రక్షవంటిది. ఇందులకు నిదర్శనముగ నొక కథ గలదు.

పంజాబుదేశమున కుత్తరమునఁ గాశ్మీరమను స్వదేశరాజ్యము గలదు. ఆంగ్లేయులు పంజాబును స్వాధీనముచేసికొనకమునుపీరాజ్యమును రంజితసింగు పరిపాలించుచుండెను. అతని యనంతర మతని పుత్రుఁడు దులీపుసింగు ఇంగ్లీషువారికి యుద్ధపరిహారమునకై యొకటిన్నరకోట్ల సొమ్మును నీయవలసియుండుటచే గులాబ్ సింగను నతనికిఁ గాశ్మీరమును విక్రయించవలసినవాఁడాయెను. అప్పటినుండియు గులాబ్ వంశమువారే యీ రాజ్యమును బాలించుచున్నారు. కాశ్మీరము తూర్పు

ప్రపంచపు నందనవనము (paradise of the east) అని పిలువఁ బడుచున్నది. ప్రకృతిసౌందర్యమంతయు నా దేశముననే మునుముందు పుట్టి తదుపరి యితర సీమలకుఁ గొంచెము కొంచెముగ వ్యాపించినట్లుండును. ఇచ్చట చలి మిక్కుటమును దుర్గమయమును నగుటచే జనులు మిగుల బలిష్ఠులుగను, గష్ట జీవనమునకు వెనుదీయనివారుగను నుందురు.

ఈ దేశము వివిధములగు నింపుగొలుపులతలకును, వింత వింతవన్నెల పుష్పములకును నమితభరితములగు ఫలవృక్షము లకును మిగులఁ బ్రసిద్ధి. నదులు విశేషముగ ప్రవహించు చుండుటచే నానావాహినులపైఁ దేలియాడుచుండు తోటలు (Floating gardens) గలవు. ఇచ్చటివారు గొప్ప గొప్ప కొయ్యల సముదాయముచే నొక తెప్ప గట్టి వానిపై మన్ను కొంచెముగ పఱచి దానిపై కూరగాయలతోటలనాటి పనులలో పడయుదురు. కొయ్యతోఁ గట్టిన నా తెట్టువతోఁటలతో తేలియాడుచుందురు. వారిచ్చటచ్చట నదీతీరములనున్న పురములఁ జేరి యచ్చట ప్రజలకు నప్పుడే కోసిన శాకములను విక్రయించుచుందురు. ఈ యద్భుతమును ప్రకృతిసౌందర్యము లను జూచుటకు పాశ్చాత్యఖండవాసులుగూడ నెడ తెగక వచ్చు చుందురు. కాశ్మీరమునకు ముఖ్యపట్టణము శ్రీనగరము. ఆపట్టణము శ్రీమహారాజచక్రవర్తియగు నశోకునిచేఁ గట్టబడి యుండుటచే మిగుల పురాతనమగు పట్టణము. అందుఁ

పూర్వము శుభదత్తుఁడను నొక భాగ్యవంతుఁడుండెను. ఆతఁడు మిగుల సిరిగలవాడయ్యు లోభమునకు మాత్రము దాసుఁడయ్యెను. పాపమునకు నిధి.

శుభదత్తునికి సత్యవతి యను కుమార్తె గలదు. చిన్ననాఁటినుండియు నామెకు సత్యమన్న నెక్కుడు గౌరవము. మాణిక్యమని పేరుపెట్టిన కాకిరంగునానివలె, రామచంద్రుఁడని పేరు బెట్టుకొనిన పితృదూషకునివలె, శాంతకుమారి యని పేరు బెట్టుకొనిన కోపవతివలె, సన్నిధిశర్మయను పేరు పెట్టుకొనిన మద్దిమనుష్యునివలె గాక సత్యవతి యను పేరు శుభదత్తుని తనయకుఁ దగియుండెను. ఆమె యొక్క సత్యమునకున్న సత్కృతి మాటిమెలుగదు. అట్టి యామె సుగుణములకుఁ దగినట్లు సౌందర్యముగూడ నుండుటచే నాపురమునందున్న ధనవంతులందరు నామెను దమ కోడలినిగఁ జేసికొన నుత్సాహపడుచుండిరి.

ఆపురముననే యొక బీదకాఁపు నివసించు చుండెను. ఆతని పేరు రత్నయ్య. ఒకనాఁడతఁడు పొలమునుండి యింటికిఁ బోవుచుఁ గొన్ని వంట చెఱకుల నేఱుకొని పోయెను. ఆతని భార్య యాకట్టెల నందుకొని క్రిందఁ బెట్టఁగనే యామోపులోనుండి యొక చిన్నపాము వెలికి వచ్చెను. ఆమె యాగాలితిండిని జూచి యాహా! దేవుఁడిట్లు సర్పములకు బిడ్డల నిచ్చుచున్నాఁడు గాని నాకియ్యఁడయ్యెఁ గదా! యని చింతించు

చుండె నా బాలికయగును; "అమ్మా చింతింపకుము. నీకు బిడ్డలకై యవసరముగ నన్ను పెండ్లి చేసుకొనుము. నేను హానిచేయ" నని సహాయము సంభాషణమును బలికె. అది విని రత్నయ్య భార్య మిక్కిలి సంతోషపడెను. ఇంతటి వింత లెందును గన్నదియు. నాకును సంతానము మున్నదే యుండెనో రహస్య ముగాగియుండెను. మరియు నాకు తెలియదుగాక యని ఆవిసదారిని మిగుల సంతోషముతో భోషించుచుండ నాపడగదారియుఁ గ్రమక్రమముగఁ బెరిగి పెద్దదయ్యెను. ఒకదినమా త్రాచు రత్నయ్యను జూచి! నాయనా! నేను పెండ్లి చేసుకొనవలయును. ఈ సమీపమునందలి గ్రామములో సత్యభూపతి యను రాజున్నాడు, నాకు వివాహ మాడుటకు తనకూతు నిమ్మని. మీరు పోయి సత్యపతిని నాకిమ్మని యడిగి రండు" నిదెను. రత్నయ్య యేమియుఁ దెలియని వాడగుటచే సత్యభూపతి యింటికిఁ బోయి "అయ్యా! మీ కూతురును నా కుమారునకు నిచ్చి రాజునకు వివాహము చేయుడు" యని యడిగెను. అందుల కతఁడు నవ్వి, "మీ కుమారు డెవరు? నీకున్న బిడ్డయేమి? కానిమ్ము. నీవు నొక సిద్ధముగ నాయింటి వారయు నని "రత్నయ్యా! మాయింటి చుట్టు బంగారు పు ప్రాకారము గలుగునట్లు చేసిన చో నాకూతు నీకొడుకునకు గాక నిచ్చెద" నియెను. అతఁ డింటికిఁ బోయి జరిగిన యంతయు సంతోషముఁ బూసగ్రుచ్చినట్టుగాలు పాముకు జెప్పెను. అప్పుడు పాము రత్నయ్యతో, "అయ్యా!

అది యెంతపని ! నేను దాచుకొనుచోట నొకమూట యున్నది. దానిని విప్పిచూచిన అందొక విధమగు పొడి గలదు. దానిని నీటిలో గలిపి కొన్ని మామిడి టెంకల నానీటిలో నద్ది వారిగృహము వెనుక బూడ్చి రమ్ము” అని వాక్రుచ్చెను! రత్నయ్యయు గుమాస్తాని మాటయందు నమ్మకముంచి తాఁజెప్పినట్లుగా చేసెను. కడపటి విత్తును బూడ్చినంతలో నదివఱకు బూడ్చిన టెంకలన్నియుఁ జెట్లై బంగారు మామిడి కాయలతో నుండెను. రత్నయ్య యాశ్చర్యమును నాపలేదు. ఆసమయముననే సత్యవతి తండ్రి యచ్చటికి వచ్చి యాచిత్ర దృశ్యమును జూచుచు నిలువబడి పోయెను. అప్పుడు రత్నయ్య, “అయ్యా! మీరు చెప్పినట్లుగా చేసితిని. ఇంక నేమైన నభ్యంతరమున్నదా?” అని ప్రశ్నించెను. అందులకాతడు “ఇంక మఱియొక పని బాకీయున్నది. మాగృహ కుడ్యములును నేలయు సువర్ణమయమగునేని మీకుమారుడు మాయల్లు డగుటకు సందేహము లేదు” ని బదులిడెను. రత్నయ్య యీరెండవ సందేశమునకుఁ గుమాస్తా యేమి పలుకునో యని సంశయించుచు నింటికి వచ్చి సర్పమునకు విషయము నంతయు నెఱింగించెను. అప్పట్టు నా సర్పము, తండ్రి యగు రత్నయ్యతో “అప్పా ఈయూరి కుత్తరమున నొక పుట్టగలదు. ఆపుట్టపై నొక చెట్టుగలదు. దాని కొమ్మలు కొన్ని దెచ్చి శుభదత్తునింటి గోడలను నేలను వానితో నూడ్చు” మని

[illegible]. [illegible] తన కుమారుఁడు [illegible] చేయఁగా
శుభ్రదత్తుని [illegible] ఆ నాఁడు [illegible]మానాయెను. ఆ భాగ్య
వంతురాలు తన [illegible]యెను. గాని తన సమయమునంటచే
[illegible] సమాచారము [illegible]యుఁ
[illegible] సహాయముతో దూర
ముగ [illegible] బాధపడ్డ[illegible] నప్పుడు. సత్య
వతి [illegible] "తల్లీ! తానును సన్న్యా
[illegible]. [illegible]
[illegible]? లోకములు [illegible] సత్యవాది
యని [illegible]? మీరు సత్యమును [illegible] కొఱకు నేనా
[illegible]" యనెను. [illegible] చేయు
[illegible] లోభము [illegible] దగ్గఁగదా' యని
[illegible] యనిని [illegible] బలుచు
[illegible]. [illegible] త్రాచును
[illegible]పోయెను. ఆ [illegible]మును జూచి
[illegible] భార్యయు మిగుల భీతిజెందిరి.
సత్యవతి [illegible] బాపురు
మని [illegible]. [illegible] దుస్థితికి దానే కారణ
ముగ [illegible] శుభ్రదత్తుఁడు!

సత్యవతి మాత్రము [illegible] నేలాటి దుఃఖమును భయ
మును లేక [illegible] సత్యవాక్య పరిపాలనార్థమై తన శరీరమును



అప్పుడే యా సర్పము ఒక సుందరుఁడగు మానవుఁడుగ మారెను.

లెక్కసేయక యాపాము నెదుట నిలిచెను. అప్పుడే యాసర్పమొక సుందరుఁడగు మానవుఁడుగ మారెను. సత్యవతి సంతోషమునకు మేరయే లేదు. ఇంతకొక క్షణమునకు మునుపు పాముగానున్న నాయందగాఁడు సత్యవతిని జూచి మిగుల సం

తోషించి ఓ! కన్యకా! నీ జననిని సత్యనిందనుండి దొలఁ
గింపఁబూనిన నీ త్యాగము బహు శ్లాఘనీయము. నేను
పెషావరు పురము (Peshawar) రాజకుమారుఁడను. ఒక నాఁ
డొక మునిపుంగవుని మోము నవ్వులాట కొరకు కల్ల చెప్పి న
ందుల కా తాపసోత్తముఁడు కనుకెంపుఁజేసి తొమ్మిది సంవత్స
రములు వఱకు నీ సర్పాకారమున నుండవలెననియు సత్యవతి
యను సత్యసంధురాలి దర్శనమువలన నీరూపు పోవుననియు
శాపమిచ్చెను. ఆమునీంద్రుని వాక్య ప్రకారము నీ దర్శనముచే
నా నిజరూపము బొందగలిగెను. నిన్నుఁ దప్పక వివాహమాడె
దను గాని యిపుడు నాటిదాఁక మునిశాప ప్రకారము నవవర్షములు
పూర్తియగుటకు మూఁడుదినములు తక్కువగ నున్నది. మరల
నా సర్పరూపమును ధరించెదనని చెప్పి తాను పాముతోలువంక
జూడ దగ్గరగాని వారిద్దరును మాట్లాడుచున్నప్పుడు సత్యవతి తల్లి
తన కొమార్తెయొక్క పడకగది సందులోనుండి మురిసి మరల నటకు
పాముతోలు నెత్తుకొనిపోయి యచ్చటఁ బడియున్న పాము
కుబుస మతనికిఁ దెలియకుండ నెత్తుకొనిపోయి కాల్చి యుండు
టచే నచ్చటనది యగపడలేదు. అప్పుడా రాజకుమారుఁడు
జరిగినదానికి సంతోషించి యొక పావురపు రూపు నెత్తుకొని
తూర్పున కెగిరిపోయెను. సత్యవతి యాతఁడట్లు తన్ను విడిచి పరు
గిడి నందులకు నేడ్చుచుఁ దలిదండ్రులకుఁ గూడఁ జెప్పకుండ
నా గువ్వ పోయిన దిక్కునకుఁ బరుగెత్తుకొని పోయెను. ఆమె

యట్లెన్నిమైళ్ళు పరుగెత్తెనో యామెకే తెలియదు. అట్లు పోవుచుండఁ దోవ యందొక యందగత్తె యామె కగపడి యామెను నిలిపి యట్లు వ్యసనముఁ జెందుచు గుట్టలనక, రాలనక, చెట్లనక, పుట్టలనక పరుగెత్తు చుండుటకుఁ గారణమడిగి యామె చరిత్రమును విని మిగుల నాశ్చర్యమొంది "అమ్మా! నీ సత్యమునకు మిగుల నానంద మొందితిని. మూఁడు దినములవరకీ చెట్టుక్రిందనే యుండుము. మూఁడవదినము సాయంకాలమునకు నీ భర్తయగు యీ పావురపు వేసదారి యీ వృక్షపు గొమ్మపై వ్రాలును. అప్పుడు నీవీ యిసుక నాకపోతముపైఁ జల్లుము, నీభర్త యెప్పటియట్ల తన రూపమును బొందును. నేనీ వనదేవతనని యిసుకనిచ్చి యామె యదృశ్యయయ్యెను.

ఆ వనదేవత చెప్పినయట్లు సత్యవతి యాకలి దప్పులకోర్చి; చలిని సహించి యా వృక్షము నొద్దనే యుండెను. మూఁడవదినము సాయంకాలమున నొక పావురము యెవ్వ మనివచ్చి యా చెట్టుకొమ్మపైఁ గూర్చుండెను. ఆసమయమును గుర్తించి సత్యవతి వనదేవతను మనమునందుఁ బ్రార్థించి యిసుకను పారావతముపైఁ జల్లగనే చెట్టుపైనుండి రాజకుమారుఁడు పక్షిరూపము వదలి క్రిందికి దిగివచ్చెను.

అప్పటి యా దంపతుల యానందము మేరయే లేదు. పురుషపురపు యువరాజు సత్యవతితోఁ గూడఁ దన రాజ

దానికిఁ బోయి యామెను వివాహ మాడి శుభ్రదత్తుని కా శుభవర్తమానము చెప్పి పంపెను. చూచితిరే సత్యమున కెంత శక్తి యున్నదో! మఱియొక మాట చెప్పయ్యను అతని భార్యను రాజపుత్రుఁడు మరువక విశేష ధనమును బంపెను. ఆ ధనముతో వారు జీవితము నంతయు సుఖముగఁ గడుపఁ గలిగిరి.

ఆశ

క॥ కరచరణాద్యవయవములు
వెస ముడిఁగెన్ వళులు మొగము ♦ పై నిండారన్
శిర సెల్లఁ దెల్లఁ బాఱెను
పరిమాలిన తృష్ణ యొకఁడె ♦ తరుణత్వముఁ బూనెన్॥

ఆశ యంతములేనిది. జగత్తు సంతయు నొక త్రుటిలో మ్రింగి వేయవలయు ననునట్లు వచ్చిన మేఘము దానుదాను బలుచ నగుచున్నది. పర్వతరాజ మనఁబడు హిమాద్రిసైతము పోను పోను సన్నగిలుచున్నది. ప్రళయమువలెఁ జూపట్టి భూనభోంతరాళమునఁ దన జ్వాలలచే నొక్కటిగఁ జేయు భూతాపము క్షణక్షణమునకు క్షీణించుచున్నది. మింటికిని మంటికిని బ్రహ్మాండదీపమువలె వెలుంగు భానుని తేజము దినము గతించను గతించను సన్నవాఱుచున్నది, కాని మానవుని చిన్న హృదయమునఁ బుట్టు తృష్ణ మాత్రము తఱుఁగుటలేదు.

మానవుఁడును శతవృద్ధుఁ డగుచుండినను, అతనిలోఁ జనించు నాస మాత్రము యౌవనావస్థయందే యున్నది. అది శరీరముతోడ ముదుసలి యగుటలేదు. ఎన్ని యున్నను దనకు లేని వస్తువే యానంద మొదఁ గూర్చునది యని మనుజుఁడు భావించును. నిమిష నిమిషమునకు మార్పుఁ గోరని నరుఁడు లేఁడు. లక్షాధిపతికి లకారము కకారముగా లేదని లంపట పుత్త్రులు గలవానికి నాఁడు బిడ్డలు గలుగలేదని యంగలార్పు.

రోగి సన్యాసికి గానివానికి రుచుల వస్తువులు లేవని కాదు. డబ్బు
గలవానికి భోజనము చేసి బెడద. పని గలవానికి నైపుణ్యము
నాశేసి పోవు. విద్వాంసునికి నమ్మకము లేదని కాదు.
కష్టాల సహించిననానికి శాంతి కొదువైనది కాదని కనుము.
రాజ్యము గలిగిన రాజునకు గాబరా గాలేసి రవగను. ఇట్లు
నిజమ లేనివాడు నెమ్మదిగా నుండుట సాధ్యమగునా నన్ను
నానిలో నిల్పి స్థిరమనానిగ గనలేము.

అనియోగము లెల్లవొకానొకడు మానవుడు తన కన్న
కొంచెము సుగుణములు గలవాడు మన్ననగలిగి దుండగములు
చేయుట యాదృచ్ఛిక. నేను మెచ్చుకొన్నట్టి గాంతను సూచిడ
నాశన్నాను. ఇాన్నుకొన్ యుద్ధనంతరము కాని నాకు
లోభము నెంచ్చుకొనే యుండెను. ధనము మెచ్చినకొలది మనసు
మెచ్చి, నేను ధనముగల బీద సాధారణ సాహాయ్య మొనరించు
టను లేని సింగరియు, నేను నానానాను కష్టము బాల్టకొనక
నీవా నొకలాగా చేయుక నాను పట్టువగిసిన గర్వమునలె గట్టము
లాగె నాను పట్టుగాడి ప్రకాశింపవలె ననియు బెట్టలు వచ్చిరి.
ధనవంతులను ధనవంతుని మాకే యెంతవరకు బోధనో
నాటకొమటకొట్ట, నాశను కోరకొలది నిచ్చుచుండును. బీద
వాని యమాన్యంగాఉన్నదో తెలియుట కొఱకై వాని
నాలికను నేర్పించి గెలుగ జేయుచుండును. ఈ హాస్యమును
మనుజుడు ధనముసముగను తెలిసికొనుచున్నను దైవేచ్ఛ
ప్రకారము నడుచుకొనుట లేదు! సరిగదా! ఆశకధీనుడై.

తాను జేయక విడువని యకార్యమొక్కటియు లేదు. హంస తూలికా తల్పంబునఁ బవ్వళించు వారును, వట్టి నేలపై నిద్రించు వారును, శ్రీయుతులును, కూలివాండ్రును, రూపవంతులును, కురూపులును, సంధ్యాకాలమున నొక పడకపైఁ బవ్వళింపఁ బోవుట నిక్కువమని తెలిసికూడఁ దాను శ్రీమంతుఁడగుటకై నెన్నో తలతిక్క పనులను జేయుచు సంతృప్తి యనుమాట నెఱుఁగకున్నాఁడు. ఇందుల కుదాహరణముగ నొక చిన్న కథ గలదు.

వింధ్యపర్వతము మొదలు కన్యాకుమారి వఱకుఁ గల దక్షిణ హిందూదేశమునకు దక్కనని పేరు గలదు. అందు ప్రవహించు చుండు నదులలో నెల్ల గోదావరి మిగులఁ బెద్దది. అయ్యది పడమటి కనుమలలోఁ బుట్టి తూర్పుగాఁ బాఱి సముద్రమునఁ గలియుచున్నది. గోదావరి సస్య సమృద్ధికి నాధారభూత యగుటచేతను, గాన పోషకలకను వగుటచేతను అప్రాంత్యమువారు "గోదావరి తల్లి" యని బిలుచుట కూడఁ గలదు. ఈనది శ్రీనాసిక త్ర్యంబకను చోట పుట్టుచున్నది. ఇచ్చట కిరువది మైళ్ళ దూరమున నాశిక యను దివ్యక్షేత్రము గలదు. ఆపట్టణమును ప్రతి వత్సరము వేలకు వేలు యాత్రికులు దర్శించుట వాడుక.

నాసికయందు బాహు, సుబాహు, దీర్ఘబాహులను ముగ్గు రన్నదమ్ము లుండిరి. వారు బీదవారయ్యు మిగుల సుగుణాత్ములనియుఁ, గనికరము గలవారనియు జను లనుకొను

చుండురు. వారి కొక మామిడిచెట్టు గలదు. ఆ వృక్షము ఫలభరితమైనప్పుడు ముగ్గురును నంతుపరికార మొక్కరొక్కరుగఁ గావలిగాయుచుండిరి.

ఆ సహోదరుల ధర్మౌదార్యబుద్ధినిఁ బరీక్షింప వలెనని యొక ఋషి యా చెట్టును సమీపించెను. ఆ సమయమున చిన్నవాఁడగు బాహుఁడు కావలిగాయుచుండెను. ఆ ఋషి వానిఁ జూచి అయ్యా! నేను మిక్కిలి యాఁకలిచేఁ దపించు చుంటిని. నాకుఁ గొన్ని పండ్లు నిచ్చిన నీ పేరు చెప్పుకొని కడుపు నింపించుకొనెదనని విన్నపించెను. బాహుఁడా ఋషి వానినిఁ జూచి సమస్కరించి చెట్టునందున్న తన వంతు ఫలము లన్నియుఁ గోసియిచ్చి "అయ్యా! నా భాగమునకు రావలసిన పండ్లన్నియుఁ గోసియిచ్చితిని. వీనిని దాము దీసి కొని, కొన్నిటి నాహారముగ నుపయోగించుకొని కొన్ని పండ్లను విక్రయించి యాధనముతో వలయు వస్త్రములఁ దీసికొనుఁడు" అని వినయముగఁ బల్కెను. ఋషీశ్వరుఁడు వాని ధర్మగుణమునకు మిక్కిలి సంతసించెను.

మరలఁ గొంతసేపటికి రెండవవాఁడు తనవంతు మేరకుఁ గాపుకాయుటకు వచ్చి యన్న నింటికిఁ బంపివైచెను. తన సహోదరుని ప్రార్థించి ఫలములఁ గొనిపోయిన ఋషియే మరల సుబాహుని కడకు నేతెంచి మొదట నాతని యన్న నడిగిన ప్రకార మాతనినిఁ గూడ నపేక్షించెను. సుబాహుఁడు తనవంతు ఫలములు నన్నిటిని గోసి "మునీంద్రా తామడుగు

టయు మేము లేవనుటయో! అన్నన్ననికిని గానేరము. ఎన్ని యో పాపంబులఁజేసి యీ బీద జన్మమెత్తినారము, ధనధాన్యాది విషయంబులయందు యాదరములేకుండుట మోక్షసాధనమునకుఁ గారణమగును గావున నీ ఫలములన్నియుని దాము గైకొని "మమ్మాశీర్వదింపుఁడని" మఱిమఱి విన్నవించెను.

ఆ తాపసోత్తముఁడు వారిని సుగుణంబుల కాశ్చర్యమంది మూఁడవ వాఁడగు దీర్ఘ బాహువు కానికిఁగాఁ యున్నప్పు డతనిని దగ్గఱికి తాను మిగుల నాకలిగొన్న వానివలెఁ నటించుచుఁ గొన్ని ఫలములు నాసించెను.

దీర్ఘ బాహువు తన యన్నలవలెఁ బుట్టుకతో మిగిలినట్టియన భాగపు పండ్లు నన్నిటినిఁగోసి యాభిక్షుని బ్రహ్మాలనిచి "ఓ సాధుపుంగవా! మిమ్ము సంతృప్తునిగఁ జేయుటయే నా ధనము నాయొక్క లేనందులకై చింతించు చున్నాఁడను. ఈ ఫలము లైనను గొనిపొండని" భయభక్తులతో నాత్రము చెప్పెను.

ఆమఱుచటి దినమున ఋషీశ్వరుఁడు బాహు, సుబాహు దీర్ఘబాహుల గృహమునకుఁ బోయి వారిననుసరించి జూచి "బిడ్డలారా! మీ దయాళుత్వమునకు నేనెంతయు నానందించితిని. నా వెంటరండు, మీకోరినవరముఁ బ్రసాదింతు"నని చెప్పి వారిని దోడ్కొని యటవీ మార్గముఁ బట్టెను. వారట్లు కొన్ని క్రోసుల దూరము పోవఁగ నచ్చట నొక కొండకాలువ మిక్కిలి వేగముగఁ బ్రవహించుచుండెను. అచ్చట నాముని పెద్దవాడగు బాహునిఁజూచి "అయ్యా! నీవు కోరిన వరము

నిమ్నోలుకు సి: ముగ నున్నాడను, ఏదే నొకటి గోరికొను" మని చెప్పెను. అందుల కాతఁడా సెలయేటివంకఁ దిరిగి నేనీ యేటియందు నుండి యెత్తికొనిన నాపాత్రలోని జలము పాల గుమారునట్లు ప్రసాదింపుమని వేఁడుకొన, సమ్మునీశ్వరుండట్లే యగుఁగాక యని చెప్పి మిగిలిన నిద్దఱిఁ దోడ్కొని కొన్ని మైళ్ళదూరము పోయెను. అచ్చటవారొక గొప్పమైదానమున లెక్కలేని యడవి పావురములు గుంపులు గుంపులుగ నాహారము నేఱుకొని తినుచుండుటఁ జూచిరి. రెండవవాఁడగు సుబాహువఁను తాను చంద్రునిఁజూచి "యీ పావురము లన్నియు గోవులగునట్లు చేయుమీ"యని కోరి నాతఁడును "నీయిష్టప్రకారము జరుగుఁగాక; నీవు గోసముదాయంబును మేఁపుకొనుచు గొప్ప భాగ్యవంతుఁడవు గమ్మ"ని దీవించి మూఁడవ వాని తోడఁ గొనుకొని యొకచ్చటనుండి నడచెను.

కొంత దూరము పోయి యాతఁడు దీర్ఘబాహుని జూచి "నీ గోరిక నేమి తెలుపు" మని యడిగెను. దీర్ఘబాహువు చేతులు జోడించి నమస్కరించుచు "మహాపాలిత! కల్ప వృక్ష మాగిన మనసునుండివా! మాయన్నలవలె నాకు గోరికలు లేవు. కోరికలచే నీమము గాను తాను చెడిపోవచ్చును. అందువలన నీ ప్రపంచమున కెన్నఁడు సాహాయ్యము నేఁజేయలేక పోవచ్చునేమోయని భయపడుచుంటిని. కావున మహాత్మా! నేను నా ప్రజల కుపయోగించు, పేదలకు సదా నాయుపకారము చేయుచు, సర్వేశ్వరుని స్మరించుచు నుండు గాక యను దీవెన నొసఁగుము నుద్దేశమొకటి దప్ప నాకు

గావలసిన దేనియు లేనని బదులిడెను.

అంత నా ముని దీర్ఘబాహుని సుగుణములకు సంతోషించి చిఱునవ్వు నవ్వుచు "సత్యా! నీ బుద్ధియే నిన్ను గొప్పవానిని జేయగలదు నా వెంటరమ్ము" అని యతని సౌరాష్ట్ర సమీప రాజ్యమున నున్న యొక రాజునొద్దకు తీసికొనిపోయి రాజు కూతును తన వెంటనున్న దీర్ఘబాహునకిచ్చి పెండిలి జేసిన బాగుండునని తన యభిప్రాయ మాతనికి దెలియజేసెను.

ఆ పుడమిఱేనికొక్క కుమార్తెగలదు. ఆమె సుగుణ ములను విని యనేకమంది యువరాజులామెను వివాహ మాడ వచ్చియుండిరి. ఆ భూపాలునకు ముని వెంట వచ్చి యుండు బీద యువకునికి తన కూతునిచ్చుట కిష్టము లేదు. అయిన నా తాపసిమాట త్రోసి పుచ్చలేక వచ్చిన యువ్వురి కొక పోటి గావించుట కేర్పరచెను. తన కూతు బిలువనంపి యామె కెవరిపై ప్రీతియో తెలుపుమనియెను.

వచ్చినవారిలలో నొకడు బట్టతలగల వృద్ధ భూపాలుడు గుటచేతను, మఱియొకడు కార్యభారము గలవాడు చేతను, వారి నా రాకుమార్తె వివాహమాడ నొల్లక మూడవవాడగు నిఱుపేద యువకునే తనకు పెండ్లి సేయుమని తండ్రికి దెలిపెను. కాని యా యేలికకు తన కుమార్తె నట్టి దరిద్ర నారాయణున కిచ్చుట కిష్టపడమి నేమి జెప్పుటకును దోచక యోజించుచుండెను. అతని యుద్దేశమెఱింగిన ముని శ్రేష్ఠుడు రాజుతో "అయ్యా! యెందులకీ శోకము? నేనొక యుక్తి చెప్పెద

నట్లు చేయుడు. నేను మూండరంటిచెట్లను నాంటి యొక్కొక్క- దానిపై నొక్కొక్కని పేరు వ్రాసెదము. రేపటి యుదయ మున కెవరి యరంటి ఫలించునో వారికి వివాహ మొనర్తుమని చెప్పెను. అందులకా తేండు సరియని నొప్పుకొనిరి.



“రాజు నిజముగనే శేకి యా హేమవానికే తన కూఁతునిచ్చి వివాహము చేయించి యిప్పురమునఁ దగిన యరణ మిచ్చి పంపివైచెను”

మఱుదినమున నా యడబాఁరి మహిమచే దీర్ఘబాహు సేరుండిన కదళీ వృక్షము ఫలించి యుండెను. తాను తినుటకు లేక యా సేవవానికిఁ దన కూతు నిచ్చి వివాహము చేయించి యిరువురకుఁ దగిన యవకాశమిచ్చి పంపివైచెను.

ఋషియు వారిద్దఱి కర్తవ్యమును నాఁడు సత్త్వశాలిని జూచి నేను మఱల వచ్చునంతవఱకు నిందు నివసించుచుండుమని యెచ్చటికోపోయెను.

దీర్ఘబాహుఁడు "నన్ను మునీంద్రుఁడు తపోభూప్రదేశమున నివసింపుమని యనుజ్ఞ యిచ్చెనుగదా ? సర్వేశ్వరుని నిశ్చింతగ ధ్యానించుచుండవచ్చునని గదా ? అట్లుగాని పరోపకారమునకంతగ వీలయ్యెడిదికాదు ! అసంతుష్ట నా మేలుకోరియే నన్నిందు వసింపుమని సెలవిచ్చియుండును. కుబుద్ధిసంపన్నుఁడైన నాకది యెట్లు తెలియఁగలదు ? ఇందే యుండెదను. పరోపకారము దైవచింతనము మానవునకు ముఖ్యధర్మములు. వానిని వీలగునంతవఱకు కొనసాగించువాఁడే మనుష్యశ్రేష్ఠుఁడు" అని యోచించి తనజీవితము నహింసామయముగ మార్గమునఁ గడప నిశ్చయించెను.

ఆ నూతన దంపతులు కాయగసరులఁ దినుచు చెట్లబెరడులఁ బొడిచేసి రొట్టెలు చేసికొని యతిథిగృహస్థుల కొసఁగి పెట్టి పొట్టవోసికొనుచుఁ దమకున్నదానితో సంతృప్తహృదయులగుచుండిరి.

పెద్దవాఁడగు బాహుఁడు తాను పదిలోముంచిన పాత్రలోని

జలము పాలుగ మారుచుండుటచే నాక్షీరము నమ్మి విశేష ద్రవ్యమార్జించి యా సెలయేటి సామీప్యమున సౌధ మొకటి యేర్పఱచుకొని సకలసుఖములను కనుసన్నల మెలఁగుచుండ సుఖముల ననుభవించుచుండెను. రెండవవాఁడగు సుబాహుఁడు తన సహోదరుని నభివృద్ధిఁజూచి యానేక గోవుల నమ్మి వచ్చిన ధనమును కొంతయుఁ జేర్చుకొనుచు నొక మేడఁ గట్టించి రెండవ కుబేరుఁడుగ నుండెడివాఁడని యెంచుకొనెను.

నాఁటి నుండి యారంభించి యీ పదివత్సరము లెప్పుడో దాఁటిపోయినను వాని కెఱుఁగ దరి. ఒకనాఁడు వారికెంత యైశ్వర్యమబ్బెనో తాపసోత్తముఁడు బిచ్చగాని వేసమునుధరించి పెద్దవాఁడగు బాహుని సమీపించెను. అతని కిప్పుడు భూమిపైఁ గాలు నిలుపుటలేదు. బలిసిన బసవన్నవలె మెడ నిక్కించుకొని యింటఁ దిరుగుచు పచారుచేయుచుండెను. భిక్షుకుఁ డతనిఁ జూచి, "మహారాజా! నేను నిఱుపేదను, దాహబాధ తాళఁజాలకున్నాఁడను, ఒక గిన్నెఁడు పాలను దయచేయుము నీ మేలు మఱువను" అనియెను. అతఁడట్లు యాచింపఁ గనే బాహుఁడు మిక్కిలి కోపోద్రిక్తమానసుండై కన్నులెఱ్ఱజేసి "ఏమేమీ? సాధూ! నీకు దాహమునకుఁ బాలుగాక నీరము పనికిరాదా, వచ్చినవారికెల్ల నొక్కొక్క గిన్నెఁడు పాల నిచ్చుచుండిన నేనును నీవలె భిక్షాపాత్రఁబట్టవలసినదేగదా! పొమ్ము, ఇచ్చట నొక నిమిషముగూడ నిలువకుము, నీకుఁ బాలుగాదు పాషాణముపోసెదను" అని యా బికారిని

భయపెట్టుచు మెడఁబట్టి త్రోయుటకు సమీపించెను. అప్పుడా యాచకవేషధారి యగు ఋషి తన నిజరూపమును జూపి, "నాయనా! నీవు బీదగనుండునప్పుడే నీకు మంచి గుణము లుండెను. ఇప్పు డవి నశించినవి. భాగ్యముచేరుకొలఁదిని భగవద్భక్తుఁడగుటకు మాఱుగఁ నీకు లోభబుద్ధి పట్టుపడెఁగదా! లోభము నిన్ను తన సేవకునిగఁజేసికొనినది! నీవీ స్థితియందితరులకు సహాయకారివి గాఁజాలవు గావున నీవు మునుపటి వలెనుండు" మనియెను. అతని నోటినుండి మాట వెడలినదే యాలస్యముగ నచ్చటనున్న సౌధములు, ధనరాసులు మొదలగునవన్నియు మాయమయ్యె.

బాహుఁడు మరల నెంత చిన్న పాత్రతో ముంచినను నదీజల మెప్పటియట్లజలముగనేయుండెను. అతఁడు తన యహంకారమునకు మిగుల నొచ్చుకొనెను.

రెండవవాఁ డగు సుబాహువు తన యన్నకు దీసిపోక మితిమీఱిన ధనముచే మిగుల గర్వించియుండెను. ఋషీశ్వరుఁ డాతనిని గూడఁ బరీక్షింప నెంచి యొక పేదబాపని వేషమున నతనిం జేరి సవినయమున "ఓ! ప్రభూ! నే నొక బీదబాఁపఁ డను. నా కేవురు పుత్త్రులు గలరు. వారి కగు దినవెచ్చము లేక మిగుల బాధపడుచున్నాఁడను. మీ రీ నిర్భాగ్యునిపైఁ గనికర ముంచి యొక యావును దాన మిచ్చితిరేని దానివలననే మందరము మీ పుణ్యమా యని బ్రతుకఁగల" మని

ప్రార్థించెను. సుబాహు వా మాటలను విని తోఁకఁద్రొక్కిన త్రాచువలె బుస్సుమని మండిపడుచు, "ఔరా! నీ ధైర్యము! నీ కొక యావు గావలయునుగా! నీబోటి నీచుల కిచ్చుటకే నే నిచ్చుట పనులసంతే పెట్టుకొంటినే సనుకొంటివా? ఉండుము. నీకు తగు బుద్ధి చెప్పెద" నని లోనికిఁ బోయి యొక చేతి కఱ్ఱను దీసికొని యా యర్థిని గొట్టుటకు వచ్చుచుండెను. అప్పు డా ఋషి తన నిజస్వరూపం బగపఱచి, "నాయనా! ఉండు ముండుము. మరలఁ గొట్టెదవుగాని! నీ గర్వరోగమునకు మం దిచ్చెద. నీ వీ భాగ్యమువలనఁ జెడిపోవుచుంటివి కావున మునుపటివలె బీదవు గ" మ్మనిన తత్క్షణ మచ్చట నున్న గోవు లన్నియుఁ బావురము లయిపోయె. అచ్చట నుండిన మేడ లన్నియు మాయమయ్యెను.

ఇఁక మూఁడవవాఁ డగు దీర్ఘబాహుఁ డెట్టి స్థితిలో నున్నాఁడో చూచెదఁగాక యని యా యతి యొక గ్రుడ్డివాని వేషమున నతనిని సమీపించెను.

దీర్ఘబాహుఁడును నాతని భార్యయు నాఁటిదినమున నెచ్చటనుఁ గావలసినన్ని గడ్డలు దొరకమిచే ఇంటనున్న కొలది గడ్డల నుడుకఁబెట్టి యప్పుడే తినుటకుఁ గూర్చొనుచుండిరి. అప్పు డా యంధుడు వారిని సమీపించి, "అయ్యా! నాకుఁ జాల నాఁకలి యగుచున్నది తినుట కేదేని పెట్టుఁ" డని ప్రార్థించె.

ఆ దంపతు లిద్దఱు నా గ్రుడ్డివాని యవస్థకు మిగులఁ జింతించి తమకు లేకున్న మానెనని యా యుడికిన పండ్ల ముల నాతని కిచ్చిరి. ఆతఁడు వారి దాతృత్వమునకు మెచ్చి తన నిజరూపము నెఱిఁగించి వారికి విశేష సంపదలు గలుగు నట్లు దీవించెను. ఆతని మాట ప్రకారము వారి కప్పుడే గొప్ప మేడలును, ధనరాసులును, సేవకబృందము నేర్పడెను. గుణము లకుఁ దగిన ఫలితముల వారు పొందిరి.

పరోపకారము *fine story*

తే. సూర్యమణి సుప్రార్థకోనము ప్రతి ◆ వికసముగఁ జేయుఁ
గుముద సముదయ మలరించు ◆ సత్కృతసూతి
యర్థితుండు గాక జలమిచ్చు ◆ నంబుధరుఁడు
సజ్జనులు పరహితమునకు ◆ సాహసమతులు.

పరోపకారము మిగుల శ్రేష్ఠమగు నియమములలో నొకటి యని మన పెద్దలు పలుమాఱు చెప్పుచుండగ వినియున్నారము. కాని యట్టి పరోపకారచింతనము గలవారు కొద్దిగ నుండుటయు మనము గాంచుచున్నారము గదా! మాటలెన్ని యైన నాడుట సులభముగాని, యా మాటల ననుసరించి నడచుకొనుట మిగుల కష్టము. నాయనా! పొగచుట్టలు బీడీలను త్రాగఁబోకుము నీ పొగసైన రొమ్ముభాగము చెడి పోవునని బోధించు పెద్దలే, కట్టలు కట్టలుగఁ జుట్టలు బీడీలఁ బగలు గాల్చుచుండుటలేదా! వారికి బోధించుట సులభసాధ్య మయ్యెనే గాని వారు చెప్పినట్లు నడచుకొనుచున్నారో లేదో గమనించుచున్నారా? ఇయ్యదియే గొప్ప గొప్ప ప్రవక్తలకును సాధారణ జనులకును గల భేదము. శ్రీరామచంద్రుడును, బుద్ధుడును, ఏసుక్రీస్తు, మహమ్మదు మొదలగు మహాత్ములు తా మే విషయమును గూర్చి జనులకు బోధించుచుండిరో యా ప్రకారమే వారును నడచుకొని జనుల కాదర్శప్రాయు

లగుచుండిరి. కావుననే వారు చచ్చినను జీవించియున్నవారి పగిది భావించి వారి యపూర్వ జీవితచరిత్రముల మిక్కిలి మక్కువతోఁ బఠించుచున్నారము.

"పరోపకారార్థ మిదం శరీర" మని వీథిరచ్చలపై నెక్కి ముందునకు వెనుకకు సాఁగి యూఁగి చేతులు పట్టిపట్టి తలలు త్రిప్పి త్రిప్పి గొంతు చించుపోవునట్లు బొబ్బలు పెట్టిపెట్టి యుపన్యసించువారి నెందఱిని జూచుచుండుటలేదు! వారట్లుపన్యసించి గృహంబునకుఁ బోయి చేయున దేమి? విస్తరిముందుఁ గూర్చుండి గట్టుమని త్రేన్చుచు "అయ్యా! మూఁడు దినంబుల నుండి పిడికెఁడన్నము లేక మాఁడుచున్నాను. పట్టెఁడోగిర మీ నా దౌర్భాగ్యపుజోలెయందుఁ బడవేయుము తండ్రీ!" అను శబ్దము వినినంతనే, ప్రపంచము మునిఁగిపోయినట్లు తన యిల్లంతయు దోఁపుపోయినట్లు వగర్చుచు గృహకవాటము చెంత కుక్షిబాధచేఁ దపించుచు నిస్సత్తువచే గడగడ వణంకుచున్న యా దిక్కులేని భిక్షుకునికిఁ బట్టెఁడన్నము పెట్టుటకు మాఱు బండెఁడు బండమాటలచే, బైటకు గెంటుటకు వెనుదీయఁడుగదా! నాయనలారా! యిట్టిదేనా యాతఁ డిదివఱకు వ్యవహరించిన పరోపకారపారీణత! వృక్షములు సహితము మలమల మాడ్చివేయు నెండలలో కదలక మెదలక నిలిచి త్రోవయందు వేడిమి తాళఁజాలక పోవుచుండు ప్రయాణికుల నాహ్వానించి చల్లని నీడ నిచ్చుచుండుట పరోపకారము

గాదా! దీనంపుఁ జూపులతోఁ జూచుచున్న తన కన్నబిడ్డను విడిచి పులిసిన గడితిని త్రాగనిడిన తన యజమానునికిఁ దృప్తిగఁ దియ్యని క్షీరంబు లొసఁగు గోవు తనకుఁ గలిగిన దాని నిచ్చుటకు వెనుదీసినదా! ఇట్లెన్ని యేని దృష్టాంతము లీయవచ్చును. పరోపకార మనుట మృగములలోనే పుట్టి నప్పుడు మనుష్యులయెడ నింకెట్లేర్పడి యుండవలెను! ఇందు లకు తార్కాణముగ నొక కథ గలదు.

పవిత్రభారతభూమికి వన్నెదెచ్చు ప్రకృతిసిద్ధమగువానిలో గంగానది యొక్కటి. అందు స్నానమాచరించువారి పాపములు నశించునని గట్టినమ్మకమా సేతుహిమాచల పర్యంతము గల హిందువులకుఁ గలదు. అందువలననే శతవృద్ధులుగూడ నోర్మితో ననేక యోజనంబులు ప్రయాణంబొనరించి యానదీ స్రోతంబుల మునుంగుచుందురు. సాధారణ నదీజలములకును గంగాజలమునకును చాల భేదంబుగలదు. గంగానదిలోని నీరు వేలుగనుంచినఁ జాల కాలమువఱకుఁ జెడక పరిశుభ్రముగ నుండగలదు. మిగిలిన నదులలోని నీరు మూఁడునాలుగురోజులలోపలనే చెడిపోవుట కారంభించును. అట్టి పవిత్రజలముగల గంగానది కుత్తరమున ననేక సారవంతములగు ప్రదేశములుగలవు. అందు కోసలదేశ మొక్కటి. అచ్చట పచ్చనిపచ్చిక బయళ్లును, సొంపుగనుండు చెట్లును, నందనములగు వనములును వెక్కుడుగఁగలవు. పరంజ్యోతి యను నరస్సు కోసలదేశమునందున్న

సరస్సులలో మిగుల గొప్పది. ఆ సరస్సుచుట్టునుగల పచ్చిక బయళ్ళయందు జింక లనేకములు నివసించుచుండెను. వాని నన్నిటిని సుధర్ముఁడను జింక పాలించుచుండెను. సుధర్ముఁడు తన గుంపులోని మేటిహరిణములకన్న మిగుల బలిష్ఠుఁడు. అట్లు బలము గలిగియుండియు బలహీనములగు పశ్వాదుల నెన్నడును హింసించి యెఱుఁగఁడు.

ఒకనాఁడా హరిణరాజము పర్వతారణ్యములఁ విచ్చలవిడిగ సంచరింపఁ దోడి జింకమెకములతోఁ బయలు వెడలెను. పిల్లలగు లేళ్లు ముద్దుముద్దుగ నెగురుచుఁ దల్లులు తమ వెనుక వచ్చుచున్నవో లేవో తెలిసికొనుట కప్పుడప్పుడు వెనుదిరిగి చూచికొని వానియొద్దకు మరలఁ బరువెత్తుచుఁబోవుచుండెను. వానితల్లులు తమ బిడ్డల ముచ్చటలఁ జూచి సంతోషించుచుండెను. నిండుగర్భము ధరించిన జింకలు కొన్ని పరుగెత్త లేక మెల్లమెల్లనఁ దమ భర్తలవెంటఁ బ్రయాణము సాగించుచుండెను. ఇట్లా యిఱ్ఱిసమూహము కొంతదూరంబు నడచి యొక సెలయేటి సమీపముననున్న మఱ్ఱిచెట్టునీడ విశ్రమించెను. సుధర్ముఁడు మాత్ర మట్టి విశ్రాంతిఁగోరక తనగుంపున కేదియు శత్రువులవలన నపాయమురాకుండఁ గాపాడ నలు దిక్కులఁ గాచుచుండెను.

అట్టి సమయమున నొక వేటకాఁడు దూరముననుండియే యా జింకలగుంపుఁజూచి ఆహా! నేఁడుగదా! సుదినము.

నేను పుట్టిననాటినుండియు నింతటి తేజ్యమందను జూడనైతిని. ఆ మొకనములు తెచ్చినట్లు మా రాజునకొసగితినేని నాకు మంచి బహుమానము దొరకగలదు! మిగిలిన జింకలనుబట్టిన మా రాజు బంధువుల కాహారమగును. అయినను నే నొక్కడను సన్నిపాసి బట్టుట కష్టము గావున మా ప్రభువగు చంద్రసేను నకు చెప్పి సెలవుపుచ్చుకొని వచ్చెదనని యనుకొనుచు నచ్చట నుండి యతడు మృగయుడు పట్టణము దిక్కు పయనమయ్యెను.

మరుసటిదినమున జంద్రసేనుడు వేటకానిచే బ్రేరేపింపబడి యా యరణ్యమునకు బయలువెడలెను. అతనివెంట బంధు మిత్రులు హయంబులనెక్కి వచ్చిరి. మృగయులు బల్లెములు బాణములు, ఖడ్గములు, వలలు, ఉరులు, మొదలగు నాయుధములతో డప్పులు, ఘంటాలు, ఝాంకా, మృదంగములు మొదలగు వాద్యంబులతో బయనమయిరి.

వాగురులు నా నున్నవృక్ష సమీపమునకు వచ్చి సరియగు మార్గము నేర్పరచుకొని యచ్చటకే రాబోవు మృగములకు సమయమునకై పొంచియుండు లాగున నిశ్శబ్దముగ గూర్చుండి యుండిరి.

వారట్లు గూర్చుండి యెంతోకాలమో కాలేదు. సుధర్మ సహితముగ నా జింకల గుంపిప్పటి యట్లు మఱ్ఱిచెట్టు నీడను విశ్రమించుటకు వచ్చెను. జింకలన్నియు నానందపరవశములై విహరించుచుండెను నాయకుండగు సుధర్ముడు మాత్రము

మిగుల సౌందర్యవతితో నలుదిక్కులు తనతలను త్రిప్పి చూచి కొంత పరివారము తన్ను జుట్టు ముట్టడించి యుండుట కనుగొనెను.

పాపము! సుధర్ముఁ డిప్పుడేమి చేయగలడు? తన ప్రాణమును గూర్చి యంతగా భయపడుచుండుట లేదు. అట్టి చింత యా ముద్దుముఖమునఁ గనబడుటలేదు. ప్రాణభీతిఁ జెందినట్టుల తన విశాల నలుచల నేత్రములు లేమాత్రము సాక్ష్యమిచ్చుటలేదు. ఏదియో కొంతసేపాలోచించి మరల నలు పార్శ్వములఁ గలయఁ జూచెను. యెంత జూచినను రక్షణోపాయము దోఁపదయ్యెను. తానును మఱికొన్ని బలిష్ఠములగు జింకలును నెదుట నిక్కలి వేగముగ ప్రవహించుచుండు సెలయేటిని దాటి ప్రాణములు రక్షించుకొనఁ గలవు గాని, చిఱుత ప్రాయపు లేళ్ళను దిక్కెవరు? ముసలి మృగముల గతియేమి? నాలుకొనిన హరిణములు బ్రదుకగల్గు? ఈ విషయము లన్నియు సుగుణాత్ముఁడగు సుధర్ముని హృదయమును గలచివైచెను. తన ప్రాణముఁ గాపాడుకొనుట కన్న నితర ప్రాణులఁ గాపాడుటయే ధర్మమని తలఁచెను. ఉన్నటులుండి తన సమూహము మధ్యభాగమునఁ జొచ్చి యొక వింత సైఁగచేసెను. ఆసైఁగ కర్థము దెలిసినట్లు మిగిలిన జింకలన్నియు లేచి నిశ్శబ్దముగ నిలిచి తను ముందు బోవుచున్న యజమానుని వెన్నంటెను. సుధర్ముఁడుఁ వడివడిగ నన్నిటికి

న్నముందుగఁ బరువెత్తుచుఁ బోయి తన యెదుట నున్న కొండ కాలువ మధ్యమున దుమికి యందు స్థిరముగ నిలిచి వెనుదిరిగి తనదిక్కు వచ్చుచున్న లేళ్ళ సమూహమునుఁ జూచి మరల నేదియో యొక విధమగు సైగచేసెను. యజమానుని సైఁగ ననుసరించి యొక్కొక్కలేడియు నీవలగట్టునుండి సుధర్ముని మీఁదికిని నచ్చటనుండి యావలి గట్టునకును ననాయాసముగ దుమికి నిరపాయ స్థితినిఁ బొందుచుండెను, గాని సుధర్ముని స్థితిమాత్రము చాలఁ గష్టముగ నుండెను. ఒక్కొక్క జింక తన మూపుపై వేగముగ దుమికినప్పుడు వాని సన్నని గిట్టలు కత్తిపోటువలెఁ దన శరీరమునుఁ గ్రుచ్చుకొని మిగుల బాధించుచుఁ బైనున్న చర్మము కండరముల సహితము చీలుకొని పోవుచుండెను. అంతటి బాధ గలుగుచుండిన నొకరిప్రాణము రక్షింపఁ దన ప్రాణము నుపయోగ పడుచున్నదని యా పావన చరిత్రుఁడగు మృగము బాధకు వెనుదీయక యెప్పటివలె స్థిర చిత్తమున నిలువఁబడి యుండెను.

మందలోని మెకములన్నియు సెలయేటి నవలీలగ దాఁటఁ దమ నాయకుని నొక శిలవలె జేసుకొని మిక్కిలి సులువుగ యాయుదుపడిఁగాలువను దాఁటి యవ్వలిగట్టుఁ జేరఁగల్గెను. సుధర్ముని వీఁపుపై ననంఖ్యాకములగు నాలేళ్ళవాఁడిగొరిజల సంఘటనముచే నెముకవఱకు జీలుకొనిపోయెను. మానవుని కావంతగాయముండి దానిపై గోరంత నలుసు పడిన క్షణము

ననే దూరమునను న్న వైద్యుఁడానని నూరోపిని యెుని ప్రతియోము గలిగినదో యని పరుగెత్తుచుఅకు బొబ్బలిడుచుగదా ! ఆ ప్పుండ డెక్కలత్రొక్కుడుచే నెంత గాయమయ్యెనో ... వాని కాళ్ళు పడిన స్థా నేటి శాఖ గలిగియుండునో ... నగునా ? ... గాయ మొసుకొను ... , ... ములోని రక్తముచే గిట్టలు ... వాని ... చుండినను సుధర్ముఁడు వెంటనే యు నొప్పి నందెను.

గాయము గొప్పది ... నెత్తురు ... నుండి ప్రవహించుచుండెను. సుధర్ముఁడు రక్తహీనుఁడై ... గొన్ని నిముసములకన్న నెక్కువగ తన ప్రాణములు నిలుచు వని గ్రహించెను. నిలుచుటకు గూడ ... సాధ్యముగ నుండులేదు. అట్టి తరుణమునఁ గూడ నాతఁడు ... దిరిగి చూచెను. వ్యాధిపీడితయయి కృశించియున్న యొక యాఁడుజంత మాత్ర ముండెను. అయ్యది ... ప్రాణముల శత్రువు బాధనుండి రక్షింపుమని ... ముఖమే చాటుచుండెను. దానిపేరు మాలతి. సుధర్ముఁడు గడ గడ వడంకుచు మాలతినిఁ జూచి మాలతీ ! ... నన్నాధారముగ జేసికొని యావలి ... జేరుము. ... కాలము జీవింపలేను. ... ప్రాణము పోనున్న సమయమునఁ గూడ నొకరొక ప్రాణిని రక్షించి చచ్చుటయే మేలనియాసారంగము భావించెనుగదా ! ఆహా !



శ్రీ. హా! బ్రతుకా!........ నీవు జాలకాలము జీవించినను త్యాగపడుమని చెప్పినాను.

మహోపాఖ్యానమును చెప్పుడిగదా! సుధర్ముండను పేరు వారందఱా
సత్రిగ్రామం జేరి సుగాత్రీ తన్నుత్రైవను తెలిసి సంతసించి గ్రామకత్రిప్రయా
సమును పడి దెబ్బలనే నావిధాబాధ మిక్కుటముగుటంజేసి ప్రాణం

బులువిడిచె.

జింకలసమూహము గుణముల ప్రోవగు తమ నాయకుఁడు తమ్ము విడిచి దివిజేరుటచేఁ గన్నుల నీరువెట్టుకొని మిగుల వగఁజెందెను.

ఈచిత్రమునంతయుఁ జెట్ల మఱుఁగుననుండి చూచుచున్న చంద్రసేనుఁడా సారంగసార్వభౌముని గుణముల కచ్చెరువంది మానవుఁడయ్యుఁ దానంతటి పరోపకారముచేయలేకపోవుటయే గాక నోరులేని యమాయికంబులగు మృగములఁ జంపవచ్చి నందులకై మిగుల లజ్జించి వేఁట తమకంబునికఁ దరికి రానీయ నని ప్రతినవట్టెను.

ముఖస్తుతి కూడదు.

క॥ ఆత్మస్తుతి పరనిందయు
నాత్మహానమునకు సమము ♦ అగుగావున నీ
వాత్మస్తుతి గావింపకు
వాత్మ గుణంబు గోరనీకు ♦ యమలగుణమణీ.

ఉన్నమాట చెప్పిన నందూరు నచ్చిరాదు, కలిగినమాట చెప్పినచో నాలుకలో బొడిచినట్లను సామెత నిక్కువము. ప్రపంచ మంతయుఁ బొగడికలోనున్నది. పొగడుచుండినఁ జాలును. మానవుని పొట్టలోనికి పాయసము దిగ విడిచినంత సంతస మనుభవించును. ఏ యకార్య మొనరించుచున్న మనుష్యుని గానంత కూడ వెట్టితిమేని అంతటితో మనసని సరి. ఆతఁడు ముష్టి యుద్ధమునకో, ఆగ్నేయాస్త్ర ప్రయోగమునకో, నాలుక తీట యణఁగునట్టి మాటల పోరునకో సిద్ధపడును.

నల్లమూతివాఁడు చంద్రుఁ డనిపించుకొన వలెనని తహ తహ. కూటికి లేని కూళ కుబేరుఁడనిపించుకొనవలెనని కక్కుర్తి. పచ్చి పిసినిగొట్టు ధర్మాత్ముఁ డనిపించుకొనవలెనని తహతహ; సంజామబ్బువు వల్లనయ్య మన్మథుఁ డనిపించుకొన వలెనని యుబలాటము; మహిష గుణపు మొద్దయ్యకు నారదుఁడని పించుకొనవలెనని సొదసొద. లేని గుణములచేఁ గీర్తింపఁబడ వలెనని ప్రతి మనుజుఁడు ప్రాకులాడుచున్నాఁడు గాని నైజ

గుణ మెట్టిదో కనఁగొని సరి దిద్దుకొను బుద్ధిలేదు.

ప్రభూ! "తాము చతుస్సముద్ర ముద్రిత రాజ్యము సంతయు నేలు ప్రభువులు!" అని నాలుగక్షరములు భూపాలు నొకనినంటి మేని అతఁడుబ్బి తబ్బిబ్బులై వానికి నొక మూకల సంచి నిచ్చుటకు సిద్ధపడుచున్నాఁడు గాని నిజముగ నా ల్గెల్లలు గలిగిన యే పాలెమునకునైనఁ దాను పాలకుఁడా యని గమనించుటలేదు. తన్నట్లు పొగడినవాఁడు తానొక లాభము పొందుటకై తన్నట్లు పొగడి నాశనము చేయుచున్నాఁడనుట దెలియలేఁదుగదా!

నాయనా! నీకీర్తి దిగంత విశ్రాంతమని యొకని యనినంతనే ఇఁకఁ జెప్పవలయునా, ఓహో అతని కన్నులే యొకతేఁ పై చూపుగాని సత్యముగ తానట్టి కీర్తి వచ్చుటకేమి చేసితినని యనుకొను చున్నాఁడా!

తండ్రీ? నీకన్న నాకెవరు, నీవు దానకర్ణుఁడవు. నేను దరిద్రనారాయణుఁడను. దేవుఁడు మనల నిట్లునిట్లు జతకూర్చి నాడు. నీవులేకున్న నా జీవితమును, నేను లేకున్న నీకీర్తియు నెగడఁజాలవని యొకఁడనఁగనే! అందెంత సత్యమున్నదో! తమకట్టి దృఢమగు సంబంధ మేమైన నున్నదోయని విచారింపక యే వానికి దోచి పెట్టుటయే యీ కాలపు నడవడి. ఎవఁడేని నాయనా! నీ యందీ తప్పులున్నవి; వానిని బోనడుచు కొనుము; అయ్యది మిగుల శ్రేయస్కరమని సంతనే వాఁడు

మనమీఁపై ప్రేమలేక యూరక నిందించుచున్నాఁడని వానినిఁ జూచి మండిపడఁదగునా!

పొగడు వారెట్టివారు? వారలెందుల కట్లు తనలో లేనివి గూడఁ గల్పించి చెప్పుచున్నారో తెలిసికొనువాఁడు సూక్ష్మబుద్ధిగలవాఁడు. నైజ గుణములను గూర్చిగాని, స్వాభావికముగఁ దోఁచినదిగాని యున్నదున్నట్లు స్తోత్రము చేయక చెప్పు వారల యుద్దేశమును గనుఁగొనువాఁడు ధన్యాత్ముఁడు. అట్లు యోచింపఁడేని తనకు చింతింపవలసి యుండును. ఇందులకొక కథగలదు.

హిందూదేశమున కామరూప (Assam) మను దేశము గలదు. ఆ దేశమునకు దక్షిణము కొండలమయమగుటచే నచ్చటి కంతగ రాకపోకలులేవు. అచ్చట చిరపూంజి అను నొక గ్రామము గలదు. ఆ పురమునఁ బ్రపంచమున మఱియెచ్చటను బడని విశేష వర్షము పడుచుండును. కావున నాపరిసర వాసు లందఱు తమ గృహములకుఁ జుట్టును నాల్గయిదు ప్రాకారములఁ గట్టుకొని వసింతురు. ఇట్లు గట్టుకొనుటవలనఁ జలిని నాపనగునని వారి యుద్దేశము. ఆ దేశము విశేషపర్వత ప్రదేశమగుటచే చిరపూంజి గూడఁ గొండలలోనే కట్టఁబడినది. అందుచేతనుఁ జూపరులకు గృహము లొకదానిపై నొకటి నిర్మించినట్లగపడును. ఆ దేశమును పాలించు ప్రభుని పేరు పరాంకుశుఁడు. ఆతనికి సుకేశిని, కృష్ణకేశిని, స్వర్ణకేశిని యనుముగ్గురు

కుమార్తెలుండిరి. వారియందతని కెక్కువ ప్రేమ.

ఒకనాఁడా రాజు తన కుమార్తెల నందఱఁ బిలిచి "అమ్మలారా! మీరెట్లు నన్నెట్లు ప్రేమించుచున్నారు? అని ప్రశ్నించు నడిగెను. అందులకు జ్యేష్ఠపుత్రియగు సుకేశిని "తండ్రీ! నీకన్న నాకు ప్రేమింపఁదగువారెవరు? మిమ్ము బంగారముకన్న నెక్కువ ప్రేమింతును" అనియెను. ద్వితీయకుమార్తెయగు కృష్ణకేశిని తండ్రిని జూచి "జనకా! మిమ్ము లెట్లు ప్రేమింతునో నాకుఁ జెప్పుటకు మాటలు చాలకున్నవి. నా రత్నహారము కన్న మిక్కుటముగ మిమ్ముఁ బ్రేమింతు" నని వాక్రుచ్చెను.

కనిష్ఠతనయయగు స్వర్ణకేశిని "నాయనా! తండ్రి నెట్లు ప్రేమింపవలెనో యట్లు ప్రేమించుచుంటిని. మిమ్ము నుప్పుకన్న నెక్కువగ ప్రేమించుచుంటి" ననియెను. ఆమె తండ్రి కామెయందు విశేష లక్షణము నాపేక్షించుచుండుటచే నామె యిట్లు వచించెను.

మూఁడవ కుమార్తె మాటలు వినినదే రాజున కెక్కువ కోపమువచ్చెను. "ఏమేమీ! నీవు నన్నుప్పుకన్న నెక్కువగ ప్రేమింతువా? నేనంత స్వల్పమగు వస్తువుగ, నీకంటికగపడు చుంటినా, కానిమ్ము నీకు తండ్రిని బిడ్డ లెట్లు ప్రేమింపవలెనో నేర్చుకొనునట్లు చేసెద" నని యొక సేవకుని బిలిచి యీ స్వర్ణకేశిని నరణ్యమధ్యమున విడిచిరమ్మని యాగ్రహమునఁ బల్కెను.

సేవ నొనరుప చేయునదిలేక తేని యాజ్ఞానుసారముగా నొకటి నడవికిఁ బిలుచుకొనిపోయి త్రోసివేసినట్టి నృపుని రాజ్యకాంతకు వలె, నెడతెగని పసినాదిసంపాదనపుటూహవలెను, విశాలములగు కొమ్మలుగలిగి యూడలబలముతో నెంతయో దూరమువఱకు వ్యాపించియుండు నొక వటవృక్షముక్రింద నామెను విడచి వెనుకకు మరలెను.

స్వర్ణకేశిని యొంటిగా నడవియందుఁ జిక్కుటచే “యథార్థవాది బహుజనవిరోధి” యనుట నాయెడ సార్థకమయ్యెఁగదా, ఇంతటికిని నాతండ్రి కేనొనరించిన తప్పేమి ? పూర్వజన్మకర్మ మనుభవింపక తప్పించుకొనుట సులభముకాదుగదా యని పరిపరివిధములఁ జింతించుచుండె.

మధ్యాహ్నమగుడు సమీప రాజ్యపాలకుఁడగు నొక భూపాలుఁడు తన గుఱ్ఱముపై స్వారిచేయుచు నామార్గమున వచ్చి యా వృక్షముక్రింద వనదేవతవలెఁ గూర్చుండి యున్న యా సాధ్విని జూచి యామె పుట్టుపూర్వోత్తరంబులఁ దెలిసికొని నామెను బలుకరించెను. స్వర్ణకేశిని తన వృత్తాంతమంతయుఁ బూసగ్రుచ్చిన ట్లాతని కెఱుకపఱచెను. ఆ నృపుఁడు మిగుల సుగుణవంతుఁ డగుటచే నామె దీనచరిత్రకు మిక్కిలిగ నొచ్చుకొని అకన్నియ సౌందర్యసౌశీల్యములుఁ గల దగుటచే నామెనుఁ దన రాజ్యమునకుఁ బిలుచుకొనిపోయి వివాహమాడెను. మానవుఁ డొకటి తలచిన మాధవుఁడు మఱొకటి



“ఆకస్మి [illegible] గలదగుటచే [illegible]
బిలుచుకొనిపోయి [illegible].”

దలచుననః రీతి స్వప్నకేశిని తన జనకుని తలంపు మేరకు దిక్కు-
లేని భిక్షుకురాలుగాక దేవేరి యగుట ఆశ్చర్యముగదా!

పరాంకుశుఁడు మిగుల వృద్ధుఁ డగుచుండుటచే తన ముద్దు బిడ్డలగు సుకేశిని, కృష్ణకేశినుల నిరువురు రాకుమారులకు వివాహము చేయించి వారికి ధనకనకవస్తువాహనంబు లొసఁగి యత్తగారింటికిఁ బంపివైచెను.

కొన్ని దినములకు పరాంకుశుఁడు శత్రురాజులచే నోడింపఁ బడి తన రాజ్యమునుండి వెడలఁగొట్టఁబడియె. కావునఁ బరాంకుశప్రభువు పన్నిద్దఱు నమ్మికగల బంటులఁ దనవెంట దోడ్కొని పెద్దకుమార్తెయగు సుకేశిని నగరు చేరెను.

ఆమె తండ్రిని మిగుల నాదరించి అతని కెట్టిలోపము లేకుండునట్లుగాఁ గొన్ని దినములు గడపెను. ఒకనాఁ డామె యతనిని సమీపించి, తండ్రీ మీ కిచ్చట నేలోపమును లేదు గదా! ఆ యున్నవారు తనుతో గూడ నున్న సేవకులతో మీకు నిమిత్తమేమి? వారికి దండుగఖర్చగుటయే గాని వేఱే మేమి లాభము గలదా, మీకు మీ సేవకులే యుండక తప్పదని భావించెదరు పక్షమున వారి సంఖ్యను తగ్గింపుఁడు. మీ శ్రేయము కోరి నేనింతగఁ జెప్పుచుంటి ననియె. అందులకు ముసలిరాజునకు మిక్కిలి కోపము వచ్చెను గాని దాని నడఁచుకొని "కానిమ్ము. ఈ విషయమున యోచన చేసెదనని బదులు చెప్పెను గాని తన బంటుల నెవరిని గాని తన కొలువు నుండి తొలఁగింపలేదు.

సుకేశిని తన మాట తండ్రి త్రోసిపుచ్చెనని మిగులఁ గోపించి అతని సేవకులపై నెక్కువగ విసువు చెందుచు వేళకు

సరియగు నాహారమును తండ్రికిఁ బంపక తన్నుఁ గన్నతని జనకుం డెన్నిమాఱులు చెప్పి పంపినను నాకుఁ జాల పనులున్నవి, ముసలివాని మాటలు విని మూర్ఖుఁడగుటకన్న మాకేమి ఘనతర కార్యములు లేవా యని యూరకుండు నతని ముఖమును, ముఖము చూచు కొని చెప్పి పంపుచుండెను.

పరాంకుశుఁడు, తన కుమారుని సాహసమునకును బలుగారు కలుగు నిక్కను ప్రేమింతునని కళ్లజోళ్లపూరెలచేతను శోధించి నందులకును, రాజుగా నుండిన తనకుఁ దుదకుఁ గొంతమంది సేవకులఁ బెట్టుకొనుటకుఁ గూడ శక్తి చాలకుండుటకును మిగుల దుఃఖించి కొండవకూఁతురగు కృష్ణకేశిని గృహములనుకుఁ బయనం బయ్యెను.

ఆ వృద్ధరాజును హవేలి ముందునకుఁ బోయి తన తండ్రి వచ్చినాఁడని చెప్పుమని లోనికి నొక సేవకునిచేఁ జెప్పి పంపెను. అప్పుడు కృష్ణకేశిని తన మగనితో సంభాషణము సేయుచుండెను. తండ్రిరాక ఆమె వినియు విననట్లు నటించుచు నొక గంట తాళి జనకు నెదుర్కొన వచ్చి యాతని లోనికిఁ గొని పోయెను.

మఱుదినమున నామె తండ్రిని జేరి, "అప్పా! నీవు వృద్ధుఁడ వయితివి! నీకీ సేవకబృందమేల? కావలసిన మా సేవకులే మిమ్ముఁ జూడఁగలరు. అట్లు మీరు వారిని బంపివేయుటకు వీలు గాదేని మీరు బ్రతుకునుపాయము మఱెచ్చటనైనఁ జూచుకొనవలసి యుండు"నని యెను. పరాంకుశుఁడు కోపము

పట్టణములకు నిర్దాక్షిణ్యముగఁ బలికిన కూఁతుం జూచి! యేమం టివి నేను నాప్రజలకుఁ జూపుతెరవలసి యుంటిననియా? పోనీ నేను నిన్నుఁ బెంచి పెద్దఁజేసినందులకు నన్ననవలసిన మాట లాడితివి. ఓ ఘాతుకురాలా! నేనిక నీకు నిమిషమైన నిలువఁ గూడదని యచ్చటినుండి వెడలెను. పాపము మొదలే వృద్ధుఁడు. అతనికి దుఃఖము దానిపైఁ గోపము. అన్నిటికి తరి గినము మూఁడేండ్లగు కోపభారము మోయఁజాలక నాబోలు దేహమునంతయు గడగడ వణకించుచుండెను. ఈ విశాల ప్రపంచమునను నా రాజుగ బ్రతికిన తనకీవయసున కంతయున్నమే లేదా! యనియు నీ దుఃఖము లన్నిటిఁ జూడఁగ గతించిన తన భాగ్యదేవతయే సుదర్శనయనియుఁ దలచి బావురుమని బాలకుని వలె నేడ్వఁ దొడఁగెను. అతని తెల్లని గడ్డము కన్నీటి ధారలచే దడిసిపోయెను. ఆ దృశ్యమును జూచి కంట నడి నెట్టిన సేవకుఁ డొక్కఁడును నందుఁ లేఁడాయె.

సుదర్శన తనసేవకు లాతని నోదార్పఁ గలిగిరి. రాజును సేవకులును పొరుగురాజ్యము దారిని బోవుచు నారాజ్యపు ముఖ్యపట్టణములోనికిఁ జొచ్చిరి. స్వర్ణకేశిని తన మేడపై వెంట్రుకల నార్చుకొనుచు నా వచ్చెడి గుంపునందుఁ దన తండ్రియుండుట జూచి మిగుల వేగముగఁ క్రిందికి దిగి తండ్రియొద్దకుఁ బరుగెత్తి యాతని పాదములపై వ్రాలి అతఁ డిట్లు భికారియై వచ్చుటకుఁ గారణము దెలియక మిగుల విలపించెను. పరాంకుశుఁడు ఆమె తన కనిష్ఠ కుమారియని తెలిసి తా నామెకుఁ

జేసిన కీడును మనసునకుఁ దెచ్చుకొని మిగుల వాపోయెను. స్వర్ణకేశిని జనకుని సకల పరివారమును లోనికి మిక్కిలి గౌరవముగఁ దోడ్కొని పోయి వారికిఁ గావలసిన విషయములం దెట్టిలోటును లేక నివారించుచుండెను.

ఇట్లొక సంవత్సరము గడచినఁ దరువాత నామె భర్తనుఁ బ్రార్థించి యొక గొప్ప సైన్యమును గూర్చుకొని తన తండ్రి రాజ్యమును పరిపాలించు చుండిన శత్రువు నోడించి తన జనకునకు మరల రాజ్యము నప్పగించి యతఁడు కడు వృద్ధుఁడగుటచే రాజ్యభారము నిర్వహింపఁజాలఁడని తనకుమారునచ్చటఁ బ్రతినిధిగనిల్పి తండ్రి సెలవుపొంది తనరాజ్యమునకు మరలెను.

వృద్ధ రాజసేవకులలో నొకఁడు మాత్రము బంగారు ప్రేమ ప్రభుని బురదలోని కీడ్చినది. రత్నహారపు రాణింపు రాజును రక్కసివలె రొప్పినది. లవణ ప్రేమపు తేమ ఱేని కష్టములఁ దుడిచి వైచినదని అప్పుడప్పుడు పలుకుచుండెడివాఁడు.

మూర్ఖత

విద్యచే భూషితుండయి ♦ వెలయుచున్నఁ
దొరఁగ దుర్జనసంగతి ♦ దుర్జనుండు
చారుమాణిక్యభూషిత ♦ శస్తమస్త
కంబయిన పన్నగము భయం ♦ కరముగాదె.

పశ్వు యీనినపిదపఁ దూడనుఁ గట్టుమనువారు కొందఱు గలరు. వారికి పశ్వాపోతెచ్చట్లున్నను యీనునాయను యోచన లేదు. కావునతా నిశ్చయముగ నేకరక్కాయ కూడువలయునినఁ గోమనోగిములకు గరక్కాయమంచిదనుకొనవలయునా! దీని కంతటికిఁ గారణము మూర్ఖతయే.

కొందఱు పెద్దలు చెప్పినటులఁ జేయవలయు ననెదరు. అట్లు చేయుట మంచిదే కాని పెద్దలు చెప్పిన యేయే విషయము నేయే వేళలలోఁ జేసిన సరిపోవునో చూడవలయునా లేదా! వారు చెప్పినది సిద్ధాంతమని యొక్క సూత్రమునే యన్నిటికిఁ బ్రయోగించి యా కార్యము ఫలింపకున్నఁ బెద్దలనుట యొకటే కాని వారు గ్రద్దలకన్న బీడని నిందించువాడు బుద్ధిమొద్దగదా! పెద్దలనుభవపూర్వకముగఁ గొన్ని నియమము లేర్పఱిచిరి. అట్లని "ఆలస్యమమృతంవిషమ్మను" నార్యోక్తి మనస్సునకుఁ దెచ్చుకొని, యెవఁడో యొక ముక్కు

మొగిమొఱుఁగనివాఁడు మనలఁజూచు కోఁపలను కాల్చిన జూచెద, ఎలమొకి మాహాత్మ్యముచే స్వభావమున్నచున్నారనగనే నేమాత్రము మాలస్యమునను నిమతుల్యమని పెద్దలు నొక్కిరి గాన్సు వెంటనే మన కోపములు ఉరిగిపోవు ప్రతీతి గానింపుము! లేక ఎట్టి విషయములందానా మనోయామలేని చేయుయునా యని యోచింపుము! ఏది యుక్తమో మీరే నిర్ణయించుకొనుము.

నిదానమే మహాదానమని గొప్పవారు చెప్పుట వినలేదా కాలుచున్న కోపముతో నుండకుము. నిదానమే దానమని మండుచున్న కష్టములు సమ్మతించుట తెలిసినా! సూర్యలో నీదాని యొక్క చెఱుపుఁడు పదీ ముమ్మారు చెలువు నిత్యం పుము, పంగ్రీ యని చదువుచుండి నిదానమే దానమని గట్టిగ మిటకరించారు గాని పాపించుండుటు బహుకాలము తక్కు నాయనా! "తాను సించి చేయనిగి దుష్కార్యమని గానుకొని చెప్పిన కొందియములు విని సాధ్యాసాధ్యములు తెలియనిదేమో మర్దింపవచ్చునా! అట్లు విపరీతముగా నడచువారిని మనము చూచి పిచ్చివారని మనము లోపముని అనుచున్నాముగదా!

ప్రపంచమున నిట్టి తెలివిలేని పనులు చేయువారనేకులు గలరు. దీనికి మూర్ఖత్వమే కారణము. వారికెన్ని చెప్పియు చెప్పినను దెలిసికొనక తమకన్న దెలిసినవారు లేరని భ్రమ పడి యొకరు చెప్పుట మనము వినుటయా యని కష్టముల పాలగుదురు. ఒకటే మాట, వారు పట్టినదే పట్టు, వారాడి

నదే మాట, నాదు చెప్పినదే వేదము, వారికిలించినదే ఇక లిఖితము, వారిమాటయే పాట—ఊహకూరాం దానికి తిరుగులేదు—శాస్త్రము లేదు—తగ్గులేదు—సొచ్చులేదు. భయంకర విషానల జ్వాలలు గ్రక్కు కోడెత్రాచు కాటునకు మందున్నది. భయానక వ్యాఘ్రహారికి మందున్నది. సదా స్వార్థ మంత్రము జపించుచుండు లోభియాశకు మందున్నది—గాని మూర్ఖులైనట్టి యవివేకిని బాగుచేయుటకు బ్రహ్మ యయినను గనుకరించి యొక మందును సృష్టింపడయ్యె! అట్టి మూర్ఖ బుద్ధి వదలుకొనుట మిగుల శ్రేయస్కరము లేకున్న వారికి బ్రతికినన్ని దినములును కష్టములే, తుదకుం బ్రాణముగూడ నష్టపడవలసి యుండుననుట మీరీ క్రింద నుదహరించి యుండు కథ వలన గనుగొనగలరు.

భరత ఖండమున పూర్వమునుండియు రాజపుత్ర స్థానము చాల గొప్ప కెక్కినది. అందు వీరులగు రాజపుత్రులు వసించుచుండుట వలన నా రాజ్యమునకు రాజపుత్రస్థానమని పేరువచ్చెను. ఇప్పుడు గూడ నందుండి స్వతంత్ర ప్రభులచే పరిపాలింపబడుచున్నది. ఆరావళి పర్వతములును శిల్ప కళా నైపుణ్యముం జూపు గుహాలుగల ఆబూ పర్వతములును యమునా నది కుప నదులును, సరోవరములును, లూనియను, నదులును, తారను నగరాదులు మీ దేశమునం గలవు.

రాజపుత్ర స్థానమున దక్షిణమున మార్వారను గొప్ప

పట్టణముగలదు. అందు వర్తకము చేయువారు గుఱ్ఱములమీఁదనో లొట్టియల మీఁదనో తమ సరకులను, దారిలో తమ వాహనములకును కొంత నెలలు పట్టునం గావలసిన యాహార సిరములను మృగములపై నెక్కించుకొని పంజాబు దేశములోనున్న ముల్తాను నగరమునకుఁ బోయి వ్యాపారము చేసికొనుచుండుదురు. మార్వారు నుండి ముల్తానునకుఁ బోవలయునన్న థార్ ఎడారిని దాఁటవలయును. అందు ప్రయాణము చేయుట మిగులఁ గష్టము. ఆప్రదేశ మెంత వేడిమి యెక్కువయు నగ్నము తక్కువయునగు పెక్కుమైళ్ళ వైశాల్యముగల ఇసుకబయలు. అచ్చట చెట్లు చేమలు గాని, గడ్డి, నీరుగాని దొరకుట దుర్లభము. కావునఁ బ్రయాణికులు తమ వెంట నీరుగూడ దీసికొని పోవలసిన వారగుదురు.

మార్వారుపట్టణమున జయసింహ విజయసింహులను సిద్ధ అన్నదమ్ములు గలరు. జయసింహుఁడు జ్యేష్ఠుఁడయ్యు మూర్ఖ శిఖామణులలోఁ జేర్పవలసినవాఁడే. విజయసింహుఁడు జయసింహునికన్న చిన్నవాఁడే గాని బుద్ధియందు మాత్రము తన అన్నకన్న మిన్న. వారిద్దఱు విశేష భాగ్యవంతులు. గావున నితరులవలెఁ దాము వ్యాపారము చేయవలయునని సంకల్పించుకొనిరి.

ఒకనాఁడు తమ్ముఁడగు విజయసింహుఁడు జయసింహుని జూచి, "అన్నా! మన మనుకొనినటు లిరువది వృషభము

లందులకుఁ దగు సరకులను సిద్ధము చేయించితిని. నీవు కొలఁది సేవకుల సహాయముతో నెడారిని దాఁటి ముల్తానును జేరి కొనుము. నేను రెండుమాసములలోపల ముల్తాను జేరెదను. ఎడారి ప్రయాణమునకు నీవు క్రొత్తవాఁడవు. జాగరూకుఁడవై యుండవలయుఁ జుమీ!" అని సోదరప్రేమ ముట్టిపడ వినయముగఁ జెప్పెను. జయసింహుఁడు పకపక నగుచు "పిల్ల గ్రుడ్డు నెక్కిరించినట్లులు నాకా నీవు హెచ్చరిక కలుపుట. నీవు దెలివి గలిగి పయనము సాగించినఁ జాలులే" యనియెను.

అనుకొనిన మేరకు జయసింహు డిరువది వృషభముల నిరువది సేవకులను బిలుచుకొని యెద్దులపై సరకులను నీటి కుండలను బెట్టించుకొని ప్రయాణ మాయెను. అతఁ డా యెడారిలో పదిదినములకు వందమైళ్లు పోగలైను. ఏప్రక్క జూచినను నీటిజాడయే నగపడుటలేదు. ఎండయూ మాడ్చివైచుచున్నది. అట్టి సమయమున నొక భూతము మనుష్యరూపము దాల్చి తడి బట్టల ధరించి కొన్ని తామరపుష్పముల చేత నిడుకొని వీరి కెదురుగ వచ్చెను. జయసింహు డాతని జూచి "తా మెచ్చట నుండి వచ్చుచున్నారు? మీ రిప్పుడే నీట మునిఁగి వచ్చిన ట్లున్నది. అట్టి జలాశయ మీ యెడారియం దెచ్చట నున్నదో తెలియఁ జెప్పుఁడు. మా యెద్దులును సేవకులును పలుదినములనుండి స్నానమును శుద్ధజలమును లేక మిగులఁ



“భూతము మనుష్య రూపము దాల్చి క్రొత్తబట్టల ధరించి కొన్ని తామర పుష్పముల చేత నిడుకొని తిరిగి వెనుకకు వచ్చెను.”

జపించుచున్నారు. ఈకుండలలోని నీరెండవేడిమికి క్రాగినదియుఁ బాఁతదియు నగుటచేఁ ద్రావఁజాలకున్నార”ని వచించె.

అందుల కా మానవవేషధారి యగు పిశాచము నవ్వుచు "అయ్యా! ఇచ్చటికిఁ బడమటగ మూడుమైళ్లు దూరము పోయితిరేని యచ్చట నొక విశాలమగు పల్లపుఁ ప్రదేశము గలదు. ఆ పల్లపునందు నొక రమ్యమగు కొలను గలదు. నే నచ్చట నీరు ద్రావి పుష్పములఁ గోసికొని గట్టుపైఁ బవ్వళించి యుండ విపరీతముగ వర్షము గురిసినది గావున నా బట్టలన్నియుఁ దడిసిపోయినవి. మీ రచ్చటికిఁ బోయితిరేని సుఖముగ విశ్రాంతి దీసికొనవచ్చును. మీయెద్దులపైన నీటికడవలు గూడఁ బెట్టియున్నారు. అభారముచే నా యెద్దులు మోయలేక కష్టపడుచున్నవి. ఆనీటి నిచ్చటఁ గుమ్మరించిన నానికిని దేలిక యగును. మీ రచ్చటికి శీఘ్రముగఁ జేరఁగలర"ని యెను.

జయసింహుఁడా మాటలకు సంతసించెను. తాను చిన్నప్పుడు గురువుల నా మాలు వ్రాయునప్పుడు పంతులయ్య చెప్పుచుండెడు "అలస్య మమృతం విషమ్, తామసించి చేయఁ దగ 'టప్టకార్య'" మను మాటలు జ్ఞప్తికి వచ్చుటచే తడవుగ నెద్దులపై నున్న కడవలలో నున్న నీటను క్రిందికి గ్రుమ్మరించి తా నేదో మహత్కార్యము చేసినట్లు సంతృప్తిఁ జెంది పడమటి దిక్కునకుఁ బ్రయాణ మాయెను. ఇప్పు డెద్దులకుఁ గూడ భారము తగ్గుటచే నడియు వేగముగఁ బోవుచుండెను. జయసింహుని పరివారము మూఁడు నాల్గయిదామడలు మైళ్లు పోయెను గాని సీ రగపడలేదు. ఎండతాపమూ భరింప నలవికాదు. సేన

కులును వృషభములును నీటికిఁ దపించుచుండెను. కావున వారి కికముందు ప్రయాణ మొక యడుగైన సాగదయ్యె. అదిగో అచ్చట నీరని యెండమావులఁ జూచి నోరు దెఱచుకొని పరుగెత్తి అచ్చట నేమియుఁ గానక మఱొకప్రక్క నున్న మృగతృష్ణ జూచి యది నీరనుకొని పరుగెత్తి యచ్చటను నేమియుఁ గానక యలసి యొకచోటఁ గూర్చుండిరి.

ఆఁకలి యగుచున్న వారి కడుపుల కింత యన్నము వండుకొందమన్న నీరు లేదు. వా రేమి చేయఁగలరు? ఎండదొర వీరి కష్టములఁ జూచుట కిచ్చగింపనివానింబోలె నస్తమించె. జయసింహుఁడు తా నట్లు మాయదారిచే మోసగింపఁబడినందులకుఁ జాలఁ జింతించెఁ గాని యేమి ఫలము? నీరు పోయిన గుంటకుఁ గట్టకట్టిన నేమి కట్టకున్న నేమి? ఆరాత్రి వారు పరుండియున్న సమయమున ననేక భూతములు కొఱవులఁ బట్టుకొని వచ్చి వీరి నందఱ నెదుర్కొనెను. జయసింహుఁడును సేవకులును నాఁకలి దప్పులచే నీవఱకే సగము బలము కృశించినవా రగుటచే ఆ పనుఁగుదిండుల ధాటి కాగలేక మృతి నొందిరి. ఆ కొఱవి తాఁబ్బులు గూడ చచ్చినవారి మాంసముల భుజించి సంతసించె.

మరల రెండుమాసములకు. విజయసింహుఁడు ముప్పది వృషభములపై సరకులను నీరును నింపుకొని పదునయిదుగురు సేవకులఁ వెంటఁ బెట్టుకొని యన్న పోయిన మార్గముననే తానును బోయెను. అత డట్లు కొంతదూరము పోయిన వెనుక

మునుపటివలె భూతనాథుఁడు మనుష్యుని రూపమున తామర పూలఁ బట్టుకొని వారి కెదురుగఁ దడిబట్టలతో వచ్చెను.

అతనిని జూచి విజయసింహుఁడు, "ఆర్యా! తా మిప్పు డెచ్చటనో స్నాన మాచరించి వచ్చిన ట్లున్నది. అట్టికొల నీ సమీపమునఁ గలదా" యని ప్రశ్నించెను.

ఆ మానవవేషధారి నవ్వుచు, "అయ్యా! ఇచ్చటికి పడ మట మూఁడుమైళ్ల దూరమున నొక దివ్యమగు కొలను గలదు. అచ్చట నీరు ద్రావి సరుండియుండ వర్షము గురియ నారం భించెను. అందువలన నా వస్త్రము లన్నియుఁ దడిసినవి. మీ యెద్దులు భారముచే నడవఁజాలకున్నవి. ఆ ఘటములలోని నీరి నంతయుఁ గ్రుమ్మరించిన వానికి దేలిక యగును. త్వరగ మీ రచ్చటికిఁ జేరుకొనఁగలర"ని పల్కి వెడలిపోయెను.

విజయసింహుఁడు జయసింహునంతటి యవివేకిగాఁడు. నిదానమేదానునుని పెస్తుడుండుగని ఇట్లు యోజించెను. మూఁడు మైళ్లదూరమునుండి యీ భయంకరమైన యెడారినడుమనుండి వచ్చుచుండియు నీతనిబట్టలెండిపోక యిప్పుడే తడిసినవానివలె నీరుగారుటకుఁ గారణమేమి? తామరపువ్వు కొంచెము గూడ వాడినట్లు లేదు. ఇప్పుడే వర్షించియుండిన మూఁడుమైళ్లనుండు చల్లనిగాలి యిచ్చటికి రాకమానునా? పడమటి దిక్కున నొక్క మేఘమయినను గన్పడుటలేదే? ఇందేదో మోస మున్నదని కుండలలోని నీరు గ్రుమ్మరింపఁడయ్యె! వారాలు మైళ్లు ప్రయాణమొనరించినను మనుష్యవేషధారిచెప్పిన కొల

నగపడలేదుగాని దానికి బహులుగ నరాసుప్రంగయొక్కయు కంఠా
భరణము లచ్చటఁ బడియుండెను.

విజయసింహుఁ డచ్చటఁ బడియున్న యాచిన్న సంగతులన్నియు నాచర్చించువారందఱుఁ దమవారినిగ భావించుచు నారాత్రి యచ్చటనే నిలుచుచుండి కాపాలు చేయుచుండెను. నారండ్ర అచ్చట మంటలు పెట్టి మంటలుగా చేసినను క్రూరము తెలియదుగాని తమ్ము బాధింపకుండులాగున నాయుధపాణులై మేల్కాని యుండిరి. పదిగంటలకుపైన నాభయానకములన్నియు మనుపతి యట్లకొలవులతో వచ్చి వీరి నెదుర్కొనియెనగాని సాగిన బల మాంసలిపప్పులచే గృహించియుండలేదుగాను నాప్రాణము లన్నియు వారిచేత సంహరింపఁబడియె. ఓ రాజనందనీ! విజయసింహుఁడు చక్కఁగ యోచించి నీయను గ్రహమునందు నుండునం గదా ప్రాణములు మిగులఁబెట్టుకొనఁ గలిగెను. కావున నే ప్రతి మనుజుఁడును సమయానుకూలముగ యోచించి పనులను జేసికొనవలెను.

విజయసింహుఁడు మఱునాఁటి నుదయమున బయలుదేరి యచ్చట వ్యాపారమున మిక్కిలి లాభమును సంపాదించెను.
